

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 27-6-2025 పేజీలు: 22


# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి





- యువతకు పిలుపునిచ్చిన ఎంపీ భరత్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగీ
- బీచ్ రోడ్డులో ఉత్సాహంగా సాగిన వాక్ థాన్

**విశాఖపట్టణం, జూన్ 26, మేజర్ న్యూస్:** మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉందామని, బంగారు భవిష్యత్తును కాపాడుకుందామని విశాఖ ఎంపీ శ్రీభరత్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ యువతకు పిలుపునిచ్చారు. నషా ముక్త్ అభియాన్ లో భాగంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని ఎన్.సి.బి.(నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో), ఎస్.బి.ఐ., ఈగల్ టీం, విభిన్న ప్రతిభావంతులు, పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బీచ్ రోడ్లోని కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు వాక్ థాన్ నిర్వహించారు. వేలాది మంది పోలీసులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఎస్.బి.ఐ. ఉద్యోగులు, ఎన్.సి.బి. ప్రతినిధులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉద్యోగులు, సిబ్బంది, వైద్యారోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, యువజన సర్వీసులు, క్రీడాకారులు తదితరులు ఉత్సాహంగా భాగస్వామ్యమయ్యారు. దేశాన్ని, రాష్ట్రాన్ని, జిల్లాను మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అతిథులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ క్రమంలో ముందుగా కాళీమాత ఆలయం వద్ద యువతను ఉద్దేశించి ఎంపీ, కలెక్టర్, సీపీ మాట్లాడారు. (తరువాయి 2వ పేజీలో)

# విశాఖలో కాగ్నిజెంట్ సంస్థ




- కాపులుప్పాడలో అత్యాధునిక క్యాంపస్ నిర్మాణం
- స్వర్ణాంధ్ర అభివృద్ధికి కాగ్నిజెంట్ దోహదపడుతుంది

**విశాఖపట్నం, జూన్ 26, మేజర్న్యూస్ :** అంతర్జాతీయ టెక్ సంస్థ కాగ్నిజెంట్ భారత్లో తన కార్యకలాపాలను మరింత విస్తరించే క్రమంలో విశాఖ మహా నగరరంలో అడుగుపెడు తోంది. అందాల తీరంగా పేరు గాంచిన విశాఖ కాపులుప్పాడలో అత్యాధునిక సదుపాయాలతో (తరువాయి 2వ పేజీలో)

## నగరాభివృద్ధి, సుందరీకరణపై

# దృష్టిపెట్టండి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

నగరాభివృద్ధి, నగర సుందరీ కరణ పై దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోగల సమావేశ మందిరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో ఇంజనీరింగ్ విభాగం పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి తో పాటు నగర సుందరీ కరణ పై దృష్టి సారించాలన్నారు. నగరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షక ఇంజనీర్ల పరిధిలో జోన్ల వారీగా మొత్తంగా చేపట్టిన పనులు,ప్రధాన పనులు, ఎంత మొత్తం నిధులతో చేపట్టారు .. ఎన్ని పనులు పూర్తయినవి, జరుగుచున్నవి, పూర్తి కావాల్సినవి , తదితర విషయాలపై పర్యవేక్షక ఇంజనీర్లతో సమీక్షించి, పూర్తయిన (తరువాయి 2వ పేజీలో)

# రూ. 14 కోట్ల సూపర్ ఈసీబీసీ భవనం ప్రారంభం




- నేడు నగరానికి ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రాక
- కారుణ్య నియామక పత్రాల అందజేత
- 24 సబ్ స్టేషన్లను స్కాడాకు అనుసంధానాన్ని పరిశీలన
- ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి వెల్లడి

**విశాఖపట్నం, జూన్ 26, మేజర్న్యూస్ :** ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం విశాఖపట్నం రానున్నారని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖపట్నం, సాగర్ నగర్ లో ఏపీఈపీడీసీఎల్ నిర్మించిన సూపర్ ఈసీబీసీ (ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్) భవనాన్ని మంత్రి శుక్రవారం ప్రారంభించనున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా, ఏపీఈపీడీసీఎల్ ఒక సవాలుగా తీసుకొని సుమారు 14 కోట్ల రూపాయలు (తరువాయి 2వ పేజీలో)

# 70 కేసుల్లో 65 మంది అరెస్టు





- దాదాపు రూ. కోటి 5 లక్షలు రికవరీ
- విశాఖ పోలీసుల రికవరీ మేళా
- సీపీ శంఖబ్రత బాగ్చీ వెల్లడి

2వ పేజీలో

# రైళ్లలో ఒక్కరోజే 2వేల కేసులు



- కొత్తవలసలో అడ్డంగా దొరికిపోయారు
- రూ. 12 లక్షలు పెనాల్టీ వసూలు చేసిన టికెట్ కలెక్టర్లు
- సత్ఫలితాలిస్తున్న ప్రత్యేక తనిఖీలు

**విశాఖపట్నం, జూన్ 26, మేజర్న్యూస్ :** వాల్తేరు రైల్వే కమర్షియల్ విభాగ అధికారులు దొంగ ప్రయాణీకులపై దృష్టి సారించారు. ఇటీవల కాలంలో రైళ్లలో రద్దీ విపరీతంగా పెరిగింది. ప్రధానంగా ఒడిశాలోని పూరీ జగన్నాధుని రథ యాత్ర సందర్భంగా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. అయితే ఆ మార్గంలో దొంగ ప్రయాణీకులు ఎక్కువగా ఉంటున్నారన్న పక్కా సమాచారంతో రైల్వేలోని అన్ని విభాగాల అధికారులతో టికెట్ల తనిఖీని చేపడుతున్నారు. ఒకప్పుడు కేవలం కమర్షియల్ విభాగానికి చెందిన టికెట్ కలెక్టర్లు మాత్రమే టికెట్లను తనిఖీ చేసి పెనాల్టీ వేసేవారు. అయితే ఒడిశా ప్రాంతానికి చెందిన ప్రయాణీకులు మాత్రం వీరిని ఏ మాత్రం ఖాతర్ చేయరు. అవసరమైతే రైల్లోంచి దూకేసి (తరువాయి 2వ పేజీలో)

సూర్య
శుక్రవారం 27 జూన్ 2025

# 70 కేసుల్లో 65 మంది అరెస్టు




**విశాఖపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్ :** ఏడాది మే నెలలో విశాఖ నగరంలో వివిధ ఆస్తి నేరాల విభాగాల కింద మొత్తం 82 ఆస్తి నేరాల కేసులు నమోదయ్యాయి. దీనికి సంబంధించి నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిరచారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ నగరానికి చెందిన పోలీస్ కమిషనర్ కమ్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ సూచనల మేరకు, ప్రత్యేక బృందాలు ఏర్పడి అన్ని కోణాల నుండి కేసులను దర్యాప్తు చేశాయి. పోలీస్ కమిషనర్ సమర్థవంతమైన మార్గదర్శకత్వం లో డీసీపీ (క్రైమ్స్) పర్యవేక్షణలో మే–2025 నెలలో 70 కేసులను గుర్తించాయి. వివిధ విభాగాల కింద 65 మంది నేరస్థులను అరెస్టు చేశారు. రూ.47,97,450/–విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. పైన పేర్కొన్న ఆస్తితో పాటు, రూ.57,00,000/– విలువైన 380 తప్పిపోయిన మొబైళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.1,04,97,450 విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. గుర్తించిన 70 కేసుల్లో, 2 మర్డర్ ఆఫ్ గెయిన్ కేసులు, 4 దోపిడీ కేసులు, కేసులు, 8 స్నాచింగ్ కేసులు, 14 మోటార్ సైకిల్ దొంగతనాలు, 1 కారు దొంగతనం కేసు, 1 జెసిబి దొంగతనం కేసు, మిగిలిన 28 సాధారణ దొంగతనాలు కేసులు కనుగొన్నారు. అంతే కాకుండా నగరంలోని వివిధ ప్రదేశాలలో 610 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని సీపీ తెలిపారు. క్రైమ్ వింగ్ అధికారులు 219 నేర అవగాహన సమావేశాలను నిర్వహించి నేరాల రకాలు, నేరస్థుల గురించి సీసీ కెమెరాల ఏర్పాటు యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. నేరాలు జరిగే ప్రాంతాలలో పగలు, రాత్రి సమయంలో నేర బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించారని, నేరస్థులపై నిఘా కోసం ఐసోలేటెడ్ ప్రాంతాలలో డ్రోన్ బీట్లను కొనసాగిస్తున్నామని తెలిపారు. దాదాపు 70 కేసుల్లో 65 మంది నేరస్థులు అరెస్టు మొత్తం రూ.1,04,97,450 విలువైన ఆస్తి స్వాధీనం చేసుకున్నామన్నారు.

# రైళ్లలో ఒక్కరోజే 2వేల కేసులు

(మొదటి పేజీ తరువాయి)

పారిపోతుంటారు. లేదా సంబంధిత టికెట్ తనిఖీ సిబ్బందిపై వాగ్వాదానికి దిగి అవసరమైతే కొట్టేంత దూకుడు చేస్తారని ఆ ప్రాంత కమర్షియల్ ఉద్యోగులు ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్న సందర్భాలు అనేకం. అందుకే తాజాగా రైల్వే అధికారులు రూటు మార్చారు. ప్రయాణీకుల భద్రత, సౌకర్యాన్ని పెంపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా, ప్రత్యేక టికెట్ తనిఖీ డ్రైవ్‌లను ఆ మార్గంలో ప్రారంభించింది. ఈ కార్యక్రమాలు ప్రత్యేకంగా రద్దీ నిర్వహణ మరియు టికెట్ లేని ప్రయాణాన్ని నివారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. సమర్థవంతమైన రద్దీ నియంత్రణ మరియు రైలు సేవల సజావుగా నిర్వహణను నిర్ధారించడం ఈ డ్రైవ్‌ల ప్రాథమిక లక్ష్యం. వాణిజ్య టికెట్ తనిఖీ సిబ్బంది, రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్)తో కూడిన ఉమ్మడి బృందాలు డివిజన్ మీదుగా ప్రయాణించే అన్ని రైళ్లలో మోహరించారు. విశాఖ సమీపంలోని కొత్త వలస రైల్వే స్టేషన్‌లో ఒఢశా వైపు వెళుతున్న పలు రైళ్లను ఆపి తనిఖీలు చేపట్టారు. ఇంటెన్సివ్ టికెట్ తనిఖీ డ్రైవ్‌ల సమయంలో టికెట్ లేని ప్రయాణం, సక్రమంగా లేని ప్రయాణం, బుక్ చేయని లగేజీకి సంబంధించిన దాదాపు 2,030 కేసులను గుర్తించారు. దీని ఫలితంగా ఒకే రోజులో సుమారు రూ. 12 లక్షల ఛార్జీలు, జరిమానాలు వసూలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఒకే రోజులో అత్యధిక జరిమానాలు వసూలు చేసిన రికార్డుల్లో వాల్తేరు కమర్షియల్ విభాగం సాధించిందని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సందీప్ తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## మాదక ద్రవ్యాలు అందుబాటులో లేకుండా యంత్రాంగం చర్యలు చేపట్టాలి: ఎంపీ భరత్

యువత దురలవాట్లకు దగ్గర కాకుండా ముందుగానే అడ్డుకోవాలని, దానిలో భాగంగా మాదక ద్రవ్యాలను అందుబాటులో లేకుండా చూడాలని.. పోలీసు, రెవెన్యూ యంత్రాంగం బాధ్యత తీసుకొని కృషి చేయాలని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. నగరంలోని ప్రతి చోటా విస్తృత తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్, గంజాయి సరఫరాపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. మనసు పెడితే క్షేత్రస్థాయి పోలీసులకు అన్ని విషయాలు తెలుస్తాయని, బాధ్యతగా వ్యవహరించి మాదక ద్రవ్యాల సరఫరాను, వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే ఈగల్ వంటి సంస్థను అందుబాటులోకి తీసుకొచ్చి చర్యలు చేపట్టారని, జిల్లా స్థాయిలో కూడా పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రత్యేక శ్రద్ధతో అందరూ పని చేయాలని ఎంపీ పేర్కొన్నారు.

## పునరావాస కేంద్రాలు, టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా సాయం పొందవచ్చు : జిల్లా కలెక్టర్

జిల్లాలో డ్రగ్స్ సరఫరాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, దానిలో భాగంగా పలు టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులో ఉంచి ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే సమాచారం తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని హితవు పలికారు. అనుకోని రీతిలో మాదక ద్రవ్యాల ఉచ్చులో పడిన వారు పునరావాస కేంద్రాలను సంప్రదించటం ద్వారా సేవలు పొందవచ్చన్నారు. యువత డ్రగ్స్ బారిన పడితే వారిని దోషులుగా చూడొద్దని, రోగిగా చూడాలని, వైద్య సేవలందించాలని హితవు పలికారు. జిల్లాలో కేజీహెచ్ లో ఒకటి, పెదవాల్తేరులోని మానసిక వైద్యశాల పరిధిలో మరొకటి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా కూడా బాధితులకు సాయం అందిస్తున్నామని తెలిపారు. నషా ముక్త్ 14446, ఈగల్ 1972, టెలీ మానస్ సెంటర్ 1933 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించటం ద్వారా సమాచారం అందజేయవచ్చని, సహాయం పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## సరదా కోసమని వెళ్లి ఉచ్చులో చిక్కుకోవద్దు: సీపీ

స్నేహితులతో సరదా కోసమని వెళ్లి ఉచ్చులో చిక్కుకోవద్దని, జీవితాలను చీకటిమయం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ హితవు పలికారు. నగరంలో చాలా మంది యువత డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, దాని వల్ల కుటుంబాలు ఛిన్నాభిన్నం అయిపోతున్నాయని పేర్కొన్నారు. పలు సంఘటనల గణంకాలను వెల్లడిస్తూ దేశంలో కోట్ల మంది యువత మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారని, వారిలో చాలా మంది తెలియకుండానే ఆ ఉచ్చులో చిక్కకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం దెబ్బతింటుందని, కావున యువత వాటికి దూరంగా ఉండాలని, అవగాహనతో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీసీపీ అజిత, ఎన్.సి.బి. సూపరింటెండెంట్ రాజ్ కుమార్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రామచంద్రమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ మహేశ్ కుమార్, సూపరింటెండెంట్ ప్రసాద్, ఏపీ గ్రోవర్స్, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, పోలీసు ఉన్నతాధికారులు, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు, ఎస్.బి.ఐ. ప్రతినిధులు, పెద్దయెత్తున యువత, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దృష్టి పెట్టండి

పనులతో పాటు వాటి నిధుల వివరాలను అడిగి తెలుసుకొని, చేపట్టిన , చేపట్టబోవు పలు ప్రాజెక్టులపై సమీక్షించారు. అన్ని జోన్లలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని పర్యవేక్షక ఇంజనీర్లను కమిషనర్ ఆదేశించారు. నగరంలో అన్ని జోన్లలో చేపట్టిన బీటీ రోడ్లు, సిసి రోడ్లు, కాలువలు, తాగునీటి పైప్లైన్లు, వీధి దీపాల భూగర్భ కేబుల్ పనులు, మెకానికల్ , గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, స్వీపింగ్ మిషన్ , విద్యుత్ దీపాల నిర్వహణ , భూగర్భ మురుగునీటి కాలువల పనులు మొదల్కెన వాటి పనుల వివరాలను పర్యవేక్షక ఇంజనీర్లు కమిషనర్ కు వివరించారు. సింహాచలం గిరి ప్రదక్షిణ మార్గంలో , బీచ్ నుండి ఎండాడ కు అనుసంధాన మార్గంలో, అనకాపల్లి పెరుగు బజార్ మార్గంలో రోడ్డు పనులు, పలుచోట్ల మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులు, తగరపువలస, చిల్లపేట వద్ద పైప్ ల్కెన్ పనులు తదితర పూర్తి చేయవలసిన పనుల వివరాలను కార్యనిర్వాహక ఇంజనీర్లు కమిషనర్ కు వివరించారు . అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పూర్తి కావాల్సిన ఆయా పనులను వెంటనే పూర్తిచేసేలా గుత్తేదారులకు ఆదేశించాలని, టెండర్లు పూర్తయిన వెంటనే సంబంధిత గుత్తేదారులు కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం నిర్ణీత కాలంలో పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని,ఆయా పనులలో వార్డు ఎమినిటీ కార్యదర్శులను భాగస్వామ్యం చేయాలని , నగర సుందరీకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విశాఖ ఎయిర్ పోర్ట్ నుండి వీఐపీ రోడ్డు వరకు సెంటర్ మీడియన్ లలో పచ్చదనం, పెయింటింగ్ , రోడ్లపై జీబ్రా క్రాసింగ్ ,కూడళ్ళ వద్ద పెయింటింగ్ పనులకు అంచనాలు తయారు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో పర్య వేక్షక ఇంజనీర్లు గోవిందరావు, కె వి ఎన్ రవి, పి.వి.వి సత్యనారాయణ రాజు, సంపత్ కుమార్, కె.శ్రీనివాసరావు, వై.కృష్ణారావు, కార్యనిర్వాహక ఇంజ నీర్లు తదితరులు పాల్గొన్నారు. మధురవాడలో చేపట్టబోవు భూగర్భ మురు గు నీటి పారుదల వ్యవస్థ కు సంబంధించిన ప్రాజెక్టు పనులపై ఇంటర్నేషనల్ ఫైనా న్స్ కార్పొరేషన్ ప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు.

# రూ. 14 కోట్ల సూపర్ ఈసీబీసీ భవనం ప్రారంభం

వ్యయంతో ఈ సూపర్ ఈసీబీసీ భవనం నిర్మాణం చేసామని, దీనికి భారత ప్రభుత్వ సంస్థ 'బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ' రూ. 5 కోట్లను ప్రోత్సాహకంగా మంజూరు చేసిందన్నారు. భవనం మొత్తం ఎనర్జీ కన్జర్వేషన్ తో, విద్యుత్ బిల్లుల భారాన్ని గణనీయంగా తగ్గించుకోవడానికి ఒక ఉదాహరణగా నిలవనుందని తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాల ఉద్యోగులకు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కోసం సూపర్ ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ నార్మ్స్ తో నిర్మించిన ఈ భవనం జీ ప్లస్ 2 అంతస్తులతో, ఒక్కొక్క అంతస్తు 14 వేల 4 వందల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించబడిరదన్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు ప్రమాణాలు అనుసరించామని వాటిలో మొదటిది సూర్యుని వెలుతురుని నియంత్రించే కిటికీల పద్ధతి, రెండవది పవర్ సేవింగ్, స్టార్ రేటెడ్ ఉపకరణాలు వాడే పద్ధతి, మూడవది వి ఆర్ వి ఎయిర్ కండిషన్ పద్ధతి, నాలుగవదిగా రెన్యూవబల్ ఎనర్జీ పద్ధతిగా పేర్కొన్నారు. గోడలు అన్నీ కావిటీ వాల్స్ తో కట్టబడ్డాయని, ఔటర్ వాల్ 8 అంగుళాలు, ఇన్నర్ వాల్ 4 అంగుళాలు, మధ్యలో ఎయిర్ గ్యాప్ 4 అంగుళాలు మొత్తం 16 అంగుళాలు గోడల నిర్మాణంలో ట్రిపుల్ ఏసీ బ్రిక్స్ ఉపయోగించడం వలన వేడి లోపలకి రాదని తెలిపారు. సాధారణ భవన నిర్మణాల కిటికీలకు ఒక్క పొర ఉండే గ్లాసులు మాత్రమే వాడతారని, కానీ సూపర్ ఈసీబీసీ నిర్మాణానికి మూడు పొరలు ఔటర్ గ్లాస్ 12 మిల్లిమీటర్ మధ్యలో 6 మిల్లీమీటర్ల ఎయిర్ గ్యాప్, ఇన్నర్ గ్లాస్ 6 మిల్లీమీటర్ల మందం మొత్తంగా 24 మిల్లీ మీటర్ల మందం కలిగిన గ్లాసులు వాడటం వలన భవనంలోనికి వేడి తక్కువగా ప్రసరిస్తుందన్నారు. ఇక సీలింగ్ విషయానికి వస్తే.. 100 డెకింగ్ సీలింగ్ చేసామని, 50 మిల్లీమీటర్ల మందం గల రాక్ వుడ్ తో స్లాబ్ కి టచ్ అవుతూ ఒక సీలింగ్ వేసి, తర్వాత ఎయిర్ గ్యాప్ ఇచ్చి ఫాల్స్ సీలింగ్ చేసామని, దీంతో స్లాబ్ నుండి వేడి కిందకు దిగదన్నారు. సూపర్ ఈసీబీసీ నార్మ్స్ తో నిర్మించిన భవనాల్లో 40శాతం నుంచి 60శాతం విద్యుత్ ఆదా అవుతుందన్నారు. విద్యుత్ ఆదా చెయ్యడానికి ఎయిర్ కండిషన్ సిస్టం హెచ్ వీఏసి సిస్టంను అనుసరించామని, హీట్ వెంటిలేటివ్ ఎయిర్ కండిషన్ సిస్టమ్ పద్ధతిలో సెన్సార్ ద్వారా ఆక్యుపెన్సీ బట్టీ కంప్రెసర్ ఆన్ ఆఫ్ వాల్యూం త్రో చేయడం ద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. 50 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ నిర్మించడం జరిగిందన్నారు. సూపర్ ఈసీబీసీ భవనం గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ శిక్షణాలయంలో ఈపీడీసీఎల్ కు చెందిన జూనియర్ ల్కెన్ మేన్ నుంచి పైస్థాయి ఉద్యోగుల వరకు రకరకాల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. విశాఖలోని సముద్ర తీర ప్రాంతంలోని 24 సబ్ స్టేషన్లను స్కాడా వ్యవస్థ కు అనుసంధానిస్తూ అన్ మెన్డ్ ఆటో స్విచింగ్ సబ్ స్టేషన్లు గా మార్చిన వాటిని పరిశీలించేందుకు పేదవాల్తేరులో ఉన్న స్కాడా భవనాన్ని మంత్రి గొట్టిపాటి సందర్శించనున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏ.పీ. ట్రాన్స్కో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. విజయానంద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోనున్నారని తెలిపారు. అలాగే సంస్థలో పనిచేస్తూ చనిపోయిన కుటుంబాలలో అర్హుల్కెన 19 మందికి కారుణ్య నియామక పత్రాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందించనున్నారని వివరించారు.

# విశాఖలో కాగ్నిజెంట్ సంస్థ

కూడిన క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కాగ్నిజెంట్ సంస్థకు సాదర స్వాగతం పలుకుతూ ఈ పరిణామం రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా విశాఖ యువత ఉపాధి అవకాశాలకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ యువత అపారమైన ప్రతిభ, సాంకేతిక న్కెపుణ్యాలతో ప్రపంచాన్ని శాసించడానికి సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగ్నిజెంట్ రాకతో ఇటు సంస్థకు, అటు రాష్ట్రానికి పరస్పర వృద్ధికి అవకాశం లభిస్తుందని తెలిపారు. విశాఖ కాపులుప్పాడలో నిర్మించనున్న ఈ అత్యాధునిక క్యాంపస్‌లో టెక్ ఆవిష్కరణలు, ప్రతిభ, ప్రపంచస్థాయి భాగస్వామ్యాల ద్వారా స్వర్ణాంధ్ర నిర్మాణానికి గణనీయంగా దోహదపడుతుందని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర యువత న్కెపుణ్యాలకు కాగ్నిజెంట్ ఒక మంచి వేదిక అవుతుందని, తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానం రాష్ట్రానికి అందుబాటులోకి వస్తుందని ఆయన వివరించారు. కాగ్నిజెంట్ సంస్థను విశాఖపట్నానికి స్వాగతిస్తూ, వారికి అన్ని విధాలా శుభం కలగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ పెట్టుబడి రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని, ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలకమైన టెక్నాలజీ హబ్‌గా మార్చడంలో సహాయపడుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగ్నిజెంట్ రాకతో విశాఖ నగరం ఐటీ రంగంలో మరింత కీలక ప్రాంతంగా మారుతుందని భావిస్తున్నారు.




### ఎనిమిదవ రోజుకు చేరిన

## మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ కార్మికుల ధర్నా



**నర్సీపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** ఈనెల 19 నుండి నర్సీపట్నం మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికులు నర్సీపట్నం సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట చేపడుతున్న ధర్నా కార్యక్రమం ఎనిమిదవ రోజుకు చేరుకుంది. కార్మికులు రోజుకు ఒక వినూత్న విన్నూత్న నిరసన తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ, 13వేల చాలీచాలని జీతంతో కుటుంబ పరిస్థితులు భారంగా మారాయని, మున్సిపాలిటీలోని ఇతర శాఖల కార్మికులకు మాదిరిగానే తమకూ పనికి తగ్గ వేతనం అందించాలని డిమాండ్ చేశారు. అత్యవసర విభాగం అయినటువంటి నీటి సరఫరా, వీధి దీపాలు, పార్కు, టౌన్ ప్లానింగ్ మరియు ఇంజనీరింగ్ అన్ని విభాగాల వారికి టెక్నికల్ వర్కర్స్ కు 29,200 . రూ నాన్ టెక్నికల్ 24,500 రూ. వేతనం అమలు చేయాలి. 10 సం పై బడిన ఇంజనీరింగ్ మున్సిపల్ కార్మికులను క్రమబద్దీకరించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలి. ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఇంజనీరింగ్ వర్మర్ యూనియన కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి. పర్మినెంట్ కార్మికుల వలే మాకు కూడా పదవి విరమణ వయస్సును APCOS కార్మికులందరిని 60 సం? నుండి 62 సం?లకు పెంచాలి. మున్సిపల్ ఇంజనీ ఘాల ఐక్య కార్యా ఇతర ఉద్యోగుల మాదిరిగా గ్రాడ్యూటితో పాటు కనీస పెంక్షన్ 10,000 రూ ఇవ్వాలి .రాష్ట్రవ్యాప్తంగా గత కొద్ది రోజులుగా నిరసనలు చేపడుతున్నా మనీ కానీ కనీసం ప్రభుత్వం స్పందించలేదన్నారు. రాష్ట్రవ్యాప్త సమ్మెకు నాయకులు పిలుపునిచ్చారని, ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోతే తాము కూడా సమ్మెకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్ల సంఘం (జేఏసీ) జిల్లా అధ్యక్షుడు గొర్లె మురళీకృష్ణ, కార్యదర్శి కరక మహేష్, నర్సీపట్నం శాఖ అధ్యక్షుడు మాకిరెడ్డి అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు కరక రామకృష్ణ, యర్రా ప్రకాష్, కోశాధికారి లాలం నాగేంద్ర, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 26, మేజర్‌న్యూస్:** జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం అనకాపల్లి పట్టణం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా ఎక్సయిజ్ సహాయ కమీషనర్ సూర్జిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా పోలీస్, ఎక్సయిజ్ శాఖలు ఏర్పాటు చేసిన డ్రగ్స్, గంజాయి, ఫోటో గ్యాలరీలను జిల్లా ఎస్పీ తో పాటు కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక జానపద గేయ్యాన్ని జి వి ఎం సీ టౌన్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఆలపించారు, డైట్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నాటక ప్రదర్శన లో ఆకర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారిని మొక్కగా ఉన్నప్పుడే తుంచేసే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు యువకులకు అవగాహన కల్పించి డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ బారిన పడి చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయిని, ఆర్థికంగా వెనకబడడం జరుగుతున్నదని అన్నారు. కొంతమంది విద్యార్థిని, విద్యార్థులు తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాదకద్రవ్యాలను ఉపయోగించడం వలన సమాజానికి, మనకు మన భవిష్యత్తు తరాల వారికి, విద్యార్థులకు ఎంత ప్రమాదకరము తెలియజేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మాదకద్రవ్యాలు మనకు కనపడకుండా మన చుట్టూ చేరి మన కుటుంబాన్ని మన భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. ఇందుకోసం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. గౌరవ రాష్ట ముఖ్యమంత్రి, పోలీసు వ్యవస్థ, ప్రభుత్వ యంత్రాంగం అందరూ కలిసి మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్థిని విద్యార్థులకు యువతకు ప్రజలకు అందరికీ అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం అరికట్టేందుకు 5 స్టాటిక్ చెక్‌పోస్టులు, 38 డైనమిక్ చెక్‌పాయింట్లు ఏర్పాటు చేసి, ప్రత్యేక బృందాలతో నిఘా ముమ్మరం చేయడమేకాక, డ్రోన్లు, మాదకద్రవ్యాలను పసిగట్టే జాగిలాలు (బన్నీ, రీటా) సహాయంతో కీలక ప్రాంతాలలో తనిఖీలు చేపట్టాం. రవాణా మార్గాలు, అటవీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సరించమన్నారు. 2025లో అనకాపల్లి జిల్లా మాదకద్రవ్య నేరాలపై తీసుకున్న చర్యలు మొత్తం 74 గంజాయి కేసులు, 237 మంది నిందితుల అరెస్టు. 4,904 కేజీలు గంజాయి, 5.39 లీటర్ల హషీష్ ఆయిల్, 59 వాహనాలు స్వాధీనం. మొత్తం సుమారు విలువ రూ.2.50 కోట్లు. 11 మందిపై పీడీ యాక్ట్, మరో 4 గురిపై పీడీ యాక్ట్/పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం ప్రతిపాదనలు పంపడం జరిగింది. 505 సస్పెక్ట్ షీట్లు, 3 కేడి షీట్లు, 2 రౌడీషీట్లు తెరవడం జరిగింది. పునరావాస చర్యలు. డీ-అడిక్షన్ సెంటర్‌లో 15 పడకలు ఏర్పాటు, మత్తుకు బానిసైన 2,582 మందికి చికిత్స, వీరిలో 21 మంది గంజాయి వినియోగదారులు. అవగాహన కార్యక్ర మాలు 360 పాఠశాలలు, 159 కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచడం జరిగింది. ల136 యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై సమా చారం అందించడానికి టోల్ ఫ్రీ నెంబర్: 1972, 100/112, లేదా 93929 18196 నంబర్లను సంప్రదించవచ్చు. ఇలాంటి సమాచారంపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా తెలిపారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్, జిల్లా ఎస్పీ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి హాజరైన వారితో డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చెయించారు. అనంతరం పోలీస్, ఎక్సయిజ్, రెవెన్యూ శాఖల సిబ్బంది , వార్డు సచివాలయల సిబ్బంది, ఎన్.సీ.సీ. విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉన్నత పాఠశాల, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీని అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం నుండి పెంటకోట భవనం వరకు నిర్వహించగా, ర్యాలీని జిల్లా ఎస్పీ శ్రీ తుహీన్ సిన్హా తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. "సే నో టు డ్రగ్స్ - సే యెస్ టు లైఫ్", "డ్రగ్స్ వద్దు - ప్రాణం ముద్దు", "యువత మేలుకో - మత్తు నుంచి తేరుకో" అనే నినాదాలతో విద్యార్థులు హోరెత్తించా రు. జిల్లా ఎక్సయిజ్ శాఖ సహాయ కమిషనర్ సూర్జిత్ సింగ్, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుదీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలాజీ, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, అనకాపల్లి డి. ఎస్పీ శ్రావణి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్లా సురేంద్ర బాబు, జిల్లా బి జె పి అధ్యక్షులు డి.పరమేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి సుజాత, మండల ప్రత్యేక అధికారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్ వి ఎస్ సుబ్బలక్ష్మి, సీ ఐ లు, ఎక్సయిజ్ సీ ఐ లు, ఎస్ ఐ లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఆశా వర్కర్లు, ఎ ఎన్ ఎం లు, అంగన్వాడీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఎన్ సీ సీ విద్యార్థులు, పాఠశాల, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, యువత, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన బలోపేతమే అందరి లక్ష్యం కావాలి



**నర్సీపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ బలోపేతమే అందరి లక్ష్యం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. గురువారం నాతవరంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాలు, ఆశయాల మేరకే ప్రతీ ఒక్క జనసైనికులు నడుచుకోని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను అనుగుణంగా పని చేసిన వారికి తగిన స్థానం. గుర్తింపు ఎప్పుడు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని నిరంతరం పరితపించే వ్యక్తి జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో సమిష్టి అభివృద్ధి సాధిస్తూ స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాశాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. భవిష్యత్ మరెన్ని కార్యక్రమాలతో రాష్ట్రం సుభీక్షంగా ఉంటుందన్నారు. జనసైనికులు అందరూ కలిసిమెలిసి ఉండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీ పంచాడ హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, పంచాడ అసేన్ కుమార్, పోలుపర్తి శ్రీనివాస్, శేఖర్, మాకిరెడ్డి వెంకటరమణ, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గన్నారు.

### గుడ్డిప గ్రీన్ అంబాసిడర్లకు

# వేతనాలుకు లైన్ క్లియర్

### సూర్య కథనానికి స్పందన



**రావికమతం, జూన్ 26, మేజర్‌న్యూస్:** వేతనాలు ఇప్పించండి మహాప్రభో శీర్షికన బుధవారం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనానికి డిపిఓ సందీప్ స్పందించారు. తక్షణం గుడ్డిప గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు చెల్లించాలని స్థానిక మండల పరిషత్ అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఒక్కొక్కరికి ఆరు నెలలు వేతన బకాయిలు 36 వేలు చొప్పున ఇరువురు కు 72 వేల రూపాయలు చెల్లింపుకు అవసరమైన బిల్లును సిద్ధం చేశామని ఈవో పి ఆర్ డి స్వామి తెలిపారు. మండలంలో అన్ని పంచాయతీలలో పారిశుధ్య కార్మికులకు ఎటువంటి వేతన బకాయిలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటారని స్వామి చెప్పారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**బాడంగి, జూన్ 26, మేజర్ న్యూస్:** మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు మరియు యువత భవిష్యత్తును రక్షించేందుకు బాడంగి మండల కేంద్రంలో గురువారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు బాడంగి ఎస్ఐ జె. తారకేశ్వరరావు నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్, వైద్య, గ్రామాభివృద్ధి, విద్యాశాఖల సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్లు, రెవిన్యూ,వివిధ శాఖల ప్రతినిధులు కలిపి సుమారు 700 మంది పాల్గొన్నారు.బాడంగి హై స్కూల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ప్రధాన రహదారిపై నిర్వహించిన ఈ ర్యాలీలో గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, గుట్కా, నశపూరిత టాబ్లెట్లు వంటి ప్రమాదకర మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబ జీవితం, సమాజం తీవ్రంగా ప్రభావితమవుతుందన్న సందేశాన్ని ఎస్ఐ ప్రజలకుఅందించారు"జీవితాన్ని వెలుగులోకి నడపాలి – మత్తు పదార్థాలకు చెక్ పెట్టాలి", "గంజాయి కాదు, గమ్యం ముఖ్యం", "డ్రగ్స్ లేకుండా జీవితం భద్రమైనదే" వంటి నినాదాలతో ర్యాలీ సాగింది. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మకంగా ప్లకార్డులు, పోస్టర్లు సిద్ధం చేసి మత్తు పదార్థాల ప్రమాదాలను ప్రజల్లోకి చాటించారు మెయిన్ రోడ్ పై మానవహారం నిర్వహించి ర్యాలీలో పాల్గొన్న వారందరి చేత మత్తుకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఎస్ఐ తారకేశ్వరరావు మాట్లాడుతూ,"మత్తు పదార్థాలు వ్యక్తిత్వాన్ని కోల్పోవడమే కాకుండా, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తాయి. యువత భవిష్యత్తు పతనమవుతుంది. గంజాయి, ఇతర నశపూరిత పదార్థాల వినియోగాన్ని సమాజం నుండి పూర్తిగా తొలగించాలంటే ప్రతి ఒక్కరినీ చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం పోలీస్ శాఖ బాధ్యత కాదు, సమాజమంతటినీ భాగస్వాములుగా చేసుకోవాలి" అన్నారు.ఈ అవగాహన ర్యాలీ బాడంగి ప్రజల్లో మంచి స్పందన కలిగించింది. యువతలో ఆత్మవిశ్వాసం పెంచుతూ, మత్తు పదార్థాల వాడకాన్ని తూర్పారగా తోసిపుచ్చే దిశగా ఈ కార్యక్రమం విజయవంతం అయింది ఈ కార్యక్రమంలో వారితో తోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి బాబు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ యాంటీ డ్రగ్స్ డే.. పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జూన్ 26, మేజర్ న్యూస్:** ప్రపంచ ఏంటి డ్రగ్స్ దినోత్సవం గురువారం ఎల్ కోట మండల కేంద్రం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అలాగే ఎస్కు కోట ఖ నియోజవర్గంలో గంజాయి మహమ్మారిని కూకటి వేళ్ళతో సహా పెకలించి వేయాలని, మాదకద్రవ్యాల వినియోగంను కట్టడి చేయాలని అన్నారు. .ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మాదక ద్రవ్యాల మీద ఉక్కు పాదం మోపటం జరిగినది అని..అయిన కూడా రాష్ట్రంలో చిన్నచిన్న దుకాణాల్లో గంజాయి ని అమ్మడం వలన మైనర్లు కూడా దీనిని అధికంగా వినియోగిస్తూ భవిష్యత్తు ని మత్తు మయంచేసుకుంటూ జీవితం నాశనం చేసుకుంటున్నారని దీని వలన రాష్ట్రము లో ప్రభుత్వం యు వతకు స్కిల్ సెంటర్ లు ఏర్పాటు, కొత్త పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ కల్పన కోసం కృషి చేసే ఎన్డీయే కూటమి ఒక వైపు ఉంటె, భారతదేశ దశ, దిశని మార్చే యువతను మత్తు నుంచి కాపాడే ప్రయత్నం మేము ఇప్పుడు చేస్తున్నామని అయితే ఈ విధంగా యువతను రీహాబిలిటేషన్ సెంటర్, డిఅడిక్షన్ సెంటర్లకు వెళ్ళే రోగులుగా మార్చి వారి జీవితాన్ని నాశనం చేసినపాపం వైసిపి దే అని ఇప్పటికి గంజాయి ముఠా కి వైసీపీ పార్టీ కొమ్ము కాస్తుంది అని ఆరోపించారు గడిచిన 5 ఏళ్ళలోవైసీపీ ప్రభుత్వం గంజాయి పై నిగా పెట్టే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని మన శృంగవరపుకోట నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతానికి దగ్గర కావటం వలన వివిధ ప్రాంతాల వారు దీనిని అడ్డాగా చేసుకొని గంజాయి మరియు మాదక ద్రవ్యాల సరఫరాతో పాటు యువతకు విక్రయించే అవకాశం ఉందని పోలీస్ సిబ్బంది వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకి సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి,సిఐ అప్పలనాయుడు,ఎస్ఐ నవీన్ పాటిల్ మరియు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## మహిళ సాధికారితకు కూటమి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే మాధవి



**నెల్లిమర్ల, జూన్ 26, మేజర్ న్యూస్:** మహిళ సాధికారితకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి బయిరెడ్డి సూర్యనారాయణ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే చేతులు మీదుగా రిసోర్స్ పర్సన్ కి ట్యాబ్ లు, డిజిటల్ లక్ష్మిలకు స్కానర్లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళల ఆర్థికాభివృద్ధి కృషి చేస్తున్నారని చెప్పారు. మహిళలు అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచి ఆర్థికంగా, మానసికంగా బలోపేతం కావాలని కోరారు. సంపద సృష్టించే విధంగా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు ఆర్థిక పరిపుష్టి కావడానికి భరోసా ఇస్తున్నట్లు చెప్పారు. నగరపంచాయతీలో 6180 మంది డ్వాక్రా సభ్యులు ఉండడం మంచి విషయం అన్నారు. వీరంతా రుణాలు తీసుకుని వ్యాపారాలు చేయాలని సూచించారు. ప్రతి మహిళ పారిశ్రామిక వేత్తకావాలని కోరారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ తారక్ నాథ్, సిపిఎం దన్నాన గోవిందరావు, కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, జనా సంధ్య రాణి, జనసేన నాయకులు రవ్వా నాని, జనా ప్రసాద్, మజ్జి రాంబాబు, గంటా సత్యనారాయణ, పతివాడ అచ్చింనాయుడు, గదల అచ్చింనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల్లో నట్టల నివారణకు మందులు పంపిణీ



**లక్కవరపుకోట, జూన్ 26, మేజర్ న్యూస్:** మండలం లోని పలు గ్రామాలలో గల మేకలు గొర్రెలలో నట్టల వ్యాధి నివారణకు మందులు ఆయా గ్రామ సర్పంచ్ ల ఆద్వర్యంలో ఎల్ కోట పశు వైద్య శాల డాక్టర్ ఎస్ దేవరాజు పంపిణీ చేసారు రంగరాయ పురం లో సర్పంచ్ కొరెడ్ల రామలక్ష్మి భర్త అప్పన్న దొర అలాగే కిత్తన్నా పేట గ్రామం లో సర్పంచ్ దుక్క వెంకట రావు ఆధ్వర్యంలో పంపిణీ చేసారు పశువుల్లో నట్టల వ్యాధి కారణం గా మేకలు గొర్రెలు నీరసం అయి ఆహారం సరిగ్గా తీసుకోకుండా వాటిని ఒక చోట నుంచి ఇంకో చోటకి తరలించే తప్పుడు వెనుక బడి పోతాయి అని ఈ లక్షణాలు కనిపిస్తే గొర్రెలు మేకల్లో నట్టలు (పురుగులు ) చేరినట్లు గుర్తించాలి అని సూచించారు ఈ కార్యక్రమం లో గొర్రెల యజమానులు వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**దత్తిరాజేరు, జూన్ 26, మేజర్ న్యూస్:**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పెదనాపురం ఎస్సై జయంతి సూచించారు. మండల కేంద్రంలో గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలు సందర్భంగా యువత విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలు బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. డ్రైవింగ్ స్కూల్ వ్యతిరేకంగా విద్యార్థులతో కలిసి పలునినాదాలు చేశారు. డ్రగ్స్ గంజాయి కి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్న100కి సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడేందుకు యువత, విద్యార్థులు ,అధికారులు అందరూ పోలీస్ యంత్రాంగం తో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం తాసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తోకలిసి పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉపాధ్యాయులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ సీట్ల భర్తీలో
# రాజకీయ రిజర్వేషన్.!



- నాయకులు అండతో సీట్ల భర్తీ, ప్రిన్స్ పాల్ చేతి వాటం.!
- బదిలీ కాకుండా నాయికులు అండ దండలు.!
- నిజాలు నిఖార్సుగా రాసిన వారిపై ఎదురు దాడి.!
- విద్యాశాఖ అధికార్లు సైతం ప్రిన్స్ పాల్ కు జీ హుజూర్.!

**మెరకముడిదాం, జూన్ 26, మేజర్ న్యూస్:** గర్భాం ఆదర్శ పాఠశాల లో ఆదర్శం అటకెక్కింది. ఈ పాఠశాలకు ఉన్న మంచి పేరు క్రమేణా మాయ మవుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక్కడ ప్రిన్స్ పాల్ ప్రతీ ఏడాది సీట్లు భర్తీ లో కావాలనే వివాదస్పదమవుతున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా సొంత ఎజెండాతో సీట్లు భర్తీ చేసి పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంఘటనలు కోకొల్లలు. ఎవరైనా ప్రశ్నిస్తే వారి మీద ఎదురు దాడి చేస్తున్నారు. తప్పుగా సీటు అడిగాడని అడిగిన సీటు ఇవ్వలేని కారణంగా ప్రిన్స్ పాల్ పై ఆరోపణలు చేస్తున్నాడని అని, ఎదురు దాడికి దిగి " పేపరు కాని పేపరు" లో ప్రశ్నించిన వారిపై తప్పుడు రాతలు రాయిస్తున్నారు. ఎవరికైనా సీటు అడిగే హక్కు ఉంది. అర్హత ఉంటే ఇవ్వాలి. లేకుంటే మానేయాలి. అంతేగాని వాడు సీటు అడిగాడు, సీటు ఇవ్వకపోతే రాసేస్తున్నాడు అని అనడం సమంజసం కాదు. అడిగిన పని చేయనంత మాత్రాన తప్పుగా వార్త రాసే హక్కు ఎవరికీ లేదు. సమాజం లో కుళ్ళును తీయడానికే పత్రికలు ఉన్నాయి. తప్పుడు వార్తలు రాసిన వారిపై ఫిర్యాదు చేయవచ్చు. తప్పు రాసిన వారిని పనిష్ చేసే హక్కు వారికి ఉంది. "మేజర్ న్యూస్" లో రాసినవి తప్పుడు రాతలు అయితే ఒక వార్తను కూడా సదరు ప్రిన్స్ పాల్ ఇంతవరకూ ఎందుకు ఖండించలేదో ! సమాధానం చెప్పాలి. ప్రిన్సిపాల్ సీట్లు భర్తీలో చేస్తున్న అవకతవకలపై" మేజర్ సూర్య" లోతైన పరిశీలన చేసి లోపాలను ఎత్తి చూపుతూ పలు కథనాలను ప్రచురించి, అర్హులకు సీట్లు దక్కేలా తన వంతు ప్రయత్నం చేస్తోంది. ఈ పరిణామం లోనే జూన్ 21 న " నా పాఠశాల నా యిష్టం– దొడ్డి దారిలో సీట్లు భర్తీ" జూన్ 22 న"రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్ కు మంగళం " జూన్ 23 న " 534 బిసిడి కి సీటు లేదు – 519 ఓసి కి సీటు" జూన్ 26 న" పది పరీక్షల్లో మోడల్ స్కూల్ కు మూడవ స్థానం " వంటి వరుస కథనాలను ప్రచురించింది. ఇందులో ఏ ఒక్క వార్తను అయినా సదరు ప్రిన్సిపాల్ ఖండించక పోవడానికి కారణాలు అనేకం ఉన్నాయి. "మేజర్ న్యూస్" లో రాసిన వార్తలు అక్షర సత్యాలు కనుక వార్తలని ఖండించలేక పోయారు. వార్తలును ఖండించడం చేతకానప్పుడు తప్పుడు వార్తలు అని అనే హక్కు లేదు. నిన్ననో, మొన్ననో ఏదో పేపరులో " ప్రిన్స్ పాల్ తప్పులు ఒప్పుకోని ధైర్యశాలి" అని వార్త వచ్చింది. మరి ప్రిన్స్ పాల్ కి కనుక ధైర్యముంటే "మేజర్ న్యూస్" లో రాసిన వార్తలు తప్పని నిరూపిస్తే అప్పుడు ప్రిన్స్ పాల్ కు ధైర్యం ఉన్నట్లు. నిరూపించుటకు ప్రిన్సిపాల్ సిద్ధమా! చెప్పాలి. నాయకుల అండ ఉందని, పాఠశాల ఆవరణలో నాలుగు గోడల మధ్య తప్పుడు సమాచారం ఇచ్చి, పత్రిక కాని పత్రికల్లో నచ్చినట్లు వార్తలు రాయించుకోవడం మంచి పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రిన్సిపల్ గ్రహించాలి. అధికారులు, రాజకీయ నాయకులు కూడా "జీ హుజూర్" అవ్వాల్సిందే. లేకుంటే వారి కోటా! వారికి ఇవ్వరేమో! నని భయం. జాయిన్ కు వచ్చే వారిని పొమ్మనలేక పొగ పెట్టి బయటకు పంపడం అలవాటే. దీని అర్థం " సీటు ఇస్తా కానీ, హాస్టల్ ఇవ్వను ఇదీ ప్రిన్సిపాల్ రొటీన్ డైలాగ్. గర్భాం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వద్ద సీట్లు పొందగోరి వచ్చే విద్యార్థులకు ఆమె ఇస్తున్న సమాధానం. దీంతో వారు విసిగి, వేసారి " మీ సీటుకో దండం మీకో దండం" అంటూ జాయిన్ అవ్వకుండానే వెళ్ళిపోతుంటారు. ఈ చిట్కా నాన్ లోకల్ వారికి ప్రిన్స్ పాల్ ప్రయోగిస్తారు. ఇలా సీట్లు మిగిలిపోతుంటాయి. ఇలాంటి సంఘటనలు ఆధారాలతో ఉన్నాయి. సాధారణంగా జాయినింగ్ పూర్తయ్యాక హాస్టల్ సీట్లను సీట్లును భర్త చేస్తారు. కాకపోతే సదరు ప్రిన్సిపాల్ పొమ్మనకుండా పొగ పెట్టే విధంగా విద్యార్థులు జాయినింగ్ కు విముఖత చూపేలా ముందే హాస్టల్ సీటు మెలిక పెట్టి విద్యార్థులు జాయిన్ కాకుండా హైటెక్ మోసం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇలా మిగిలిన సీట్లను రాజకీయ రిజర్వేషన్ కోసం సదరు ప్రిన్సిపాల్ ఉంచి భర్తీ చేస్తారని గత ఏడాది అనుభవాలు చెబుతున్నాయి. గత ఏడాది తరహాలో సీట్లు పంపిణీ ఫార్ములాను, ఈ ఏడాది కూడా ఉపయోగించినట్లు జరుగుతున్న పరిణామాలు ఋజువు చేస్తున్నాయి.




# రైతులపై భారం తగ్గించడమే లక్ష్యం

## - ఎమ్మెల్యే గొండు శంకర్



**గార, జూన్ 26, మేజర్‌న్యూస్:** రైతుల సాగు ఖర్చులు తగ్గించి, దిగుబడులు పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ స్పష్టం చేశారు. ఏరువాక పౌర్ణమి అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన విత్తనాలు నాటే కార్యక్రమంలో భాగంగా, నిజామాబాద్ గ్రామంలో రైతులకు రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతన్నల శ్రమకు గౌరవం చెల్లించాలంటే, ముందస్తుగా అవసరమైన విత్తనాలు, సన్నద్ధత కల్పించాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం ద్వారా రైతులకు సకాలంలో విత్తనాలు అందడం వల్ల ఖరీఫ్ సాగు జాప్యం లేకుండా సాగుతుంది. ఇది పంట దిగుబడుల పెరుగుదలకు దోహదపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నేతలు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధితో ఆర్థిక తోడ్పాటు



**ఆమదాలవలస, జూన్ 26, మేజర్‌న్యూస్:** కష్టాల్లో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఆర్థిక తోడ్పాటు ఇస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. అనారోగ్యంతో వైద్య సేవలు పొంది, ఆరోగ్య శ్రీ వర్తించని వారు సీఎం సహాయనిధి అందించాలని వైద్య సేవలు పొందిన వారు, ఎమ్మెల్యే పియుసి కమిటీ చైర్మన్ రవికుమార్ కు వినతి పత్రం అందించారు. వారి విన్నపాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించారు. ఎమ్మెల్యే విన్నపాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నియోజకవర్గంలో 38 మందికి సహాయం మంజూరు చేస్తూ చెక్కులను విడుదల చేశారు. ఈ చెక్కులను ఎమ్మెల్యే సతీమణి లబ్ధిదారులు ఇంటికి వెళ్ళి గడిచిన రెండు రోజులకు అందజేస్తున్నారు. అందులో భాగంగా ఆమదాలవలస మండలంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. జోగి రమణమ్మ కు 19800, సైలాడ రామారావు కు 18,225, హనుమంతు పురం గ్రామానికి చెందిన గొద్దు రామారావు కు 1,73,455, చీమలవలస గ్రామానికి చెందిన కిల్లి నాగరత్నం కు 1,47,115, కొత్తవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి సూర్య ప్రసాదరావు కు 1,63,935,కొరపాం గ్రామీణ చెందిన కరజాడ రాజు కు 1,81,510, జీకే వలస గ్రామానికి చెందిన కర్నేన సూర్యనారాయణ కు 1,31,575, కలివరం పంచాయతీకి చెందిన కంచరావు లావణ్య కు 1,47,910, కలివరం గ్రామానికి చెందిన సింగూరు వసుంధరకు 1,25,270, కటియాచార్యులపేట గ్రామానికి చెందిన సువ్వారి నాగరత్నంకు 36,620 విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, కొర్లకోట నీటి సంఘం-2 అధ్యక్షులు గురుగుబెల్లి అప్పలనాయుడు, కొర్లకోట ఎంపీటీసీ సభ్యులు అన్నెపు భాస్కరరావు, సేపనా సత్యరాజు, ఉపేంద్ర, కోరుకొండ రమణ, జోగి చంద్రశేఖర్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

## - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూన్ 26, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలునుండి వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ప్రజా సమస్యలపై స్పందించిన ఆయన చరవాణి ద్వారా అధికారులతో మాట్లాడి సమస్యను తెలియజేసి పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు.

# మాదకద్రవ్యం మానవత్వాన్ని మరిపిస్తుంది...

- యువత అవగాహనతో మెలగాలి
- తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి
- గంజాయి రహిత రాష్ట్రమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి




**నరసన్నపేట, జూన్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరం నందు గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, రవాణాకు యువత దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగానికి ఎవరైనా ప్రోత్సాహం పెడితే పోలీసులకు సమాచారం ఇచ్చి వారిని నిర్బంధించేందుకు సహకరించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మాదక ద్రవ్యాల వినియోగము, రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కృషి చేశారన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వినియోగం రవాణాకు పాల్పడినట్లు పోలీసులకు చిక్కితే వారికి రావలసిన ప్రభుత్వ పథకాలను కూడా నిలిపి వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, గంజాయి రవాణా నిర్మూలనపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరము శోధాలు జరుగుతున్నాయని అన్నారు. యువత గంజాయి వాడకానికి దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, మాదకద్రవ్యాలు మానవత్వాన్ని మరిపిస్తాయని నైతిక విలువలు కోల్పోయే విధంగా ప్రవర్తింపచేస్తాయని, యువత జాగృతితో మెలగాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలాన గంజాయి, రవాణా వినియోగం పెరిగిందని, ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గంజాయి మాదకద్రవ్యాల పై ఉక్కు పాదం మోపిందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరము మండల పరిషత్ కార్యాలయం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ,కూటమి నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు సీఐ శ్రీనివాసరావు ,ఎస్సై దుర్గాప్రసాద్ పోలీస్ సిబ్బంది, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అడ్డా నుంచి పరిశ్రమల గడ్డ వైపు శ్రీకాకుళం

## - గంజాయి రహిత రాష్ట్రమే లక్ష్యం

## - వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




**శ్రీకాకుళం, జూన్ 26, మేజర్‌న్యూస్:** సమాజ పరిరక్షణ కోసమే మాదక ద్రవ్యాలపై ఈ ఉద్యమమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని 'నషా ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో నిర్వహించిన అవగాహన ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిల్‌జంక్షన్ నుంచి ఆనందమయి ఫంక్షన్ హాల్ వరకు జరిగిన ఈ ర్యాలీకి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం గంజాయి కేంద్రంగా, అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను డ్రగ్స్ బారి నుండి రక్షించేందుకు "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ యువనేత ప్రచారం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, 'ఈగిల్' అనే ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చిందని తెలిపారు. గంజాయి సాగు చేసే రైతులకు కౌన్సెలింగ్ ఇస్తూ, వారికి ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. మత్తు పదార్థాల వాడకం వల్ల ఆడపిల్లలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, టీచర్లు, తల్లిదండ్రులు, సామాజిక సంస్థలు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు గంజాయి గుట్టలున్న చోట నేడు పరిశ్రమలు వస్తున్నాయి. శ్రీకాకుళాన్ని గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని మంత్రి అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వాడకం వల్ల తల్లిదండ్రులు గౌరవం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కళాశాలలో ఫోకస్ గ్రూపులు ఏర్పాటు చేశామని, ఎవరిపైనా అనుమానం వచ్చినా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రి, రాష్ట్ర డీజీపీ ఉత్తర్వులు మేరకు జిల్లాలో గడిచిన ఏడాదిలో గంజాయిని పూర్తి స్థాయిలో నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని, ఈ క్రమంలో జిల్లాలో 101 గంజాయి కేసులు నమోదు చేసి, 1935 కేజీల గంజాయిని సీజ్ చేసి 261 మంది ముద్దాయిలను అరెస్టు చేశామని,2023-24 ఏడాదితో పోలిస్తే 2025 సం.లో గంజాయి కేసులు నమోదు గణనీయమైన పెరుగవని దీనిని బట్టి జిల్లాలో గంజాయి వాడకం ఎక్కువయ్యింది అని గుర్తించాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో గంజాయి సాగు, పంట లేనిపుట్టికీ, ఒడిషా రాష్ట్రం నుంచి రవాణా జరుగుతుందని అన్నారు. గంజాయి నిర్మూలనకు జిల్లాలో హాట్ స్పాట్ ప్రాంతాలైనా పట్టణ చివర ప్రాంతాలు, కొన్ని కళాశాలలు గుర్తించి, డ్రోన్ కెమరా నిఘా పెట్టమన్నారు. అదేవిధంగా కెనైన్ డాగ్ తో కిరాణా షాపులు, దుకాణాలు,కిల్లి బడ్డీలలో, బస్ లలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని, రెండు టాస్క్ ఫోర్సు టీంలు,ఈగల్ విభాగం ద్వారా నిఘా పెట్టడం జరుగుతుంది అని పేర్కొన్నారు. సరదాకు,విలాసాలకు మత్తు పదార్థాలకు బానిసై క్రమేపి నేర ప్రవృత్తి దారి మళ్ళిస్తుంది అని తెలిపారు. డి.. ఎడిక్షన్ కేంద్రాలకు 52 మందిని పంపించామన్నారు.శ్రీకాకుళం రిమ్స్, వైజాగ్‌లో డీ-అడిక్షన్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రుల నుంచి గ్రీవెన్స్‌లో కూడా సమాచారం వస్తోందని పేర్కొన్నారు. "సరదాగా మొదలయ్యే మత్తు జీవితాన్ని నాశనం చేస్తుంది" అని ఆయన హెచ్చరించారు.గంజాయి వాడకం, వినియోగం యొక్క వివరాలు ను 1972 నెంబరు,దగ్గరలో పోలీసు వారికి సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు.మత్తు జోలికి యువత దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఘనంగా ర్యాలీ, ప్రతిజ్ఞా కార్యక్రమం శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద చే ప్రతిజ్ఞ చేయించగా, పోలీస్ శాఖ ఈ ర్యాలీకి ఆధ్వర్యం వహించింది. డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, సీరా రమణయ్య, పోలీసు అధికారులు,వివిధ శాఖ అధికారులు, విద్యార్థులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేర్ హాస్పటల్‌లో క్లిష్టమైన శస్త్ర చికిత్స విజయవంతం



**ఆరిలోవ, జూన్ 26, మేజర్‌న్యూస్:** కేర్ హాస్పిటల్స్ వైద్య బృందం యానురిజం వ్యాది తో బాధపడుతున్న ఓ రోజుకూలీ ప్రాణాన్ని ప్రాణాపాయ స్థితి నుండి క్లిష్టమైన శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా కాపాడింది. ఈ సందర్భం గా ఆరిలోవ కేర్ గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు.కూలీ పని చేసుకునే జొన్నాడే నల్లెంసెట్టి (49), గత సంవత్సరం నుంచి ఊపిరి పీల్చడంలో ఇబ్బంది, కడుపునొప్పి, దగ్గుతో రక్తం వంటి సమస్యలతో బాధపడుతూ చికిత్స కోసం ఇటీవల కేర్ హాస్పిటల్ ను ఆశ్రయించారన్నారు.సిటీ ఆర్టోగ్రామ్ పరీక్షలో గుండెకు దగ్గరగా ఉన్న ఒక ప్రధాన రక్తనాళంలో బెలూన్ లాంటి వాపు (అనూరిజం) దాని చుట్టూ కొంత రక్తస్రావం గుర్తించామని, ఊపిరితిత్తుల స్కాన్లలో ఇన్ఫెక్షన్,వాయుమార్గాల్లో మలినాలు , రక్తం గడ్డకట్టినట్లు తెలిసిందన్నారు. ప్రాణాపాయ క్లిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కార్డియోపల్మనరీ బైపాస్ సహాయంతో అనూరిజం సర్జరీ చేశామని కార్డిలాజిస్టులు డాక్టర్ రేవంత్, డాక్టర్ విజయ్ తెలిపారు. శస్త్రచికిత్స తర్వాత రోగికి అకస్మాత్తుగా మూర్ఛలు రాగ కేర్ న్యూరాలజీ వైద్యులు చికిత్స జరపడం తో కొన్ని రోజుల్లో నాడీ సంబంధిత లక్షణాలు మెరుగయ్యాయన్నారు..కార్డియోథొరాసిక్ సర్జరీ, పల్మనాలజీ, న్యూరాలజీ) అనస్తీషియా, ఐసీయూ విభాగాల మధ్య సమన్వయం వల్లే ఈ విజయం సాధ్యమైందని డాక్టర్లు తెలిపారు. “ఈ రకమైన అనూరిజమ్స్ చాలా అరుదైనవని తక్కువ సమయంలో గుర్తించి చికిత్స చేయకపోతే ప్రాణానికి ముప్పు వస్తుందన్నారు.

## హంతకుడిని పట్టుకున్న న్యూ పోర్టు పోలీసులు



**పెదగంట్యాడ, జూన్ 26, మేజర్‌న్యూస్:**హత్య చేసి పరారైన నిందితుడుని చాకచక్యంగా పట్టుకున్న న్యూపోర్ట్ పోలీసు స్టేషన్ సీఐ కామేశ్వర రావు బృందం. గత ఆదివారం పెదగంట్యాడ ఆటోనగర్ శ్రీకృష్ణ ఇంజనీరింగ్ యార్డ్ లో జరిగిన హత్యకేసు లో నిందితుడు హత్య చేయడానికి గల కారణాలను దక్షిణ మండల సహాయ పోలీస్ కమిషనర్ టి త్రినాథ్ న్యూ పోర్టు పోలీస్ స్టేషనులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. రాడ్ బెండింగ్/ డీ కాయిలింగ్ కంపెనీలో పని చేసే వ్యక్తి జగదల్పూర్ బిలోరి గ్రామంకి చెందిన మహదేవ్ దగిల్(28) అనే వ్యక్తిని ఆదివారం సాయంత్రం నరేష్ కశ్యప్ అతి కిరాతకంగా హత్య చేసి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు నాలుగు బృందాలుగా విడి పోయి నిందితుడ్ని పట్టు కున్నారు. సరిగ్గా మతి స్థిమితం లేని నరేష్ 2023లో కూడా ఒక హత్య కేసులో నిందితుడు అని పోలీస్ లు తెలిపారు. తన అక్కలని,అమ్మని గురించి నానా బూతులు తిట్టినాడని,తర్వాత పడు కున్న తనని మహదేవ్ కాలితో తన్నినాడని,తన వీపుపై ఇష్టం వచ్చినట్లు కొట్టినాడు అన్న కోపం తో మహాదేవ్ ని చంపేయాలని నరేష్ నిర్ణయించుకున్నాడు. ఆ ఉద్దేశ్యంతో రూమ్ లో ప్రక్కనే ఉన్న చపాతీ కర్రతో మహదేవ్ నెత్తి మీద బలంగా కొట్టాడు. చపాతీ కర్ర విరిగి పోవడంతో ఆ పక్కనే ఉన్న లావుపాటి చెక్క కర్రతో మహాదేవ్ మెడ పై రెండు సార్లు బలంగా కొట్టాడు. తను కొట్టిన దెబ్బలకి మహాదేవ్ అక్కడే క్రింద కూర్చొని ఒక ప్రక్కకి వాలి పోయాడు. ఆ తర్వాత మహాదేవ్ కాళ్ళు పట్టుకుని రూమ్ నుండి కొంత దూరం ఈడ్చుకుంటూ వెళ్లి అక్కడకి దగ్గరలో గల పొదల వరకు తీసుకొని వెళ్లి అక్కడ వదిలి రూమ్ కి వచ్చి తన బ్యాగ్ తీసుకొని గేటు ద్వారా శ్రీ కృష్ణ యార్డ్ నుండి పరా రయ్యాడు కశ్యప్. ముద్దాయిని బుధవారం సాయంత్రం 6.గంటలకు పెదగంట్యాడ ఆటోనగర్, వెంకన్నపాలెం జంక్షన్ వద్ద అరెస్ట్ చేశారు. నిందితుడు చత్తీస్గడ్ రాష్ట్రంలోని బస్తరు జిల్లా జగదల్పూర్ తాలూకా నియానార్ గ్రామానికి చెందిన వాడు. న్యూ పోర్ట్ సీఐ కామేశ్వరరావు, ఎస్ ఐ శ్యాంసుందర్ వారి బృందాన్ని ఏసిపి త్రినాథ్ అభినందించారు.

## కూటమి ప్రభుత్వ వంచనపై
# ఇంటింటా ప్రచారం

**క్యూఆర్ కోడ్ స్కాన్‌తో ప్రభుత్వ మోసాన్ని ఎండగడతాం**
**‘బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ’ పేరుతో కార్యక్రమం**
**:మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి**

**విశాఖపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** ఎన్నికల మందు ఎన్నో హామీలు గుప్పించి, వాటిపై ఇంటింటికీ హామీలు, సంతకాలతో బాండ్లు పంపించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కటి కూడా అమలు చేయకుండా చేసిన మోసంపై రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటా సీఎం చంద్రబాబు తీరును ఎండగడతామని వైయస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. ఆ దిశలో ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్



రూపొందించాయని, 5 వారాల్లో.. రీజినల్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఇంటింటా ప్రభుత్వ వంచనను ప్రచారం చేస్తామని విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఏం మాట్లాడారంటే. **గతంలోనూ మ్యానిఫెస్టో మాయం:** కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన, ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదు. ప్రతిపక్షం టార్గెట్‌గా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తోంది. ఎప్పటికప్పుడు డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలం వెళ్లదీస్తోంది. సూపర్ సిక్స్ పేరుతో అడ్డగోలు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి, వాటిని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచింది. ఎన్నికలకు ముందు గెలవడం కోసం ఇష్టారాజ్యంగా సాధ్యం కాని హామీలివ్వడం.. అధికారంలోకి వచ్చాక పచ్చిగా మోసగించడం చంద్రబాబుకు అలవాటుగా మారింది. గతంలోనూ 2014-19 మధ్య ఇలాగే హామీలిచ్చి అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను వంచించడమే కాకుండా పార్టీ వెబ్‌సైట్ నుంచి ఏకంగా మ్యానిఫెస్టో తొలగించిన నీచ చరిత్ర తెలుగుదేశం పార్టీది. **ఐదు విడతల్లో బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ:** ఏడాది పాలనలో ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండానే సూపర్‌సిక్స్ అమలు చేశామని చంద్రబాబు చెప్పుకుంటున్నారు. పైగా సూపర్ సిక్స్ గురించి ఎవరైనా ప్రశ్నిస్తే వారికి నాలుక మందం అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. సూపర్ సిక్స్ హామీల గురించి వైయస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నించకూడదట. మా నాయకులు వైయస్ జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే భూస్థాపితం చేస్తామని చంద్రబాబు బెదిరింపులకు దిగుతున్నాడు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ ఆదేశాలతో బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ అనే నినాదంతో ఐదు వారాల కార్యక్రమానికి వైయస్సార్‌సీపీ శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో ఇంటింటా కూటమి మ్యానిఫెస్టోతో పాటు, నాడు చంద్రబాబు సంతకం, ప్రమాణ పత్రంతో పంపించిన బాండ్ చూపి ప్రభుత్వ వంచనను వివరిస్తాం. ఎన్నికల్లో మోసపు హామీలిచ్చి ప్రజలను ఏ విధంగా మోసగించారో తెలియజేస్తాం. మొదటి వారం రీజినల్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో, రెండో వారం నియోజకవర్గ కేంద్రాల్లో, ఆ తర్వాత మండల కేంద్రాల్లో, తర్వాత గ్రామ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళతాం.

**‘సూపర్ సిక్స్’ తొలి ఏడాది మోసం విలువ రూ.81 వేల కోట్లు:** ఎన్నికల ముందు కూటమి ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్‌లో అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 50 ఏళ్లకు పింఛన్ హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. దీపం పథకాన్ని ఒక సిలిండర్‌కే పరిమితం చేశారు. **యోగాంధ్ర పేరుతో విశాఖ పేరును రోడ్డుకీడ్చారు:** ఇటీవల ప్రభుత్వం చాలా ఆర్భాటంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విశాఖపట్నం పేరును రోడ్డున పడేసింది. రికార్డుల కోసం గిరిజన బిడ్డలను ఇబ్బంది పెట్టారు. ఇంకా చనిపోయిన వారి పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించి, వారు యోగాసనాలు వేసినట్టు సిగ్గు లేకుండా ప్రచారం చేసుకున్నారని గుడివాడ అమర్‌నాథ్ చురకలంటించారు.

# అక్కడంతా మామూలే...!
## అవినీతి ఊబిలో జోన్ 2 ప్లానింగ్



**మధురవాడ, జూన్ 26, మేజర్ న్యూస్:** జోన్ 2 టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయలేకపోతోంది. అక్రమార్కులకు అక్రమ కట్టడాలకు నిలయంగా ఈ విభాగం మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జీవీఎంసీ ఆదాయానికే గండి కొడుతూ తమ జేబులు నింపుకుంటున్న వైనం కళ్లెదుటే కనిపిస్తున్నా అవినీతిని అంతమొందించే సాహసం చేయలేకపోతున్నారు. ప్రధాన పాత్ర పోషిస్తున్న టౌన్ ప్లానింగ్ టిపిఓ ఏసీపీలు ఫ్లోర్ పడిరదంటే చాలు జేబులు నిండిపోతుంటాయనే ప్రచారం సాగుతోంది. అక్రమ కట్టడాలపై కింది స్థాయి సిబ్బందిని వివరణ అడగ్గా ఏమో సార్ మాకు తెలియదు పై అధికారులు అడగండి అంటుంటారు. ఈ అక్రమ కట్టడాలకు ఎటువంటి జీవీఎంసీ పర్మిషన్ల అవసరం ఉండదు. వీరిని కలిసి ముడుపులు చెల్లిస్తే ఎంత పెద్ద అక్రమ కట్టడం అయినా చిన్న నోటీసుతో సరిపెట్టేస్తారు. అంతేకాకుండా భవనం పూర్తయ్యేదాకా చేయి తడిస్తే అటువైపు దృష్టి పెట్టరు. రాష్ట్రంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో మధురవాడ ఒకటి. ఈ నేపథ్యంలో ఇదే అదునగా తమ చేతివాటం చూపుతూ నేరుగా జీవీఎంసీ ఆదాయానికే గండి కొట్టేలా తయారయ్యారు ఇక్కడి నిర్మాణదారులు. ఎక్కడ ప్లాన్ అవసరం లేకుండానే బహుళ అంతస్తులు నిర్మాణం జరిగిపోతుంది . ఇందుకు ప్రధాన కారణం ఇక్కడ ఉన్న అధికారుల చేతివాటం అని బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ప్రభుత్వాలు మారిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం మారటం లేదు. ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి కొమ్ముకాసి తమ జేబులు నింపుకుంటున్నారు .జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీనికి మిధిలాపురి వుడా రోడ్ ఉదాహరణ. ఈ రోడ్ ప్రారంభం నుండి ఐటి పార్క్ కూడలి వరకు అంతా వాణిజ్య కట్టడాలే ఉన్నాయి. అయితే ఇక్కడే జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారు. క్లినికల్ ప్లాన్ పేరిట ప్లాన్ తీసుకొని అందులో మళ్ళీ రెసిడెన్షియల్ యాడ్ చేసి బిల్డింగ్ పూర్తిగా షాపింగ్ కాంప్లెక్స్ లకు షోరూమ్ లకు హొటల్స్ బ్యాంకులకు కమర్షియల్ అని ఫ్లెక్సీలు పెట్టి అద్దెకి ఇస్తున్నారు . ఇప్పటికైనా ఈ జోన్‌పై జీవీఎంసీ కమిషనర్ , ఏసిబి దృష్టి సారించి సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి

## డీసీసీబీ చైర్మన్ కోన తాతరావుకు సీఎం సూచన



**విశాఖపట్నం, జూన్ 26, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసిసిబి చైర్మన్ కోన తారావుకు సూచించారు. డిసిసిబి చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోన తాతారావు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రైతులకు అవసరాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయాలని, పీఏసీఎస్ ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అమలు చేయాలని సూచించారు. తనపై నమ్మకం ఉంచి డిసిసిబి చైర్మన్ పదవి ఇచ్చారని, దీనిని బాధ్యతాయుతంగా నిర్వహించి రైతులకు మేలు చేస్తానని తాతారావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెప్పారు. అలాగే తనకి ఈ పదవి ఇచ్చిన చంద్రబాబుకు తాతారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే

# పూర్తి చేయాలి: వీఎంఆర్డీఏ ఛైర్మన్



**విశాఖపట్నం, జూన్ 26, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలని, నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. గురువారం ఉదయం వీఎంఆర్డీఏకు చెందిన ఇంజనీరింగ్ విభాగపు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వీఎంఆర్డీఏకి చెందిన పార్కుల్లో వాకర్లకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సెంట్రల్ పార్క్ ఆవరణ లో కొత్తగా చేపట్టే యాంటీ డ్రగ్ పార్క్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మధ్య తరగతి వర్గాలకు అనువుగా ఉండే ఎన్ టి ఆర్ లే అవుట్ స్థలాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. యోగాంధ్రా విజయవంతం చేయటంలో వి ఎం ఆర్ డి ఎ అధికారులు ఎంతో కీలకంగా వ్యవహరించారని, అందుకు అధికారులు, సిబ్బంది అందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అధికారం ఇచ్చి ఏడాది పూర్తి అయిందని, ప్రజలు ఇచ్చే ఫిర్యాదు లను పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్ , ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజనీర్లు రామరాజు, సుధీర్, రాంబాబు, దుర్గా ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై జీవీఎంసీ సీఎంహెచ్‌వో సమీక్ష



**విశాఖపట్నం, జూన్ 26, మేజర్ న్యూస్:** జూలై 9న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణకు సంబంధించి జీవీఎంసీ ప్రజా ఆరోగ్య విభాగం చేయవలసిన ఏర్పాట్లపై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ ప్రజా ఆరోగ్యపు అధికారులతో గురువారం ఆయన చాంబర్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణకు లక్షలాదిమంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొంటారని, అందుకు జీవీఎంసీ పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, దోమల నియంత్రణ మొదలైన వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తలపై జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, పిఎంయు సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భక్తులు నడిచే దారి పొడుగునా పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసేందుకు ఒక రూట్ మ్యాప్ ను ఏర్పాటు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలన్నారు. జీవీఎంసీ బయాలజిస్ట్ విభాగం అవసరమైనచోట్ల దోమల నివారణకు స్ప్రేయింగ్, ఫాగింగ్ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

## వీధి విక్రయదారుల నగర కమిటీ అనధికారుల సభ్యత్వానికి దరఖాస్తులు స్వీకరణ

**విశాఖపట్నం, జూన్ 26, మేజర్ న్యూస్:** వీధి విక్రయ దారుల నగర కమిటీ అనధికారుల సభ్యత్వం కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనదని జోన్- 3 జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. వీధి విక్రయదారుల చట్టం 2014 జీవో నెంబర్ 137 ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో వీధివిక్రయ దారుల నగర కమిటీలో నలుగురు అనధికార సభ్యులను వివిధ వ్యాపార వృత్తికి చెందినవారు మరియు నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ -1, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ఎంపిక/నామినేషన్ విధానం ద్వారా 3 సంవత్సరాల కాల పరిమితి గల కమిటీని ఎంపిక చేయుటకు స్ట్రీట్ వెండర్ అసోసియేషన్స్, మార్కెట్ అండ్ ట్రేడ్ అసోసియేషన్, రిజిస్టర్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ లైక్ టౌన్ లెవెల్ ఫెడరేషన్ లీడర్, నివాసిత సంక్షేమ సంఘం నుంచి దరఖాస్తులు ఆహ్వానించడమైనదని, ఈ దరఖాస్తులను నోటిఫికేషన్ ఇచ్చిన 07 రోజులలో రిజిస్టర్ పోస్టు ద్వారా గాని నేరుగా యు సి డి విభాగం 3వ జోన్ అశీలమెట్ట జీవీఎంసీ కార్యాలయము నందు గల డ్రాప్ట్ బాక్స్ లో తేదీ జూన్ 27, 28 తేదీల్లో సాయంత్రం 5 గంటలు లోగా దాఖలు చేయవలెనన్నారు. దరఖాస్తు నమూనా ఇతర వివరాలు జీవీఎంసీ 3వ జోన్ కార్యాలయంలో పొందవచ్చు అన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయం పని దినాలలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ (యు.సి.డి) ఎల్.రాము ను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంతో

# విశాఖకి మహర్దశ: వీఎంఆర్డీఏ ఛైర్మన్



**విశాఖపట్నం, జూన్ 26, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశాక అనేక ఐటి కంపెనీలు రాష్ట్రంలో తమ సంస్థలు పెట్టేందుకు ముందుకు వస్తున్నా యని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ కాపులుప్పాడలో 22 ఎకరాల్లో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు కాగ్నిజెంట్ సంస్థ ముందుకు రావడం శుభపరిణామన్నారు. కాగ్నిజెంట్ తో సుమారు 8 వేల మందికి ఉపాధి లభిస్తుందని.. రానున్న రోజుల్లో విశాఖ ఐటి హబ్ గా మారనుందన్నారు. విశాఖను ఐటి హబ్ తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు,ఐటి శాఖ నారా లోకేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనే ధ్యేయం గా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# పోర్టు ఛైర్మన్‌ను కలిసిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూన్ 26, మేజర్ న్యూస్:** విశాఖ పోర్టు అథారిటీ చైర్ పర్సన్ డాక్టర్ అంగముత్తు ను మర్యాదపూర్వకంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖ పోర్ట్ అథారిటీ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో గురువారం కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ విశాఖ అభివృద్ధిపై పరస్పరం చర్చించుకున్నారు. తదుపరి పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ జీవీఎంసీ కమిషనర్ కు జ్ఞాపికను అందించారు.

## విశాఖ పోలీస్ కమిషనర్‌ను కలిసిన జీవీఎంసీ కమిషనర్



విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చిను మర్యాదపూర్వకంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో గురువారం కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ జీవీఎంసీ అభివృద్ధిలో భాగంగా లా అండ్ ఆర్డర్ , ట్రాఫిక్ తదితర సమస్యలపై పరస్పరం చర్చించుకున్నారు.

# ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి

## గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, జూన్ 26, మేజర్ న్యూస్:** ఈవీఎం గోదాముల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను గురువారం ఉదయం భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోదాముల లోపల భాగంలో కూడా పర్యటించారు. అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాలపై కలెక్టర్ కాసేపు నేతలతో మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీల వారీగా భద్రపరిచిన ఈవీఎంల స్థితిగతులను కలెక్టర్ కు ఎన్నికల విభాగం అధికారులు వివరించారు. పర్యటనలో ఆయన వెంట భాజపా నేతలు పరశు రామ రాజు, రమేశ్, తెదేపా నేతలు దొరబాబు, దేవీ పరమేశ్వరరావు, అప్పలస్వామి, వైకాపా నేత కృష్ణకాంత్, బీఎస్పీ నేత శివప్రసాద్, స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## డిజిటల్ విప్లవానికి నాంది పలకాలి



**పాలకొండ, జూన్ 26, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మెప్మా మిషన్ డైరెక్టర్ వారి ఆధ్వర్యంలో మెప్మా విభాగంలో పనిచేయుచున్న 27 మంది ఆర్పీలకు( రిసోర్స్ పర్సన్స్) అందరికీ సుమారు 30 వేల రూపాయలు ఖరీదు చేసే ట్యాబ్ లను పంపిణీ చేయడం జరిగింది. దీని ప్రధాన ఉద్దేశం మెప్మా కార్యక్రమాలు అన్ని డిజిటలైజేషన్ జరగాలని పారదర్శకత కలగాలని డేటా అంతా ప్రభుత్వానికి అందుబాటులో ఉండాలని తెలియజేసారు. ఈ ముఖ్య ఉద్దేశంలో భాగంగా గురువారం పాలకొండ నగర పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో చైర్ పర్సన్ ఆకుల మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఆర్పీలకు ట్యాబ్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా కొండబాబు మాట్లాడుతూ స్త్రీలు టెక్నాలజీని సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా మానసికంగా మరింత పూరోభివృద్ధి చెందాలని, సాధికారతతో డిజిటల్ విప్లవానికి నాంది పలకాలని, డిజిటల్ టెక్నాలజీతో ప్రజలకు సరళమైన విధానంలో సేవలు చేయాలని సూచించారు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని డిజిటల్ మహిళలుగా మారి వారి జీవన విధానం ఆధునికరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చైర్పర్సన్ ఆకుల కుమారి మాట్లాడుతూ మహిళా అభ్యుదయానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని సంఘ సభ్యులు వినియోగించుకోవాలని తెలిపారు. గంటా సంతోష్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ విప్లవం ప్రతి పేద మహిళ మరియు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకొని పాలకొండను డిజిటల్ పాలకొండగా మార్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మెప్మా సీఎం ఒ కృష్ణారావు, సిబ్బంది, ఆకుల కుమార్ పాల్గొన్నారు.

## పశువులకు నట్టల నివారణ మందులను వేయించుకోవాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 26 (మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ వారు ఆధ్వర్యంలో అంతరపరాన్నజీవులు (ఎలికపాములు, బద్దెపురుగులు, జలగలు) నుండి జీవాలను కాపాడి తద్వారా జీవాల పెంపకదారులు ఆర్థికాభివృద్ధిని సాదించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం 4 సార్లు జీవాలన్నిటికి ఉచితంగా అంతరపరాన్నజీవుల (నట్టల ) నిర్మూలన మందులను పశువులుచే త్రాగించడం జరుగుతుందనీ జీఎంవలస మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎన్. మునికుమార్ బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ విడత నట్టలనివారణ కార్యక్రమంలో జియమ్మవలస మండలంలో ఉన్న 6,112 గొర్రెలుకు, 7,898 మేకలకు గురువారం నుండి జులై 10 వరకు సామూహిక నట్టలనివారణ కార్యక్రమం ప్రతి గ్రామంలో ఉచితంగా నిర్వహించబడుతుందన్నారు. ఈ మేరకు గురువారం జియమ్మవలస మండలం, తురకనాయుడువలస గ్రామంలో 192 గొర్రెలుకు, 205 మేకలకు నట్టలనివారణ మందులను త్రాగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పోతల నాగమణి హాజరై పశువులకు నట్టల నివారణ మందును వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పశు వులకు నట్టల నివారణ మందులు వేస్తే మరణాలను అరికట్టవచ్చని అన్నారు. అలాగే పశువుల్లో పాల దిగుబడిన అధికంగా పొందవచ్చని అన్నారు. జీవాల్లో అధిక బరువును పెంచి అధిక లాభాలను ఆశించవచ్చని తెలిపారు. అంతేకాకుండా జీవాల్లో ఆరోగ్యంగా బలంగా వ్యాధిని తట్టుకునే విధంగా ఉంచొచ్చని అన్నారు. పెంపొందించన అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మరడ సింహాచలం, గొర్రెల, మేకల పెంపకందారులు సంఘం ప్రెసిడెంట్ గుంటుబోయన సింహాచలం, పశు సంవర్ధక సహాయకులు ఆర్నిపల్లి శ్రీధర్ పాల్గొన్నారు.




## కౌలు రైతు కార్డులపై సమీక్ష సమావేశం నిర్వహించిన తహసీల్దార్



**సీతానగరం జూన్ 26 మేజర్ న్యూస్:** మండలంలో కౌలు రైతు కార్డులపై మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారులు . గ్రామ వ్యవసాయ సహాయకులకు తహసీల్దార్ ప్రసన్న కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారి లాగిన్ లో గత ఏడాది కౌలు కార్డులు లాకింగ్ పీరియడ్ పూర్తి అయిన వాటిని తిరిగి వెంటనే త్వరితగతిన నమోదు చేయాలి అని . అలాగే ఇప్పటి వరకు 285 కౌలు కార్డులు జారీ చేశారు అని .జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ ఆదేశాలు మేరకు వెంటనే గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి పూర్తి స్థాయిలో కౌలు కార్డులు జారీ చేయాలి అని అలాగే సొంత భూమి కలిగిన వేరొకరి భూమి కౌలుకు చేసిన వారికి కూడా కౌలు కార్డులు జారీ చేయడం జరుగుతుంది అని . కౌలు కార్డులు తీసుకున్న రైతులు రుణ సహాయం కొరకు మండల వ్యవసాయ అధికారి వారికి సంప్రదిస్తే సదరు బ్యాంకు వారితో సంప్రదించి కౌలు రుణాలను కూడా అందిస్తామని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారులు . గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## వెలుగు ఏపీఎంగా శ్రీరాములు బాధ్యతలు స్వీకరణ



**పాచిపెంట, జూన్ 26, మేజర్ న్యూస్:** పాచిపెంట మండల వెలుగు మహిళ సమాఖ్య ఏపీఎంగా రెడ్డి శ్రీరాములు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వెలుగు ఏపీఎం గా రెడ్డి శ్రీరాములు గతంలో సీతానగరం మండలంలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా పాచిపెంట మండల వెలుగు కార్యాలయం ఏపీఎంగా బదిలీ పై రావడం జరిగింది. ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్థానిక ఎంపీడీవో బి వి జె పాత్రో ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం రెడ్డి శ్రీరాములు విలేకరులతో మాట్లాడుతూ మండల మహిళా సమైక్య సంఘాలను బలోపేతం చేసి మహిళల ను ఆర్థిక అభివృద్ధిలో అభివృద్ధి చెందేటట్లు తమ వంతు కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం ఏపీఎం రెడ్డి శ్రీరాములు సీసీలు పడాల రామకృష్ణ, భాస్కరరావు, రామకృష్ణ, ప్రసాద్ రావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## కార్మికుల హక్కులకు భంగం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 26 (మేజర్ న్యూస్):** కార్మికుల హక్కులకు భంగం కలిగించే లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వై. మన్మధరావు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న జీప్ జాతర కార్యక్రమం గురువారం ఉదయం కురుపాం చేరుకుంది. ఈ సందర్భంగా రావడ జంక్షన్ వద్ద కార్మికులు, కర్షకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, 8 గంటల పని దినాన్ని 12 గంటలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేస్తూ, స్కీం వర్కర్లు కనీస వేతనాలు 26 చేస్తు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ అసంఘటిత కార్మికుల సమగ్ర శాసన చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం 9వ తేదీన దేశవ్యాప్త పత్రిక సమ్మెను అన్ని వర్గాల కార్మికులు కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు డి. రమణరావు, ఉపాధ్యక్షులు వి. ఇందిరా, సిఐటియు నాయకులు జి. జ్యోతి, అంగన్వాడి యూనియన్ నాయకులు జె. సరోజ అంగన్వాడి వర్కర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 26 (మేజర్ న్యూస్):** ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గురువారం కలిసి నియోజకవర్గంలో పలు సమస్యలను వివరించారు. ఈమేరకు నియోజకవర్గంలో ప్రధానంగా ఏనుగులు సమస్యను పరిష్కరించాలని, కురుపాంలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. ముఖ్యంగా గిరిజనులకు సంబంధించి జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ జీవోను తీసుకువచ్చేలా కృషి చెయ్యాలని విన్నవించారు. అలాగే తోటపల్లి, గుమ్మిడిగెడ్డ, ఒట్టిగెడ్డ, జంఝావతి ప్రాజెక్టు మరియు నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**పాలకొండ, జూన్ 26, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మాదక ధ్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వేమూరి హరగోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థు లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది . యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉం టూ మంచి విద్యార్థిగా ఉండాలని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకో వద్దు అని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు తెలియజేశారు. యువత మాదకద్రవ్యా లకు దూరంగా ఉండి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మన రాష్ట్రాన్ని మలుచుకోవాలని కోరారు. మీ మీ గ్రామాలలో మాదకద్రవ్యాలు వాడకం గురించి వాటి వలన చేకూరే అనర్ధాలు గురించి గ్రామాల్లో చైతన్య పరచాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి అప్పారావు, వ్యాయామ అధ్యాపకులు నాగభూషణరావు, ఇంగ్లీష్ అధ్యా పకులు విజయ్ కుమార్ నాయుడు, విజయరాజ్, రవిశంకర్ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## 20 మంది అంగన్వాడీ విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు



**పాలకొండ, జూన్ 26, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని 6వ వార్డు ఇందిరానగర్ కాలనీలో చదువుకుంటున్న 20 మంది అంగన్వాడీ విద్యార్థులకు అరకు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు పల్లా కొండల రావు ఆహారం తినే ప్లేట్లు, గ్లాసులు ఉచితంగా అందించారు. అంగన్వాడీ సిబ్బంది కొండబాబు వద్దకు వచ్చి పిల్లలకు ఈ విధంగా స్పాన్సర్ చెయ్యమని కోరగా తక్షణమే వారు ఎంచుకున్న సామాగ్రిని కొనుగోలు చేసి అందించారు. కేక్, స్వీట్స్ తెప్పించి పిల్లలకు పంచిపెట్టారు. రుచికరమైన భోజనం అందించి పౌష్టికాహారాలోపం లేకుండా పిల్లలను చక్కగా చూసుకోవాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో ఆడపా బాబ్జి వున్నారు.

## పాలకొండ తహసీల్దార్‌గా రాదాకృష్ణ మూర్తి



**పాలకొండ, జూన్ 26, మేజర్ న్యూస్:** తహసీల్దార్‌గా రాధాకృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. స్వీకరణ ముందుగా కోటదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారి కి పూజలు చేశారు ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ పూజలు చేయించారు. అనంతరం పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకం గా కలిశారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 26 (మేజర్ న్యూస్):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పలువురు మండలాధికారులు అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి గుమ్మలక్ష్మీపురం ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన మానవహారంలో పాల్గొని మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజంలో మంచివారుగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అన్నారు. మంచి యువతగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఆకాంక్షించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మన రాష్ట్రాన్ని మలుచుకోవాలని కోరారు. అలాగే మీ మీ గ్రామాలలో మాదకద్రవ్యాలు వాడకం గురించి వివరిస్తూ, వాటి వలన చేకూరే అనర్థాలు గురించి గ్రామాల్లో చైతన్య పరచాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమ రావు, తాసిల్దార్ శేఖరం, ఎల్విన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఎంఈఓ చంద్రశేఖర్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రామయ్య, పాడు కళాశాలల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను తరలించ వద్దంటూ నిరసన



**పాలకొండ, జూన్ 26, మేజర్ న్యూస్:** మండలం లో బెజ్జి గ్రామంలో ఉన్న యూపీ స్కూల్ పక్క గ్రామం తలవరం లో ఉన్న యూపీ స్కూలుకు తరలించడంతో తల్లిదండ్రులు గ్రామ పెద్దలతో సహా స్కూల్ ముందు నిరసనకు దిగారు.. ఎట్టి పరిస్థితుల్లో బెజ్జి స్కూల్ ను తలవరం స్కూల్ లోకి మెర్జి చేయొద్దని తమ పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో పక్క గ్రామానికి పంపించేది లేదని తల్లిదండ్రులు పిల్లలతో సహా బైఠాయించారు.. అధికారులు నాయకులు పునరాలోచించి మా స్కూల్లో మా ఊర్లో ఉంచాలని డిమాండ్ చేశారు.

## మాదకద్రవ్యాలుకు బానిసైతే భవిష్యత్తు నాశనం



**పాచిపెంట, జూన్ 26, మేజర్ న్యూస్:** యువత మాదకద్రవ్యాలకు బానిసలు అయితే భవిష్యత్తు నాశనం అవుతుందని ఎంపీడీవో బి వి జె పాత్రో సూచించారు. మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీన జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల నియంత్రణలో పోలీస్ శాఖ చాలా కృషి చేస్తుందని తెలియజేశారు. అక్రమ రవాణా మరియు మాదక ద్రవ్యాల అక్రమ విక్రయాలపై ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి అక్రమార్కులను జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. పాచిపెంట దళితవాడ నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నో డ్రగ్స్ నో టెన్షన్స్ పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గూడెపువలసలో కంపోస్ట్ పిట్స్‌ను పరిశీలించిన ఏపీవో



**బాడంగి, జూన్ 26, మేజర్ న్యూస్:** మండలంలోని గూడెపువలస గ్రామ పంచాయతీలో గురువారం నూతనంగా నిర్మిస్తున్న కంపోస్ట్ పిట్స్ నిర్మాణాలు ను ఏపీవో కె.సాయిరాం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయం మేరకు గ్రామంలోని ప్రతి కంపోస్ట్ పిట్‌కు రెండు పని దినాలు కేటాయిస్తామని, ఒక్కొక్క పిట్‌కు రూ.614/- చొప్పున పారిశ్రామిక వేతనం అందజేస్తామని తెలిపారు ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు కంపోస్ట్ పిట్ ఉపయోగాలపై అవగాహన కల్పించారు. సహజ ఎరువుల ఉత్పత్తికి, మట్టిలో జీవక్రియను మెరుగుపరచడానికీ, పర్యావరణ పరిరక్షణకీ కంపోస్ట్ పిట్స్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు ప్రతి గ్రామ పంచాయతీలోనూ రైతులు స్వయంగా కంపోస్ట్ పిట్స్ నిర్మాణానికి ముందుకు రావాలని ఆయన కోరారు ప్రకృతికి మిత్రమైన వ్యవసాయ విధానాలు అలవర్చుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ రామారావు అన్నారు.

## హార్టికల్చర్ ప్లాంటేషన్లను పరిశీలించిన ఎంపీడీవో



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 26 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలంలో ఉన్న చప్పగూడ, పుట్టగూడ గ్రామాలలో ఉన్న హార్టికల్చర్ ప్లాంటేషన్స్ మరియు జీడి తోటలను ఎంపీడీవో త్రివిక్రమ రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గిరిజన రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఉద్యానవన పంటలకు, జీడి పంటలకు తగిన మేరకు ఎరువులను మందులను పిచికారి చేస్తే మంచి పంటలను ఆశించవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గిరిజన రైతులకు ఆశించిన మేరకు ఉద్యాన పంటలను సరిపడా నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. అలాగే జీడి పంటకు కూడా అవసరమైన నిధులు ఐటిడిఎ నుంచి వస్తాయని అన్నారు. ఈ మేరకు గిరిజన రైతులు వర్షాకాలంలో తగిన మేరకు ఆయా పంటలను వేసుకోవాలని కోరారు.

## మండల కేంద్రానికి చేరుకున్న సిఐటియు జీపు యాత్ర

### ఘనంగా స్వాగతం పలికిన కార్మికులు



**సీతానగరం జూన్ 26 మేజర్ న్యూస్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పార్వతీపురం మన్యంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీపు యాత్ర సీతానగరం మండల కేంద్రానికి చేరుకున్న వెంటనే కార్మికులు సిఐటియు నాయకులు తలకి కుంకం దిద్దుతూ స్వాగతం పలకడం జరిగింది అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు డి రమణరావు ఆధ్వర్యంలో జరిగిన జరిగిన సభలో ముందుగా బస్టాండ్ ఆవరణంలో ర్యాలీగా వెళ్తూ అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ బహిరంగ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, ప్రధాన కార్యదర్శి వై మన్మధరావు , అంగన్వాడి యూనియన్ నాయకులు గంట జ్యోతి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాకాడ ఇందిరా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ రైతు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని కార్పొరేట్లకు అనుకూల విధానాలు కార్మికులకి నష్టం చేసే విధానాలు తీసుకు వస్తున్నాయని విమర్శించారు నాలుగు లేబర్ కోడు రద్దు చేయాలని స్కీం వర్కర్లు కనీస వేతనాలు 26,000 చెల్లించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగం రెగ్యులర్ చేయాలని అసంఘటితరం కార్మికులకు సమగ్ర శాసన చట్టం చేయాలని ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ ఆపాలని ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు 25వ తేదీ పాలకొండలో ప్రారంభమైన జీపు యాత్ర 27వ తేదీ సాలూరులో ముగుస్తుందని నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో భవన కార్మికుల సంఘం జిల్లా నాయకులు ఆర్ రాము. టి రమేష్ . సేనాపతి కృష్ణ. శంకర్రావు. సిఐటియు మండల కార్యదర్శి జి వెంకటరమణ. మధ్యాహ్న భోజనం పథకం జిల్లా నాయకులు శాంతి కుమారి. శ్రామిక సంఘ నాయకురాలు వి రామలక్ష్మి. రైట్ సంఘ నాయకులు బి అప్పారావు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి ఈశ్వరరావు. సిఐటియు జిల్లా నాయకులు రెడ్డి వేణు. అంగన్వార్లు యూనియన్ నాయకులు సుజాత. మేరీ. రామలక్ష్మి తోపాటు ఆశ కార్యకర్తలు . తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



**నెల్లిమర్ల, జూన్ 26, మేజర్ న్యూస్:** రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కోరారు. నెల్లిమర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి సంఘం సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు చెప్పారు. ఆసుపత్రితో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో జాగ్రత్త వహించాలని కమిషనర్ కి సూచించారు. నగరవాసులకు స్వచ్ఛమైన నీరు అందించాలని చెప్పారు. ప్రజారోగ్యం ముఖ్యమని చెప్పారు. ఆగస్టు 15 కల్లా ఆసుపత్రి కొత్తభవన నిర్మాణం అన్ని అంగులతో తయారవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రోజూ పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డిసిఎస్ గీతా భవాని, కమిషనర్ తారక్ నాథ్, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, సభ్యులు మజ్జి రాంబాబు, దుర్గాశి శేఖర్, జనసేన జిల్లా నాయకులు లోకం ప్రసాద్, మండల కోఆర్డినేటర్ కరిమజ్జి గోవిందరావు, పతివాడ అచ్చింనాయుడు, గదల అచ్చింనాయుడు, రవ్వా నాని, అప్పికొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో జీవితాలను

# నాశనం చేసుకోవద్దు

### సివిల్ జడ్జి విజయ్ చందర్




**కొత్తవలస, జూన్ 26, మేజర్ న్యూస్:** మత్తు పదార్థాలు సేవించడంతో బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని కొత్తవలస సివిల్ కోర్ట్ జడ్జ్ విజయ్ చందర్ అన్నారు ఈ మేరకు ఆయన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగము మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తవలస మండల కేంద్రంలో గురువారం సివిల్ జడ్జ్ కోర్టు నుండి స్థానిక జంక్షన్ వరకు న్యాయవాదులు అధ్యాపకులు , విద్యార్థులతో కలిసి జడ్జ్ విజయ్ చందర్ నేతృత్వంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, వంటి ప్రమాదకర మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబ జీవితం, సమాజం తీవ్రంగా ప్రభావితమవుతుందన్న సందేశాన్ని ప్రజలకుఅందించారు,సందర్భంగా విద్యార్థులు. న్యాయవాదులు అధ్యాపకులతో కలిసి మెయిన్ రోడ్ పై మానవహారం చేశారు ,"మత్తు పదార్థాలు వ్యక్తిత్వాన్ని కోల్పోవడమే కాకుండా, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తాయి. యువత భవిష్యత్తు పతనమవుతుంది. గంజాయి, ఇతర నశపూరిత పదార్థాల వినియోగాన్ని సమాజం నుండి పూర్తిగా తొలగించాలంటే ప్రతి ఒక్కరినీ చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డిఎల్ దేవి న్యాయవాదులు. అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బేబీనాయనను కలిసిన బొబ్బిలి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్



**బొబ్బిలి, జూన్ 26, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా బొబ్బిలి పురపాలక సంఘం ఇంజనీరింగ్ కార్మికులు యావన్మంది విధులను బహిష్కరిస్తూ సమ్మెలో పాల్గొన్నారు. ఇంజనీరింగ్ సెక్షన్లో ఉన్న వాటర్ సప్లై కార్మికులకు అదనంగా మూడు రోజులు (22-06-2025 నుండి 25-06-2025 వరకు) మినహాయింపు ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన) కి తెలియజేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సమ్మె చేపట్టినా కూడా బొబ్బిలి పురపాలక సంఘం కార్మికులు యావన్మంది సమ్మెకు వెళ్లకుండా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. నేటికి 45 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె జరుగుతున్న నేపథ్యంలో, యూనియన్ పిలుపు మేరకు తాము కూడా విధులను బహిష్కరిస్తూ సమ్మెలో పాల్గొంటామని, ఇంజనీరింగ్ సెక్షన్లో ఉన్న వాటర్ సప్లై కార్మికులు కూడా సమ్మెలోకి వస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు యావన్మంది పాల్గొన్నారు.

## జగన్నాథపురం గ్రామంలో ప్రైవేటు వ్యక్తులతో చెత్త తొలగింపు: సర్పంచ్ పద్మ



**బొబ్బిలి, జూన్ 26, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలంలోని జగన్నాథపురం గ్రామపంచాయతీలో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద నిర్మించిన చెత్తకుండుల్లో చెత్త పేరుకుపోయిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో చెత్త తొలగింపు కోసం కార్మికులకు జీతాలు చెల్లించే స్తోమత లేక, ప్రైవేట్ వ్యక్తుల సహాయంతో చెత్తను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినట్టు గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు స్టేట్ ఫైనాన్స్ ఫండ్స్ విడుదల చేయాలి," అని కోరారు. అలాగే కూటమి ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాజు



**విజయనగరం టౌన్, జూన్ 26, మేజర్ న్యూస్:** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎం.ఎస్.ఎన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఒంగోలులో జరిగిన 36వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర కార్యవర్గ ఎంపిక జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియలో విజయనగరం జిల్లాకు చెందిన ఎం.ఎస్.ఎన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజుకు ఐజేయు,ఏ పి యు డబ్ల్యు జే రాష్ట్ర నాయకులు, విజయనగరం జిల్లా ప్రతినిధులు పి.ఎస్. ఎస్. వి. ప్రసాద్, జరజాపు శేషగిరిరావు, వెంకటేశ్వర మహాపాత్రో,ఎన్. సన్యాసిరావు లతోపాటు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు కేజే శర్మ, కార్యదర్శి సముద్రాల నాగరాజు అభినందనలు తెలిపారు.

## మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేద్దాం






**బొబ్బిలి, జూన్ 26, మేజర్ న్యూస్:** మాదక ద్రవ్య రహిత సమాజమే లక్ష్యంగా ప్రతివారు సంఘటితంగా కృషిచేయాలని ఎక్సైజ్ సి ఐ శ్యాం కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా డ్రగ్ వద్దు జీవితమే ముద్దు నినాదంతో పట్టణం లో కళాశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతర కళాభారతి ఆడిటోరియం మాదక ద్రవ్యాలు వినియోగం తీవ్రపరిణామాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రోటరీ మరియు కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు సర్వనాశనం అవుతాయన్నారు. మాదకద్రవ్యాల ను వినియోగించిన, సరఫరా చేసిన తీవ్రమైన శిక్షలు లకు గురౌతారన్నారు. సమాజంలో గౌరవాన్ని కోల్పోతారన్నారు, చదువుకొనే దశలో మత్తుపదార్థాలకు, మాదకద్రవ్యాల కు అలవాటు పడితే శారీరక,మానసిక అనారోగ్యాలతో పాటు కుటుంభం సామాజికంగా, ఆర్థికంగా చిద్రం అవుతుందన్నారు. మాదకద్రవ్య రహిత యువతే దేశాభివృద్ధి కీ ఆధారం అని అన్నారు. యువత తెలివి తేటలు, బలం ,శక్తి, ధైర్యం దేశం కోసం వినియోగించాలని కోరారు. ట్రాఫిక్ ఎస్ ఐ జ్ఞాన ప్రసాద్ మాట్లాడుతూ గంజాయి, కొకైన్, తదితర మాదకద్రవ్యాల కలిగివున్న, సరఫరాచేసిన, సేవించిన చట్టం తీసుకొనే శిక్షలు, ఇప్పటివరకు బొబ్బిలి సర్కిల్లో లో తీసుకొన్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఉప తహసీల్దార్ సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్ న్యాయ సలహాదారు ప్రసన్న కుమార్, బాలల సంరక్షణాది కారి వెంకట రావు, ఎక్సైజ్ రామ్ దేవ్ సిబ్బంది సన్యాసి రావు కిషోర్,ఆదిత్య, తిరుపతమ్మ, భారతి, దాసు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి



**బాడంగి, జూన్ 26, మేజర్ న్యూస్:** మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఏపీవో కె. సాయిరాం ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో బాడంగిలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారితో ఏపీ ఓ మాట్లాడుతూ , అర్హత కలిగిన రైతులందరి వద్ద పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలనీ, ఈనేపథ్యంలో 16 రకాల పండ్ల మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో కంపోస్టు పిట్స్ అవసరం ఉన్న కుటుంబాలను గుర్తించి, తగిన మద్దతు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటికే శాంక్షన్ పొందిన పంట సంజీవులు నిర్మాణాలను పూర్తిగా పూర్తి చేయాలని, ఏ ఒక్క పని కూడా మధ్యలో ఆగిపోకుండా చూడాలని ఎఫ్ఏఎస్‌లకు సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్లు తమ తమ క్లస్టర్ పరిధిలోని గ్రామ పంచాయతీల బాధ్యతను తీసుకుని సమర్థవంతంగా నిర్వహించాలి అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యత గల పనులు ( పంట సంజీవులు , కంపోస్టు పిట్స్, తోటల సాగు ), సోక్ పిట్స్ మొదలైన అంశాలపై ఎఫ్ఏఎస్‌ల లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పనుల పురోగతికి పాటుపడాలి అని స్పష్టం చేశారు.

## శరవేగంగా కొనసాగుతున్న పిరిడి రామమందిర పునర్నిర్మాణ పనులు



**బాడంగి, జూన్ 26, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలోని పోల వీధిలో ఉన్న పురాతన రామమందిరాన్ని తొలగించి, నూతనంగా నిర్మించేందుకు చేపట్టిన పునర్నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ మందిరానికి 2025 మే 9న భూమిపూజ నిర్వహించబడింది. అప్పటి నుంచి నిరవధికంగా పనులు కొనసాగుతున్నాయి. ఈ దేవాలయ నిర్మాణం రాఘవేంద్ర ఆసుపత్రి వ్యవస్థాపకులు డా. పోల అజయ్ గారు తమ సౌజన్యంతో చేపట్టగా, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు పోల శశిభూషణ్ రావు, మరడ రామారావు, పోల చిన్నమునాయుడు, పోల కృష్ణ, చౌదరి తవిటినాయుడు, దువ్వన వెంకటరమణ తదితరులు, గ్రామస్తుల సహకారంతో కలిసి సేవలందిస్తున్నారు.ప్రముఖ సివిల్ ఇంజినీర్ పోల మహేశ్వరరావు గారి పర్యవేక్షణలో సాంకేతికంగా, నాణ్యతతో పనులు జరుగుతున్నాయని కమిటీ తెలిపింది. రానున్న శ్రీరామనవమి సందర్భంగా దేవాలయ నిర్మాణాన్ని పూర్తిచేసేలా లక్ష్యంగా పెట్టుకుని, నిర్మాణం నిరంతరంగా సాగుతోంది. ఈ శ్రద్ధతో, సమగ్రంగా కొనసాగుతున్న ఆలయ నిర్మాణాన్ని గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన స్కూల్ కమిటీ సభ్యులు



**కొత్తవలస జూన్ 26 మేజర్ న్యూస్:** మండలంలోని అర్దన్నపాలెం సమీపంలో గల ఆదర్శ పాఠశాలలో నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన జి ప్రసన్నలక్ష్మిని స్కూల్ కమిటీ చైర్మన్ మల్ల రాము. వైస్ చైర్మన్ లంక గౌరీ మరియు కమిటీ సభ్యులతో ఆదర్శ పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో పనిచేసిన ప్రిన్సిపల్ కు ఏ విధంగా సహాయ సహకారాలు అందించాము అదేవిధంగా మీకు కూడా సహాయ సహకారాలు అందిస్తామని స్కూలు అభివృద్ధికి తోడ్పడుతామని చైర్మన్ మల్ల రాము తెలిపారు. ఆదర్శ పాఠశాలను మరింత అభివృద్ధి పరిచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. వీరితో పాటుగా పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు..

## 29న మధ్యతరగతి మందహాసం పుస్తకావిష్కరణ



**విజయనగరం టౌన్, జూన్ 26, మేజర్ న్యూస్:** అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత బెహరా వెంకట సుబ్బారావు రాసిన మధ్యతరగతి మందహాసం పుస్తకాన్ని ఈ నెల 29వ తేదీ ఉదయం 10గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆవిష్కరిస్తారని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ డిప్యూటీ డైరక్టర్ బెహరా సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. ఈ రోజు ఆహ్వానప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ పుస్తకంలో 73 కథలు, రెండు నవలలు కలసి ఉన్నాయని, సాహితీ ప్రేమికులు అందరూ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి రత్నాల బాలకృష్ణ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో కుటుంబాల విచ్ఛిన్నం




**పూసపాటిరేగ, జూన్ 26, మేజర్ న్యూస్:** మాదకద్రవ్యాల నియంత్రణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గత తెదేపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం విచ్చలవిడిగా సాగాయని ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఘాటుగా విమర్శించారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా నియంత్రణపై పూసపాటిరేగ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ప్రధాన రహదారి మీదగా జాతీయ రహదారి కూడలి వద్ద వరకు విద్యాసంస్థల విద్యార్థులు, వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం వైఫల్యం వలనే రాష్ట్రంలో మత్తు పదార్థాలు విచ్చలవిడిగా పెరిగిపోయి చాలా కుటుంబాలు విచ్ఛిన్నానికి గురయ్యా అంటూ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో యువత ఆశించిన స్థాయికి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాల్సి ఉండగా మాదకద్రవ్యాల ప్రభావానికి లోనై జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారంటూ అసహనాన్ని వ్యక్తం చేశారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు పోలీస్ శాఖ తో పాటు ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు అమోఘం అంటూ ఈ సందర్భంగా ఆయా శాఖలను అభినందించారు. డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలతో పాటు పట్టుబడిన వారిపై ఛార్జ్ సీట్లు కూడా నమోదు చేయడం పట్ల ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీఐ రామకృష్ణ అభినందించారు. ఇదే స్ఫూర్తితో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి డ్రగ్స్ నియంత్రణ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగ మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, సీఐ రామకృష్ణ, పూసపాటిరేగ, డెంకాడ ఎస్సైలు దుర్గాప్రసాద్, సన్యాసినాయుడు, ఆర్ ఐ మాధురి, జనసేన నాయకులు శ్రీనివాసరావు, జమరాజు, గౌతమ్ రెడ్డి, ఈశ్వర రావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భాంలో మాదకద్రవ్యాలు నియంత్రణపై ర్యాలీ.!




**మెరకముడిదాం జూన్ 26 మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మెరకముడిదాం మండలం బుదరాయవలస పోలీస్ స్టేషన్ పరిధిలో గల గర్భాం గ్రామంలో గురువారం భారీ ర్యాలీ ని బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె. లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు యువత, రెవిన్యూ సంబంధిత అధికారులు , స్థానిక నాయకులు మరియు అంగన్వాడి సిబ్బంది మహిళా పోలీసులతో పాటు గర్భాం గ్రామ ప్రజలు పాల్గొని అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీలో డ్రగ్స్ కి వ్యతిరేకంగా నినాదాలు చేసారు .గ్రామస్తులు, యువత ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ ఎస్సై లోకేష్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుదరాయవలస ఎస్సై జె .లోకేష్ కుమార్ మరియు వారి సిబ్బంది, మాజీ ఎంపీపీ తాడ్డి. సన్యాసినాయుడు, రెవెన్యూ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది తో పాటు భారీగా యువత విద్యార్థులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**నెల్లిమర్ల, జూన్ 26, మేజర్ న్యూస్:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తహశీల్దార్ శ్రీకాంత్, ఎస్ఐ బి గణేష్ కోరారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా మిమ్స్ వద్ద విద్యార్థులతో గురువారం భారీ మానవహారం, ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవిస్తే విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనమవుతోందని చెప్పారు. గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, వంటి ప్రమాదకర మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబ జీవితం సర్వనాశనమవుతోందన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధపెట్టి బంగారు భవిష్యత్తుకు బాటలు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, అధ్యాపకులు, ఎఓ సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## వాడాడలో పీఎం జన్ మన్ గ్రామసభ



**బాడంగి, జూన్ 26, మేజర్ న్యూస్:** మండలంలోని వాడాడ గ్రామంలోని ఎస్టీ కాలనీలో గురువారం ఈఓపి అండ్ ఆర్డిఓ పి దేవకుమార్ ఆద్వర్యంలో ప్రధానమంత్రి ధర్తి ఆబ్ జన జాతీయ గ్రామ ఉత్కర్షా అభియాన్ కార్యక్రమమును నిర్వహించారు ఈ సమావేశంలో ఎస్టి కాలనీకి చెందిన పలువురు కుటుంబ సభ్యులు రెండు డ్రైనేజీలు ఒక సీసీ రోడ్డు కమ్యూనిటీ హాల్ను ఏర్పాటు చేయాలని కోరారు మరి కొంతమంది ఆధార్ నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు ఆధార్ రేషన్ కార్డులు మంజూరకు వెంటనే ఆ సమస్య పరిష్కారం కు సూచించారు పలు సమస్యలను రికార్డ్ చేసుకుని త్వరగా వీటి పరిష్కారానికి ప్రభుత్వం నుంచి అనుమతి ద్వారా వీలైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వెలుగు ఏపిఎం రత్నకుమార్ రేజేరు సెక్టార్ సూపర్వైజర్ ఏ. శ్రీదేవి, వివిధ డిపార్ట్మెంట్స్ కి చెందిన అధికారులు గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నాగూరు పశువైద్యాధికారిగా డాక్టర్ స్రవంతి



**గరుగుబిల్లి, జూన్ 26, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాగూరు పశు సంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ అలజంగి స్రవంతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. రామభద్రపురం మండలం కొట్టక్కి పశు సంవర్ధక శాఖ అధికారిగా పని చేస్తున్న డాక్టర్ స్రవంతిని మండల పరిధిలోని నాగూరు పశుసంవర్ధక శాఖ అధికారిగా ఉన్నతాధికారులు నియమించారు. ఈసందర్భంగా నాగూరు పశు సంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ నాగూరు పశు సంవర్ధక శాఖ కార్యాలయము పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక ప్రత్యేక వైద్య శిబి రాలను ఏర్పాటు చేసి పశువులకు వైద్య సేవలు అందించడం జరుగు తుందన్నారు. అదే విధంగా ప్రస్తుత సీజన్ లో పశువులకు జబ్బవాపు వ్యాధి రాకుండా ఉండేలా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి టీకా లను వేయడం జరుగుతుందని డాక్టర్ స్రవంతి వెల్లడించారు.

## పూసపాటిరేగ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా శంకర్ రావు అందించిన సేవలు అమోఘం



**పూసపాటిరేగ, జూన్ 26, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలకు గత ఐదేళ్ల కాలంలో ప్రధానోపాధ్యాయులుగా శంకరరావు అందించిన సేవలు అన్యర్వచనీయమని పలు ఉపాధ్యాయులు ప్రశంసలను వ్యక్తం చేశారు. పూసపాటిరేగ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి రెల్లివలస జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా బదిలీ అయిన శంకర్ రావు తో పాటు మరో 24 మంది ఉపాధ్యాయులకు బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లడంతో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులందరికీ పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే సౌభాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో సహచరు ఉపాధ్యాయులు ఘనంగా గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు శంకర్రావు ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక పోస్పాడు రాగా జడ్పి ఉన్నత పాఠశాలలో కనీస సౌకర్యాలు ఉండేవి కావని అటువంటి పాఠశాలను మెరుగైన సదుపాయాలు కల్పించడంలో శంకర్రావు అందించిన కృషి అమోఘం అన్నారు. పాఠశాలలో పనిచేసిన అన్నాలు శంకరరావు పాఠశాల అభివృద్ధి తో పాటు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేశారని, ఆ కృషి ఫలితమే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కూడా ఘనంగా పెరిగిన విషయాన్ని సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయుడు శంకర్రావు కృషి ఫలితమే ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన 10వ తరగతి ఫలితాలు కూడా సాధించిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేస్తూనే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని పలువురు ఉపాధ్యాయుల ఆకాంక్షించారు.

## పెద్దూరులో పారిశుధ్యం మెరుగుకు చర్యలు



**గరుగుబిల్లి, జూన్ 26, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దూరు గ్రామపంచాయతీలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారం. ఈమేరకు గ్రామంలోని ఆయా వీధులలోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని గ్రామ గ్రామపంచాయతీ సర్పంచ్ మత్స నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు లు తెలిపారు. ఈమేరకు గ్రామం లోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం ట్రాక్టర్లతో గ్రామ శివారు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొ న్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నా మన్నారు. పూడికలు తొలగించిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ఫినాయిల్ వేయించ నున్నామని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావులు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో మంచినీటి బోరు బావులు, రక్షిత మంచినీటి పథకాల సమీపంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని కాలువలోకి మళ్లించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా పలు చోట్ల వున్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని తెలిపారు.

## ధ్రువపత్రాలు పంపిణీ




**విజయనగరం టౌన్, జూన్ 26, మేజర్ న్యూస్:** కంప్యూటర్ శిక్షణ ప్రతి విద్యార్థికి ఎంతో అవసరం అని, నేడు సాంకేతికంగా వస్తున్న మార్పులకు అనుకూలంగా విద్యార్థులు శిక్షణ పొందాలని డిమ్స్ కంప్యూటర్స్ అధినేత కె. ఎస్.బి.కే.రాజు(డిమ్స్ రాజు) అన్నారు. గురువారం డిమ్స్ కంప్యూటర్స్ ఇన్స్టిట్యూట్ లో శిక్షణ పూర్తి చేసిన 25 మంది విద్యార్థులకు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా కంప్యూటర్ రంగంలో అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామని, ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడినట్లు తెలిపారు.ఆగస్టు లో 32 సంవత్సరాలు పూర్తి చేసుకుని 33 సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భ%శ%గా ఈ నెల రోజులు ఏ కోర్సులో అయిన కొత్తగా విద్యార్థులు చేరినట్లయితే 32 శాతం ఫీజు రాయితీ ఇస్తున్నట్టుగా తెలిపారు. ఈ సదా అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. రాబోయే ఒకటి రెండు సంవత్సరంలలో సాఫ్ట్వేర్ పెద్ద కంపెనీలు విశాఖపట్నంకు వస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా కొత్త కోర్సులను నేర్చుకుని ఉద్యోగ అవకాశాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**గరుగుబిల్లి, జూన్ 26,మేజర్ న్యూస్:** నషా ముక్త్ భారత్ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సంద ర్భంగా మండల కేంద్రంలో అధికారు లు పెద్ద ఎత్తున ర్యాలీ మానవహారం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భం గా మండల కేంద్రంలోని ఆయా వీధులలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నియంత్రణపై ర్యాలీ నిర్వహించడంతో పాటు బస్టాండ్ ఆవరణలో మానవహారం కార్యక్ర మంను నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు.అదే విధముగా చెడు వ్యసనాలకు అలవాటు పడి చక్కని భవిష్యత్తు నాశనం చేసుకో వద్దని ఈసందర్భంగా ఎంపీడీవో పైడితల్లి, తహసిల్దార్ పి బాలలు తెలియజేశారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మన రాష్ట్రాన్ని మలుచు కోవాలని కోరారు. మీ మీ గ్రామాలలో మాదకద్రవ్యాలు వాడకం గురించి వాటి వలన చేకూరే అనర్థాలు గురించి గ్రామాల్లో చైతన్య పరచాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండ ల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవో నాలి అర్జునరావు, ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి గొట్టాపు సుగుణకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, ఎంపీడీవో కార్యాలయం టైపిస్టు బెంకిలి శ్రీనువాసరావు, వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు,తోయక చంద్రమోహన్, వడిశాపు లక్ష్మణ రావు, మరియుదాసు, అంగన్వాడి సిబ్బంది చింతాడ గౌరమ్మ, ఎం సావిత్రి, పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, పెద్దింటి మీనాక్షి, చింతల పద్మావతి, వెలుగు సిబ్బంది కొప్పర రమేష్ ,ఉడమల శాంతికుమారి, వెలుగు వివోఏలు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు బానిసైతే భవిష్యత్తు నాశనం






**సీతానగరం, జూన్ 26, మేజర్ న్యూస్:** యువత మాదకద్రవ్యాలుకు బానిసైతే భవిష్యత్తు నాశనం చేసుకోకూడదని పలువురు మండలాధికారులు పిలుపునిచ్చారు. గురువారం నాడు సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి. సీతానగరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ధ్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద భారీ మానవహారం.ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మండల అధికారులు మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజంలో మంచివారుగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అన్నారు. మంచి యువతగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఆకాంక్షించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మన రాష్ట్రాన్ని మలుచుకోవాలని కోరారు. అలాగే మీ మీ గ్రామాలలో మాదకద్రవ్యాలు వాడకం గురించి వివరిస్తూ, వాటి వలన చేకూరే అనర్థాలు గురించి గ్రామాల్లో చైతన్య పరచాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్. ఏవో అవినాష్. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇల్లా ప్రసన్నలక్ష్మి. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాల్నాయుడు. ఏఎస్ఐ లంక శ్రీనివాసు . పోలీస్ . ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, జూన్ 26, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమంలు, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితరపూజ కార్యక్ర మాలు జరిగాయి. అదే విధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమంలు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా ఈహెూమములు చేయించు కోవడంవల్ల ఈతి బాధలు తొల గడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈహెూమంలు కార్య క్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్షవస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. పూజా కార్యక్రమాల్లో పారాది, పాలకొండ, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద%శ%ను అందజేయడం జరిగిందని తెలిపారు.

## సీఐటియు ఆధ్వర్యంలో జీపు జాతా



**గరుగుబిల్లి, జూన్ 26, మేజర్ న్యూస్:** వచ్చే నెల 9వ తేదీన దేశ వ్యాప్త కార్మిక, కర్షక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం జీపు జాతా గరుగుబిల్లి మండలం చేరుకున్న నేపథ్యంలో ఉల్లిభద్ర జంక్షన్ కు చేరుకుంది. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి.వి.రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి రమణారావు, వై మన్మధరావు, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి జి జ్యోతి, శ్రామిక మహిళా నాయకులు వి ఇందిర తదితరులు మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక వర్గానికి, రైతాంగానికి తీవ్ర నష్టం చేసే అనేక చట్టాలు తీసుకొస్తున్నారని అందులో భాగంగా 46 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెస్తున్నారన్నారు.ఇవి దేశంలో అమలు జరిగితే ప్రజాస్వామ్య యుతంగా ప్రజలు తమ యొక్క సమస్యలపై పోరాడే హక్కు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ధరల పెరుగుతున్న నేపథ్యంలో జీతభత్యాలు చాలక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రిటైర్ అయిన కార్మికులకు కనీసం గ్రాడ్యుటీ చెల్లించే పరిస్థితి లేదని చివరి జీతం పెన్షన్ గా పొందే హక్కు కూడా లేకుండా చేశారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ సమస్యలపై పోరాడకుండా ఎలా ఉండగలరని ప్రశ్నించారు. ఇంకోవైపు రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక కష్టపడే రైతులు వ్యవసాయానికి దూరంగా పోతున్నారని ఇదే జరిగితే కనీస తిండి గింజలు కూడా ప్రజలకు దేశంలో అందుబాటులో లేకుండా పోతాయని అన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు కర్షకులు ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని అందులో భాగంగానే ప్రజలు తమ నిరసన పాలకులకు తెలియజేసేందుకు జూలై 9న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని ప్రజలకు వివరించారు. ఈ సమ్మె ద్వారా ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు గౌరమ్మ, సావిత్రి ,పద్మావతి, కృష్ణవేణి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు గంగాభవాని,పద్మ, గ్రీన్ అంబాసిడర్ల సంఘం నాయకులు రాము, కళాసి యూనియన్ నాయకులు ఏ రామకృష్ణ,రైతు సంఘం నాయకులు కరణం రవీంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆర్ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ గజపతి రాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జూన్ 26: మేజర్ న్యూస్:** తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్ర మంత్రి మరియు సింహాచలం దేవస్థానం అనువంశ ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కి బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు గురువారం అశోక్ బంగ్లాలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం, బంగ్లా ఆవరణలో జిల్లా నాయకులను పలకరించారు. పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు మరియు బేబీనాయన అభిమానులు వారితో ఫోటోలు తీసుకున్నారు

## ప్రజాదర్బార్ లో అర్జీలు తీసుకున్న నాగార్జున



**చీపురుపల్లి జూన్ 26 మేజర్ న్యూస్:** టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున హాజరై బాధితులనుంచి వినతులు స్వీకరించారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో తనతో పాటు బాధితులు నుండి ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు వినతులు స్వీకరించారని నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలు నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలును విన్నవించుకున్నారని, ఎక్కువ భూ సమస్యలపై వినతులు వచ్చినట్టు తెలిపారు. రాష్ట్ర స్థాయి ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరించడం మంచి అనుభవమని నాగార్జున అభిప్రాయపడ్డారు. ప్రజా దర్బార్ లో వచ్చిన వినతులను ఆయా జిల్లాలు అధికారులకు పంపించి, సమస్యలు పరిష్కారం చెయ్యాలిని సూచించినట్టు పార్టీ కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

## పతాంజలి భూముల్లో పెద్ద ప్రాజెక్ట్ నిర్మించబోతున్నాం : బాబా రాందేవ్



**కొత్తవలస జూన్ 26 మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నరావుపల్లి గ్రామ సమీపంలో ప్రభుత్వం కేటాయించిన 172 ఎకరాల్లో ఆరోగ్యానికి, ఆహారానికి సంబంధించిన భారీ ప్రాజెక్టు నిర్మించబోతున్నట్లు పతాంజలి సంస్థ వ్యవస్థాపకులు స్వామి బాబా రాందేవ్ గురువారం తెలిపారు. పతాంజలి కి కేటాయించిన భూములను అతను వ్యాపార భాగస్వామి బాలకృష్ణ రాందేవ్ తో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా రాందేవ్ బాబా మాట్లాడుతూ చంద్రబాబు మంచి నాయకుడిని ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తాడని తెలిపారు. పరిశ్రమ సీఈవో సురేంద్ర కుమార్ శర్మ , చిన్న రావుపల్లి సర్పంచ్ బూశాల దేవుడు, మాజీ సర్పంచ్ బొబ్బిలి రమణ, కాటకాపల్లి మాజీ ఎంపీటీసీ రెడ్డి పైడమనాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై హేమంత్ కుమార్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**రామభద్రపురం, జూన్ 26 ( మేజర్ న్యూస్):** మత్తు పదార్థాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని ఎస్ఐ వెలమల ప్రసాద్ కోరారు. మండల కేంద్రంలో గురువారం మత్తు పదార్థాల నిరోధక దినం సందర్భంగా పోలీసు స్టేషన్ నుంచి కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువత ఇటీవల కాలంలో మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. దీనివలన ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని. కావున ఈ మత్తు పదార్థ్యాలకు చాలా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే మత్తు పదార్థాలు రవాణా చేసినవారిపై కఠినమైన చట్టాలు ఉన్నాయని, జీవితం పూర్తిగా నాశనం అవుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖ. అంగన్వాడీ, ఆశావర్కర్లు, విద్యార్థులు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతరేగ ఆరికతోట సెంటర్లలో ర్యాలీ నిర్వహించారు సూపర్వైజర్ రత్నకుమారి ర్యాలీలో పాల్గొన్నారు ఏఎస్ఐ అప్పారావు, కానిస్టేబుల్ నాగార్జున, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ బారిన పడకుండా యువతను కాపాడుకుందాం



**సీతానగరం/పార్వతీపురం జూన్ 26 మేజర్ న్యూస్ :** ప్రపంచంలో ఎక్కువమంది యువత గల దేశం, భారతదేశం అని అలాంటి యువత డ్రగ్స్ బారిన పడి చెడిపోతున్నారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆవేదన వెలిబుచ్చారు. డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దురదృష్టవశాత్తు వైసిపి పరిపాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా విపరీతంగా పెరిగిపోయిందని పేర్కొన్నారు. చెట్లు నాటమంటే గంజాయిచెట్లు నాటారని, వ్యాపారాలు చేయమంటే గంజాయితో వ్యాపారం చేసి యువతను చెడు వ్యసనాలకు బానిసలు చేశారని మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక వ్యవస్థను రూపొందించి అమలు చేస్తున్నారని వివరించారు ప్రధాన నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ వారికి మంచి ఉపాధి కల్పించి సమాజంలో మంచి పౌరులుగా ఎందుకు చర్యలు చేపట్టారని వెల్లడించారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలు నడవడికను గుర్తించి చెడు వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలు అయితే కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైపోతుందని పేర్కొన్నారు డ్రగ్స్ నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీస్ అధికారులు, విద్యార్థులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**చీపురుపల్లి జూన్ 26 మేజర్ న్యూస్:** మత్తు పానీయాలు, పదార్థాలను అలవాటు చేసుకుని ఉన్నత భవిష్యత్తు కలిగిన యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని వక్తలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలో పోలీస్, రెవెన్యూ, ఐసీడీఎస్, ఆరోగ్యశాఖ, ఎక్సైజ్ విభాగం, అగ్నిమాపక శాఖల తో పాటు కూటమి నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఆంజనేయపురం నుండి స్థానిక మూడు రోడ్ల కూడలి వరకు నిర్వహించి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను నిరోధించడంతోపాటు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలంటూ స్థానిక మూడు రోడ్ల కూడలిలో మానవహారం చేసి ప్రతిజ్ఞ చేశారు. గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలు అమ్మకాలు జరిపిన, కొనుగోలు చేసిన చట్టరీత్యా దోషులుగా పరిగణించబడి జైలు పాలు కాకూడదని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శంకర్రావు, ఎక్సైజ్ సీఐ సిహెచ్ చక్రవర్తి, ఎస్సై ఎల్ దామోదర్ రావు, గిరీశం, టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, జనసేన నాయకుడు విసనగిరి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, రౌతు నారాయణరావు, పైల బలరాం, కోట్ల మోతలాల్ నాయుడు, కోట్ల కృష్ణ, చీపురుపల్లి, గరివిడి పోలీస్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లంకెలపాలెం ప్రమాదంలో గాయపడిన
# కొత్తకోట యువకుడు మృతి




**రావికమతం, జూన్ 26, మేజర్‌న్యూస్:** లంకెలపాలెం వద్ద సోమవారం చోటుచేసుకున్న లారీ బీభత్సం ప్రమాదంలో గాయపడిన కొత్తకోట గ్రామానికి చెందిన యువకుడు గురువారం మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. కొత్తకోటకు చెందిన సాలాపు రామ్ కుమార్ నర్సీపట్నం బ్రాంచ్ శ్రీ రామ్ ఫైనాన్స్ లో పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా విశాఖ వెళ్లి తిరిగి వస్తూ లంకెలపాలెం వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మరణించారు. కాలు నుజ్జునుజు కావడంతో పాటు కిడ్నీలు పనిచేయకపోవడంతో మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. రామ్ కుమార్ సంపాదనపైన తండ్రి సముద్రాలు, తల్లి లలిత, భార్య ఉన్నిషా, సోదరి లక్ష్మి లు ఆధారపడి జీవిస్తున్నారు. ఊహించని ప్రమాదంలో రామ్ కుమార్ మరణించడంతో ఈ కుటుంబానికి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

## నూతన తహసీల్దార్ అంబేద్కర్ బాధ్యతలు స్వీకరణ



**రావికమతం, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండల నూతన తహసీల్దార్ ఎస్ వి అంబేద్కర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పరవాడ మండలం నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సేవలు అన్ని వర్గాల వారికి నిర్దేశించిన సమయంలో అందెందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా రైతులు సమస్యలను సత్వరంగా పరిష్కరిస్తా నని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ బి వెంకట రమణ మాకవరపాలెం మండలానికి బదిలీ అయిన విషయం తెలిసిందే.

## వెదురు పెంపకానికి రైతులను గుర్తించాలి



**రావికమతం, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో వెదురు పెంపకానికి 200 మంది రైతులకు గుర్తించాలని బెంగళూరుకు చెందిన ఇండస్ట్రి యల్ ఆఫ్ బ్యాంబుస్ సంస్థ ప్రతినిధి కుసుమ కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు త్రిపుర రకానికి చెందిన వెదురు మొక్కలను రైతులకు ఉచితంగా అందజేస్తామ న్నారు. ఈ మొక్కలు నాటడానికి ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. ఒక రైతు వెదురును పెంచేందుకు కనీసం 37 సీట్లు భూమి ఉండాలన్నారు. నాటిన నాలుగు ఏళ్ల తరువాత ఎదిగిన వెదురును తమ సంస్థ కొనుగోలు చేస్తుందని వివరించారు. ఒకసారి నాటితే 100 సంవత్సరాలు వరకు వెదురు ను రైతులు అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఈశ్వరరావు, సీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం



**పాయకరావుపేట, జూన్ 26, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ కె.లలిత విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు వివరించారు. అనంతరం విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భవాని,అంగన్వాడి కార్యకర్తలు కే నూకరత్నం,కే ఎన్ ఎస్ కుమారి,సిహెచ్ రాణి,జి సత్యవతి,ఎం నూక రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీపై వరి విత్తనాలు పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండలంలోని ముసిడిపల్లి గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది, కూటమి నాయకులు ఆధ్వర్యంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాలుతో రాయితీపై వరి విత్తనాలు గురువారం పంపిణీ చేశారు. ముసిడిపల్లి రైతు భరోసా కేంద్రంలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో వరిసాగు చేసే రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్నమన్నారు. వరి సాగు లో రైతులకు సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సోమి రెడ్డి గోవింద, రాయవరపు సాంబమూర్తి, బొడ్డు చిన వెంకటరావు, కేఎం పాలెం మాజీ సర్పంచ్ గంధం జగన్, ఎంపీటీసీ బొడ్డు అప్పారావు, గ్రామ రైతులు, అర్టికల్చర్ అసిస్టెంట్ ఎస్. సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలోనూ కొనసాగిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం




**రావికమతం, జూన్ 26, మేజర్‌న్యూస్:** ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా వర్షం కురుస్తున్నప్పటికీ గ్రామాలను శుభ్రం చేయాలని మండల పరిషత్ సూపర్డెంట్ స్వామి సూచించారు. ఆయన గురువారం రావికమతం, గుమ్మలపాడు, చిన పాచిల గ్రామాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో అంటు రోగాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని ఉన్నతాధికారులు అదేశాలు జారీ చేశారన్నారు. వీటిని అమలు చేయడం మన బాధ్యత అని చెప్పారు. గ్రామాలలో అన్ని ప్రాంతాలు విధిగా శుభ్రం చేయాలని , డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని బురద ప్రాంతాల్లో బ్లీచింగ్ జల్లాలని సూచించారు . ఈ పనులను ప్రతిరోజు నిర్వహించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చినపాచీల ఉపసర్పంచ్ కోమటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్య నియంత్రణ సదస్సు



**నర్సీపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు మాదక ద్రవ్యలు పై వ్యతిరేక సదస్సు ను ఐ సి డి ఎస్. పి ఓ రమణ ఆధ్వర్యంలో జరిగింది. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్విని యోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం తురకబడి హై స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ రమణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు వచ్చే నష్టాలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యా యులు, సూపర్ వైజర్ కె రామలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ పాలుగున్నారు.

## 1080 జీవాలకు నట్టల నివారణ మందులు




**దేవరాపల్లి, జూన్ 26, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలంలో 1080 జీవాలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని పశు వైద్యాధికారిణి జి. గాయత్రీ దేవి తెలిపారు. గురువారం నుండి జూలై 10 వరకు మండలంలోని ప్రతి గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గురువారం దేవరాపల్లిలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పట్టడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వి. ఏ సురేష్, ఏ హెచ్ ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విలువైన జీవితమే ముద్దు డ్రగ్స్ వద్దు
### ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్



**అచ్చుతాపురం, జూన్ 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి డిగ్రీ కళాశాలలోఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. కూటమి పాలనలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కు పాదంగంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చాం. వైసీపీ హయాంలో మారుమూల ప్రాంతాల్లోని బడ్డీకొట్లలో సైతం గంజాయి, డ్రగ్స్ దొరికేవి పొరపాటున మళ్లీ వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే.. గంజాయి పండించే వారికి ఇన్పుట్ సబ్సిడీ, రైతు భరోసా ఇచ్చేవారు. గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నాం విలువైన జీవితమే ముద్దు, డ్రగ్స్ వద్దు బ్రో ఈ కార్యక్రమంలో పరవాడ డిఎస్పి స్వరూప ఎస్సైలు సీఐలు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు. కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# నూతన పుస్తకం ఆవిష్కరణ




**టెక్కలి, జూన్ 26, మేజర్‌న్యూస్:** ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపక బృందం,డాక్టర్ కె వేణుగోపాల్ అసోసియేట్ ఆర్ అండ్ డి. డాక్టర్ జి సతీష్ కుమార్ డీన్ ఐ ఐ సి.డి డాక్టర్ డి శ్రీరాములు డీన్ ఆర్ అండ్ డి. ది మోడర్న్ గైడ్ టు ఎంట్రీ పేన్యూర్షిప్ స్టార్టప్స్ అండ్ ఐ పి ఆర్. అనే రచించిన పుస్తకాన్ని . కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు.ఈ పుస్తకం విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం వ్యాపారాభివృద్ధి కు ఎంతగానో ఉపయోగపడుతుందని, డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ పుస్తక ఆవిష్కరణకు డైరెక్టర్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్ శ్రీనివాసరావ్ పాల్గొన్నారు. ఈ పుస్తక రచనకు కృషి చేసిన అధ్యాపక బృందానికి కళాశాల బోధన బోధనేతర సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఐటీ నుంచి ముని రామకృష్ణకు పీహెచ్‌డీ



**ఎచ్చెర్ల, జూన్ 26, మేజర్‌న్యూస్:** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ), శ్రీకాకుళం పరిపాలనా అధికారి ముని రామకృష్ణ ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) తిరుపతి నుండి డాక్టరేట్ పట్టా (పీహెచ్‌డీ) అందుకున్నారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో నెట్‌వర్క్ ఎకనామిక్స్ – భాగస్వామ్య ఆధారిత సామాజిక అభ్యాస మార్కెట్లలో ధరల విధానాలు అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. ఈ పరిశోధనను డాక్టర్ కె.పి. నవీన్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. ముని రామకృష్ణ బీటెక్‌ను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, ఎంఫిల్ని ఐఐటీ ఖడగ్‌పూర్‌లో పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన ఆర్‌జీయూకేటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, పరిపాలనా అధికారిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్‌జీయూకేటీ రిజిస్ట్రార్ డాక్టర్ సంద్ర అమరేంద్ర కుమార్, డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.డి.జి. బాలాజీ, అకడెమిక్ డీన్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, డీన్ వెల్ఫేర్ రవి, మోహన్ కృష్ణ చౌదరి, డిప్యూటీ ఏఓ డాక్టర్ గణేష్ మళ్ళ, ఇతర అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ముని రామకృష్ణకు అభినందనలు తెలియజేశారు.

# దివ్యాంగులకు, వృద్ధులకు రేషన్ పంపిణీ

**నందిగాం, జూన్ 26, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు వృద్ధులకు,రేషన్ బియ్యం ఐదు రోజులు ముందు గానే లబ్ధిదారులు ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరుగుతు ందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. గురు వారం



మండలంలోని లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహరరావుకు పాటు,గ్రామ ప్రజలు,మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే గొండు శంకర్




**శ్రీకాకుళం, జూన్ 26, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు కల్పించడంలో రోటరీ క్లబ్ శ్రీకాకుళం అందిస్తున్న చేయూత అభినందనీయమని ఆయన అన్నారు. సింగుపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ శ్రీకాకాకుళం బృందం, విద్యార్థులకు సుమారు ఆరు లక్షల రూపాయల విలువైన పరుపులను అందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గొండు శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితకు 225 పరుపులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రోటరీ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షుడు ముని శ్రీనివాస్ బృందం విద్యార్థుల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చడం ద్వారా గొప్ప ఉదారతను చాటుకుందని ప్రశంసించారు. రోటరీ క్లబ్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే తపనతో పని చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, బాగా చదువుకొని, అది చేరేవరకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష పీవో శశి భూషణ్, రోటరీ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షుడు ముని శ్రీనివాస్, సెక్రటరీ దూసి సంతోష్, కోశాధికారి సూర్య పసగాడ, సభ్యులు మంత్రి వెంకటస్వామి, ఇతర రోటరీ బృందం, సింగుపురం సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు, ఉప సర్పంచ్ కుంచాల ఆదినారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ పిజిసెట్‌లో కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిల హవా



**శ్రీకాకుళం, జూన్ 26, మేజర్‌న్యూస్:** నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు బుధవారం విడుదల చేసిన ఏపీ పిజిసెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఎలక్ట్రానిక్స్ విభాగంలో యామిని సంపతిరావు 5 వ ర్యాంక్, కంప్యూటర్ సైన్స్ విభాగంలో రోజా శ్రీ మరువాడ 10 వ ర్యాంక్ సాధించారు, కంప్యూటర్ సైన్స్ విభాగంలో వరుసగా 38,53,143 ర్యాంకులు మరియు ఎలక్ట్రానిక్స్ విభాగం లో 64,91 వ ర్యాంక్ ,స్టాటిస్టిక్స్ విభాగంలో 104 వ ర్యాంకులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి,ప్రిన్సిపాల్ కె శివ శంకర్ తెలియజేచారు, శివ శంకర్ మాట్లాడుతూ కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినిలు ఐ సెట్ లలోనే కాకుండా పిజిసెట్,ఎడ్ సెట్ ఫలితాలలో కూడా ఉత్తమ ప్రతిభ చూపించారన్నారు, దీనికి కారణం తమ కళాశాలలో విద్యార్థి చేరిన మొదటి రోజునుండి సెట్స్ పై అవగాహన తెచ్చి దానికి కావలసిన శిక్షణ ఇవ్వడమే అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు మంచి క్యాంపస్ కొలువులు కూడా సాధించారన్నారు,కళాశాలలో ర్యాంకులను సాధించిన విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యకమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె వేణు,ఉపాద్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు,ర్యాంకులను సాధించిన విద్యార్థినిలను కళాశాల చైర్మన్ డా ఎన్ శేషారెడ్డి,సెక్రటరీ డా సుగుణా రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ డా బి ఇ వి ఎల్ నాయుడు అబినందించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# మాదక ద్రవ్యాలతో జీవితాలు ఛిద్రం




**టెక్కలి, జూన్ 26, మేజర్‌న్యూస్:** విద్యార్థులు మాదక ద్రవ్యాలుకు బానిసలైతే జీవితాలు ఛిద్రమవు తాయని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి బి. నిర్మల తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పట్టణం లోని బన్నువాడ వద్ద ఉన్న విశ్వజ్యోతి డిగ్రీ కళాశాలలో విద్యార్థు లతో ఆమె అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసలై అనారో గ్యానికి గురవుతున్నారని, భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, సరదాగా మొదలయ్యే ఈ అలవాటు చివరకి బానిసగా మార్చుతుందని, డ్రగ్స్ కోసం నేరాలు చేసేందుకు కూడా భాది తులు వెనుకాడరన్నారు. యువత సన్మార్గాన్ని అలవర్చుకోవాలని, పోటీ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, కళాశాలకు, తల్లిదండ్రులుకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పినకాన అజయ్కుమార్, టెక్కలి టౌన్ ఎస్.ఐ. కె.రాము, విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పినకాన జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు, వృద్ధులకు రేషన్ పంపిణీ



**మెలియాపుట్టి, జూన్ 26, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు వృద్ధులకు,రేషన్ బియ్యం ఐదు రోజులు ముందుగానే లబ్ధిదారులు ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని జనసేన నాయకులు చింతల ప్రశాంత్ అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలంలోని రటీని గ్రామంలో లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహరరావుకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు జనసేన నాయకులు ప్రశాంత్ తో పాటు,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# టీడీపీ రూరల్ నూతన కార్యవర్గం సిద్ధం

## – శాసనసభ్యులు గొండు శంకర్




**శ్రీకాకుళం, జూన్ 26, మేజర్‌న్యూస్:** నూతనంగా ఎన్నికైన టీడీపీ రూరల్ అధ్యక్ష బృందానికి శుభాకాంక్షలని, ప్రజాసేవకే మనజీవితం అంకితమని, చిత్తశుద్ధితో మనమంతా బాధ్యతవహించాలని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. స్థానిక ఎనభై అడుగుల కూడలిలో గల టీడీపీ పార్టీ కార్యాలయంలో అబ్జర్వర్ చింతలపూడి రామకృష్ణ, శాసనసభ్యులు గొండు. శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రూరల్ మండల అధ్యక్షులుగా కల్లేపల్లి గ్రామానికి చెందిన ముకళ్ళ.శ్రీనివాసరావు, సిలగాంసింగ్ వలసకు చెందిన కంచు దశరథరావు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారన్నారు. ఈ సందర్భంగా గొండు. శంకర్ మాట్లాడుతూ మనమీద నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధ్యతను అందించారని, అదే నమ్మకంతో ప్రజాసేవ చేస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంకులో ఆధార్ సెంటర్ ప్రారంభం



**వి మాడుగుల, జూన్ 26, మేజర్‌న్యూస్:** ఇండియన్ బ్యాంకులో ఆధార్ సెంటర్ గత ఆరు నెలల నుండి టెక్నికల్ ఇష్యూస్ కారణంగా ఆగడం జరిగింది మరలా బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు చేతుల మీదగా మళ్లీ ప్రారంభించారు ఈ సెంటర్ 27 6 2025 నుండి తిరిగి ఓపెనింగ్ అవుతుంది మాడుగుల మండలం పరిసర ప్రాంత ఉన్న వారి యొక్క ఆధార్ సేవలను వినియోగించుకుంటారని బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆధార్ సెంటర్ ఇన్చార్జ్ జెర్రిపోతుల రాజు ఆధార్ అప్డేట్ ఆపరేటర్ పడాల వంశీ బ్యాంకు లో ఉన్న సిబ్బంది పాల్గొన్నారు

## ఆడారి కిషోర్ కుమార్‌కు పి హెచ్ డీ ప్రధానం




**సబ్బవరం, జూన్ 26, మేజర్‌సూర్య:** సమైక్యాంధ్ర ఉద్యమ జేఏసీ చైర్మన్, విద్యార్థి నాయకులు ఆడారి కిషోర్ కుమార్ కు ఆంధ్ర విశ్వవిద్యాలయం " ఉమన్ ఎంపవర్మెంట్ త్రు కాన్స్టిట్యూషనల్ అండ్ అదర్ లాస్ ఎ సోషియో లీగల్ స్టడీ ఇన్ స్పెషల్ రెఫరెన్స్ టు అనకాపల్లి డిస్ట్రిక్ట్ " అనే అంశం పైన చేసిన పరిశోధనకు గాను పి హెచ్ డీ ని ప్రధానం చేసింది. దామోదరం సంజీవయ్య నేషనల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రకాష్ రావు మార్గదర్శనంలో కిషోర్ కుమార్ చేసిన ఈ పి హెచ్ డీ డిగ్రీని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సులర్ ఆచార్య రాజశేఖర్ అందించారు. కార్యక్రమంలో ఆచార్య సీతామాణిక్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లా కాలేజీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొని పీహెచ్డీ చేసిన కిషోర్ కుమార్ ని అభినందించారు. ఆడారి కిషోర్ కుమార్ సామాన్య మధ్యతరగతి కుటుంబంలో ఆడారి వరహా సత్య నాగభూషణరావు మహాలక్ష్మమ్మ దంపతులకు అనకాపల్లి లోజన్మించారు. చిన్నతనం నుంచి సేవా కార్యక్రమాల వైపు ఆసక్తి పెంచుకున్న కిశోర్ కుమార్ వాటిలో పాల్గొంటూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. అనకాపల్లి ఏ ఎం ఏ ఎల్ కళాశాల స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఆ తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికయి ఆయా విద్యాసంస్థలకు విశేషమైన సేవలను అందించారు . తదుపరి జరిగిన సమైక్యాంధ్ర ఉద్యమం ఉద్యమ నాయకుడిగా కిషోర్ కుమార్ కు చక్కని గుర్తింపుని తీసుకొని వచ్చింది. సమైక్యాంధ్ర గురించి ఆయన చేసిన పోరాటం సామాజిక రాజకీయ నేతలను మేధావులను ఆశ్చర్యపరచడమే కాక వారి ప్రశంసలకు కారణమైంది. దీనితో పాటు వివిధ సేవా కార్యక్రమాలను కిషోర్ కుమార్ నిర్వహించారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఆయన ఫ్యాప్టో నిర్వహించిన జాతా లో పాల్గొనడమే కాకుండా విశాఖ నగరానికి వైద్య అవసరాల కోసం వచ్చే ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయుల కోసం ఉచిత వసతి, అత్యవసరమైన రక్తాన్ని బ్లడ్ బ్యాంకుల ద్వారా అందించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని 400 రోజులు పాటు నిర్విరామంగా నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లా ప్రశంసలను పొందారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించారు. గతంలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆయన పోటీ చేశారు. కర్షక దేవోభవ అనే కార్యక్రమాన్ని చేపట్టి 50 రోజులపాటు రైతులకు వివిధ అవగాహన సదస్సులను నిర్వహించారు. ప్రస్తుతం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజమే దేశ శ్రేయస్సు

### : ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



**సబ్బవరం, జూన్ 26, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో గురువారం ప్రతిభ స్కూల్ నందు జరిగిన నాసా ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.దేశంలో యువత మాదకద్రవ్యాలకు లోనై తమ జీవితాలను అర్థాంతరంగాముగించుకోవటమే కాక ఇతరులను కూడా హింసలుపెట్టేపరిస్థితికి దిగజారిపోతున్నారు అని అన్నారు.దీని కారణంగా దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు,దీన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు అన్ని రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాల్లో మాదక ద్రవ్య రహిత సమాజ శ్రేయస్ అనే కార్యక్రమాలను చేపట్టడంజరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టిన అనంతరం ర్యాలీగా సబ్బవరం మూడు రోడ్ల కూడలికి చేరి మానవహారం కావించారు .ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ డి అనిత, ఏ ఆర్ డిఎస్పి నాగేశ్వరరావు, ఎంపీపీ బోకం సూర్య కుమారి, ,సర్పంచ్ దెడ్డం ప్రసాద రావు, ఎంపీడీవో పద్మజ, పరవాడ ఎంపీడీవో పి రమేష్ నాయుడు, తాహశిల్దార్ చిన్నికృష్ణ, పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బి ఏ రావు (అడ్వకేట్),మండలంలో గల సర్పంచులు ఎంపీటీసీలు నియోజకవర్గ అన్ని శాఖల అధికారులు , విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నట్టల నివారణ ద్వారానే మూగజీవాల ఆరోగ్యం



**కశింకోట, జూన్ 26, మేజర్‌న్యూస్:** గొర్రెలు మేకలకు నటల నివారణ ద్వారానే ఆరోగ్యంగా ఉంటాయని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి. రామ్మోహన్రావు తెలిపారు. కశింకోట మండలంలోని జమ్మాదులపాలెం గ్రామంలో గొఱ్ఱెలు, మేకలకు నట్టల నివారణా కార్యక్రమాన్ని గురువారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.రామ్మోహన్ రావు ,అనకాపల్లి ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి. సౌజన్య ప్రారంభించారు.ఈ కార్యక్రమం వచ్చేనెల 10వ తారీఖు వరకు ఉంటుందని పేర్కొన్నారు.నట్టల నివారణ చేయడం ద్వారా జీవాలు ఆరోగ్యంగా చురుకుగా ఉంటాయని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంద తెలిపారు. జీవాల్లో మాంసం,ఉన్ని దిగుబడి నాణ్యత పెరుగుతుందని, పిల్లల్లో మరణాల సంఖ్య తగ్గుతుందని తెలిపారు.పొట్టేలు సగటున 2 కేజీల అధిక బరువు పెరిగి 10 శాతం ఎక్కువ లాభాన్ని పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒకే ప్రదేశంలో మేపకుండా పచ్చిక బయలు తరచుగా నాలుగైదు రోజులకు ఒకసారి మార్చుతుండడం జీవాలను తేమగల ప్రాంతాల్లో మేపకుండా ఉంచడం వల్ల నట్టల్ని నివారించవచ్చు అని తెలిపారు.వాతావరణ పరిస్థితులు,మేత వనరులు, జీవుల ఉధృతి మొదలగు అంశాలను దృష్టిలో పెట్టుకొని సంవత్సరంలో మూడు నుండి నాలుగు సార్లు నివారణ మందులను త్రాగించాలన్నారు. వర్షాకాలం ముందు వర్షాకాలం తర్వాత డివార్మింగ్ చేయాలన్నారు. పేడ పరీక్ష ఫలితాలు అనుగుణంగా నట్టల నివారణ కార్యక్రమాన్ని చేపట్టాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరక రాజ్యలక్ష్మి శేషు, ఎంపీటీసీ గూడెపు రాజు, ఒమ్మి శ్రీనివాస్, మురళి రమణ, కశింకోట పశు వైద్యాధికారిణి డా.సిహెచ్.చైతన్య మణి, పశు సంవర్ధక శాఖ సిబ్బంది గోపాలమిత్ర రైతులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు వైద్య పరీక్షలు



**కశింకోట, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండలంలోని నర్సింగపల్లి గ్రామంలో మూగజీవాలకు నర్సింగపల్లి పశువైద్య అధికారిని ఆల్ఫా జార్జ్ ఆధ్వర్యంలో మేకలకు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువులు మేకలు ఆరోగ్యంగా ఉండాలంటే నటల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా భారీ ర్యాలీ






**నర్సీపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవం నర్సీపట్నంలో భారీగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి. అనకాపల్లి ఎస్పీ తుహీన్ సిన్హా ఇచ్చిన ఆదేశాల మేరకు నర్సీపట్నంలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవంను నిర్వహిస్తున్నామని నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. నర్సీపట్నం అబిద్ సెంటర్లో సమావేశం ఏర్పాటు చేసి అందరి చేత డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ఆబిద్ సెంటర్ నుండి శ్రీ కన్య కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించి శ్రీ కన్య సెంటర్లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి కు వ్యతిరేకంగా గట్టి చర్యలు చేపడుతుందని అందులో భాగంగా . తాటిపత్రి .డౌనూరు. భీమవరం కోనాం. నర్సీపట్నం ప్రాంతాలలో పర్మినెంట్ చెక్ పోస్టులు 5 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2025 వ సంవత్సరంలో అనకాపల్లి జిల్లాలో 74 గంజాయి కేసులు లో 237 మందిని అరెస్టు చేశామని 4903 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్నామని 5.39 గంజాయి లిక్విడ్ ను 59 వాహనాలను 67 మంది గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న వ్యక్తులను అరెస్టు చేశామని డిఎస్పి తెలిపారు. నర్సీపట్నంలో డ్రోన్ కెమెరాల ద్వారా .డాగ్స్ బన్నీ రీటా సహాయంతో గంజాయి అరికట్టడంలో చాకచక్యంగా వ్యవహరించి గంజాయి నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. గంజాయిలో పలు కేసుల్లో ప్రధాన నిందితులు గా ఉన్న ఇద్దరు వ్యక్తుల నుండి ఆస్తులను అటాచ్ చేశామని 97.66,727 రూపాయలు 20.5.5 ఎకరాల భూమిని అటాచ్ చేసామని వీరిపై పిడి యాక్ట్ ఇతర కేసులు నమోదు చేశామని తెలిపారు. సంకల్పం కార్యక్రమం ద్వారా కాలేజీలు స్కూల్స్ గ్రామాల్లో సైబర్ క్రైమ్ వలన జరిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తున్నామని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసలు అయిన 2580 మంది ట్రీట్మెంట్ అనకాపల్లిలో డ్రగ్స్ ఎడిక్షన్ సెంటర్లో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎవరైనా సరే డ్రగ్స్ కు బానిసలు కావద్దని డ్రగ్స్ కు బానిసలు అయితే జీవితం నాశనం అవుతుందని డ్రగ్స్ రవాణా చేసిన అమ్మిన కొనుగోలు చేసిన చట్టరీత్యా నేరమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ వి వి రమణ. ఎమ్మార్వో ఎల్ రామారావు. కమీ ఇస్తున్నారు సురేంద్ర. సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎల్ రేవతమ్మ. గోవిందరావు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్. జడ్పిటిసి సుకల రమణమ్మ. జనసేన సూర్యచంద్ర. ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ సుధాశారద, అంగన్వాడి, మెప్మా, హెల్త్, రెవిన్యూ, పోలీస్, ఎక్సైజ్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు భారీ గా ర్యాలీలో పాల్గొన్నారు.

## నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, జూన్ 26, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. గురువారం పోలాకి మండలం మబగాం గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న వేళ వివిధ వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నాయని వాటిని నివారించేందుకే ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు ధర్మాన అమ్మన్నాయుడు, నాయకులు కాయ రవి, మెండ రమేష్ పశువైద్యాధికారులు డాక్టర్ పద్మప్రియ డాక్టర్ మల్లేశ్వరరావు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి



**రణస్థలం, జూన్ 26, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మాదక ద్రవ్య నివారణ దినోత్సవం సందర్భంగా మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకి అవగాహన కల్పించడానికి విద్యార్థులు పోలీస్ శాఖ విద్యాశాఖ ఆధ్వర్యంలో రామ్ తీర్థాలు కూడలి నుంచి తాసిల్దార్ కార్యాలయం వారికి హైవేపై ఆర్థికద్రవ్యాలు పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిఆర్ పురం ఎస్ఐ చిరంజీవి, ఎంఈఓ త్రినాధ రావు, విద్యార్థులు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు మేకలకు పొట్ట పురుగుల మందు పంపిణీ



**మెలియాపుట్టి, జూన్ 26, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్క యాదవ రైతులు తమ గొర్రెలకు ,మేకలకు పొట్ట పురుగుల నివారణ వాక్సినేషన్ వేయించాలని పశు వైద్యులు సంపతి రావు వెంకటరావు అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలంలోని కరజాడ గ్రామంలో షీప్ అండ్ గోట్ డి వార్మింగ్ ప్రోగ్రాంను పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామములో ఉన్న మేకలకు ,గొర్రెలకు పొట్ట పురుగులు నివారణ వాక్సినేషన్ వేశారు. వర్షాలు కురుస్తున్నందువలన గొర్రెలకు, మేకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ముందస్తుగా పొట్ట పురుగుల నివారణ వాక్సేషన్ సరఫరా చేసిందన్నారు. యాదవ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నెమల పూరి రవి మాస్టర్, టిడిపి నేత హనుమంతు చంద్రశేఖర్, పశు వైద్యులు ఎస్ రాషా, మౌనిక, యాదవ రైతులు పీ. లచ్చయ్య పి భీమారావు ఎన్ గాంధీ పి కృష్ణయ్య అప్పయ్య తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

## పలాస కోర్టు న్యాయమూర్తి మాధురి




**పలాస, జూన్ 26, మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాలను నిర్మూలించాలని పలాస కోర్ట్ న్యాయమూర్తి యు.మాధురి అన్నారు.ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం న్యాయమూర్తి మాధురి,పలాస సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)అధ్యక్షులు,మండల న్యాయ సేవా సంఘం వారు, న్యాయవాదులు రెవెన్యూ సిబ్బంది,వైద్య ఆరోగ్య సిబ్బంది,పలాస డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు.అనంతరం కోర్ట్ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు.న్యాయమూర్తి యు.మాధురి మాట్లాడుతూ ఏ ఔషాదాన్ని అయినా వైద్యుల సలహామేరకు మాత్రమే వాడాలని, అతిగా తీసుకుంటే అది వ్యసనంగా మారి, మానవ దేహానికి హాని చేస్తుంది అని అన్నారు.మత్తు పదార్థాల నిషేధం, మాదకత్రవ్య వినియోగ నివారణ కోసం అవగాహన పెంచుకోవాలన్నారు.సీనియర్ న్యాయవాది బి.కే.ఆర్.పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ను మాదక ద్రవ్య రవాణాకు వినియోగిస్తున్నారని, అపరిచితులను నమ్మరాదని,టీనేజ్ లో ఉండే బాలబాలికలు అప్రమత్తంగా ఉండాలని, విద్య పై మాత్రమే దృష్టి పెట్టాలని కోరారు.తహసిల్దార్ కల్యాణ చక్రవర్తి, మాట్లాడుతూ పేదరికం,తల్లిదండ్రులు లేని పిల్లలు,వీధి బాలలు ఈ మాదక ద్రవ్యాలు వినియోగానికి,రవాణాకు బలి అవుతున్నారని సమాజం లో ప్రతీ ఒక్కరు బాలల విద్య విషయం లో బాధ్యతగా వుండాలని కళాశాలలలో కూడా ఈ డ్రగ్ మాఫియా లేకుండా కళాశాల యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీపీ రమేష్,సీనియర్ న్యాయవాదులు పైల.రాజరత్నం నాయుడు,ఎన్ విశ్వేశ్వరరావు, పిండి వెంకటరావు,జి ప్రభాకర్ రావు,టి శ్యాం కుమార్,పి చిట్టిబాబు,వి.రవి,డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమీక్ష



**నరసన్నపేట, జూన్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమీక్ష సమావేశంను మండల విద్యాధికారి ఉప్పాడ శాంతారావు అధ్యక్షతన నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు, విద్యార్థుల భద్రతపై ప్రధాన దృష్టి సారించాలని ఎంఈఓ సూచించారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగా పాఠశాలలు అనుసరించాల్సిన నిబంధనలు, విద్యా ప్రమాణాలు, విద్యా హక్కు చట్టం అమలు, పాఠశాలకు నూతన విద్యార్థుల ఆన్లైన్ చేర్పులు, ఆన్లైన్ స్టూడెంట్ అటెండెన్స్ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ముఖ్యంగా విద్యార్థుల భద్రతకు సంబంధించిన పాఠశాల బస్సుల పత్రాలు పూర్తిగా సక్రమంగా ఉండాలని, వాటిని ట్రాన్స్‌పోర్ట్ విభాగం ద్వారా పరిశీలించించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

**బస్సులపై ముఖ్యమైన సూచనలు:**డ్రైవర్ల లైసెన్సులు, బస్సు రిజిస్ట్రేషన్ పత్రాలు అప్డేట్ చేయాలి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తప్పనిసరి. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎమర్జెన్సీ నంబర్లు ఉండాలి. బస్సు నడపే వ్యక్తి చిన్నారుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సేవా దృక్పథంతో ముందుకు సాగాలి. పతి యాజమాన్యం విద్యను సేవగా భావించాలని సూచించారు.ఈ సమావేశంలో నరసన్నపేట మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు. వారు తమ సమస్యలు, అభిప్రాయాలు తెలియజేయగా, అధికారులు సహృదయంగా స్పందించారు.

# గ్యాస్ గోడౌను తనిఖీ చేసిన టెక్కలి ఆర్డీవో




**మెలియాపుట్టి, జూన్ 26, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రం లోని స్వరాజ్యలక్ష్మి భారత్ గ్యాస్ గోడౌనును టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి గోడంలో ఉన్న సిలిండర్లను పరిశీలించారు. అధిక ధరలకు విక్రయించిన, సరఫరా ఛార్జీలు వసూలు చేసిన, నిబంధనలకు విరుద్ధంగా విక్రయించిన చర్య లు తప్పవని హెచ్చరించారు. ఆయనతోపాటు తహశీల్దార్ బడే పాపారావు , దుక్క మధుసూదన్ రావు, సీనియర్ అసిస్టెంట్ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రావ్యాల దుర్వినియోగాన్ని అరికట్టెందుకు ముందుకు నడుద్దాం

## మెరైన్ సి.ఐ దుబ్బ రాము పిలుపు



**పలాస, జూన్ 26, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం,అక్కుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భావనపాడు మెరైన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ దుబ్బ రాము నేతృత్వంలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,యువకులు,పెద్దలతో సి ఐ రాము ముఖాముఖి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే విషపదార్థాలని మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనమని, ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదని అన్నారు. ధూమ పానం,మద్యపానం వంటి వ్యసనాలకు ముందుగా ప్రభావితమై తరువాత గంజాయి, నల్లమందు,మార్ఫిన్, హెరాయిన్, చరస్, మారిజువానా,కొకైన్, ఎల్.ఎస్.డి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీటిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు,నేరాలు చేయడానికి వెనుకాడడం లేదని విద్యార్థులు,యువతరం బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తు నాశినం చేసుకుంటున్నారని తెలిపారు.ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు,కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులన్నారు.ఇలాంటి మాదక ద్రావ్యాల వ్యసనపరుల్ని మళ్ళీ మామూలు మనుషుల్ని చేడడం చాల కష్టమైన పని అని అందుకే మాదక ద్రావ్యల దుర్వినియోగన్ని అరికట్టెందుకు అందరం కలసి కట్టుగా నడుము బిగించాలని పిలుపునిచ్చారు.ఆనంతరం గ్రామంలో విద్యార్థులు, యువకులు,పెద్దలు,ఉపాధ్యాయులు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెరైన్ యస్.ఐ లు శ్రీనివాసరావు,మన్మధరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.జనార్దన్, మాజీ యం.పి.పి సూరాడ మోహనరావు,శ్రీ రామా సేవా సంఘం అధ్యక్షులు మోస వరప్రసాద రావు,మత్స్యకార అధ్యక్షులు కాస చలపతి రావు,శ్రీ అభయాంజనేయ కమిటీ అధ్యక్షులు కోనేరు లోకనాధం నాయుడు,కోశాధికారి కాస సోమ శేఖర్,మాజీ ఉప సర్పంచ్ సింగుపల్లి బాలకృష్ణ, సంఘ సభ్యులు కాస ఈశ్వరరావు,సూరాడ లోకనాధం,జామి అనిల్,మద్దు వాసుదేవ్,కాస కుమార్ స్వామి, జోగి.ఢిల్లీరావు, లండ.మురళీ, ఉపాధ్యాయులు,యువకులు,మెరైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగన్నాథ స్వామి రథయాత్ర



**మునగపాక, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో మునగపాక నాగులపల్లి గ్రామాలలో జగన్నాథ స్వామి రథయాత్ర ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు మల్ల ఉమా కాశీ మహేష్, బొడ్డెడ జగ్గారావు, కాండ్రేగుల జగ్గప్పారావు తెలిపారు, తొమ్మిది రోజులు నవరాత్రులు భాగంగా ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలు, సాయంత్రం భజనలు, సంకీర్తనలు, నిర్వహించడానికి ఏర్పాటు చేశారు, ప్రజలు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారని ఉత్సవ కమిటీ చైర్మన్ మల్ల ఉమాకాసి మహేష్ తెలిపారు

## సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేసిన కూటమి నాయకులు



**వి మాడుగుల, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండలంలొ వీర నారాయణ గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీపై వరి విత్తనాలు కూటమి నాయకులు రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లపు కొండ అప్పారావు జనసేన మండల ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు అగ్రికల్చర్ అసిస్టెంట్ రేణుక పందిరి స్వామి కాళ్ళ జగ్గారావు పీ లా జగ్గారావు లింగమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం - ప్రాణ దాతలు అవ్వండి




**భీమునిపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమరావతి సర్కిల్ వారి పిలుపు మేరకు తగరపువలస స్టేట్ అప్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రక్తదాన శిబిరం కి విశేష స్పందన లభించింది. రక్తదాన శిబిరం కి యువతీ యువకులు మహిళలు సైతం 200 మంది హాజరై రక్తదానం చేయడం చేసారు.రక్తదానం చేసే దాతలకు కావలసిన అన్ని సదుపాయాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సమకూర్చి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకున్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అసిస్టెంట్ జోనల్ సెక్రటరీ లలితేష్ స్పందిస్తూ ఒక నిండు ప్రాణాన్ని కాపాడే రక్తదానం కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని,దాతలు అందించే రక్తం వలన హాస్పటల్ లో ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నప్పుడు సకాలంలో రక్తం లభించక ఎంతో మంది మరణించడం జరుగుతుంది అని అలాంటి సమయంలో ఇలాంటి దాతలు అందించే రక్తం ఎంతో ఉపయోగకరం గా ఉండి ఎన్నో ప్రాణాలు ను కాపాడి ఎన్నో కుటుంబాలు లో సంతోషాన్ని తిరిగి తెస్తాయని,అంతేకాక రక్తదానం చెసే వారికి కూడా పాత రక్తం స్థానం నూతన రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యకరంగా ఉంటారని, యువతకు ఒకటే చెబుతున్నా మీకు అవకాశం లభించినప్పుడు రక్తదానం చేసి అనేక ప్రాణాలకు ఊపిరి పోయాలని, గురువారం విశాఖ జిల్లా మెత్తం మీద ఎన్ని అయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ లో ఉన్నాయో అంతటా కలిపి 700 పైగా దాతలు రక్తదాన శిబిరం లో పాల్గోని రక్తదానం చేయడం జరిగింది అని అందరి సంయుక్త కృషితో శిబిరం విజయ వంతం అయిందన్నారు. అనంతరం దాతలకు సర్టిఫికేట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో స్టెట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ చీప్ రీజనల్ సెక్రటరీ రమేష్ నాయుడు – జోనల్ సెక్రటరీ లలితేష్ – చిట్టివలస బ్రాంచ్ సెక్రటరీ బార్గవ్ – సోషల్ సర్వీస్ ఎక్టివిస్ట్ భారతి మరియు చిట్టివలస బ్రాంచ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతులకు వరి విత్తనాలు పంపిణీ



**మునగపాక, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం గురువారం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ భీమిశెట్టి మంగళలక్ష్మి కృష్ణారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ ద్వారా, నాణ్యతతో కూడిన విత్తనాలను పంపిణీ చేసిన ఘనత మన కూటమి ప్రభుత్వందనే అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, కూటమి నాయకులు బివి రమణ, రామజోగి నాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ అధికారిని శ్వేత అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వంటషెడ్ నిర్మాణానికి భక్తులు విరాళాలు



**దేవరాపల్లి, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద వంటషెడ్ నిర్మాణానికి దేవరాపల్లి సెల్ పాయింట్ యూనియన్ సభ్యులు 6000 రూపాయలు నగదును ఆలయ కమిటీ సభ్యులకు గురువారం విరాళాలు అందజేశారు. ప్రతి గురువారం ఆలయం వద్ద గ్రామ పెద్దలు సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు ఆలయ అభివృద్ధికి తమ తోడ్పాటు అందిస్తున్నారు. వంట షెడ్డు లేకపోవడంతో నిర్వహకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## గీతం బిఎస్సీ, ఎమ్మెస్సీ స్పాట్ అడ్మిషన్లు

**విశాఖపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 4 సంవత్సరాల బిఎస్సీ(ఆనర్స్) కోర్సులు, 3సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 2 సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశానికి వివరాల కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను సంప్రదించవచ్చునన్నారు.

# పరవాడ మండలం పెంట సీమ

### భోనంగిలో కారు చవకగా ప్రభుత్వ భూమి అమ్మకాలు

### సహకరిస్తున్న రెవెన్యూ సిబ్బంది





**పరవాడ, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో గల పెంటసీమ భో నంగి లో కారు చౌకగా ప్రభుత్వ భూమిలో వేసిన ప్లాట్లు అమ్మకానికి పెట్టారు. ఇప్పటికే ఇటీవల చాలా మంది భూమిని కొనుగోలు చేసి షె డ్ల నిర్మాణం చేపట్టగా మరికొంత భూమి ఉండిపోయిందని దీనిని కూడా కొనడానికి రావలసిందిగా పలువురును ఆహ్వానిస్తున్నారు .రియల్ ఎస్టేట్ వ్యక్తులు. కళ్ళముందే ప్రభుత్వ భూములు ఆక్రమణలు జరుగుతూ ఉన్న అక్కడ పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు మాత్రం తమకు పట్టనట్లు వ్యవహరించడం వంటివి చేస్తూ ఉండటంతో ప్రభుత్వ భూమి అమ్మకాలు కొనసాగుతున్నాయి. గ్రామంలో విధులు నిర్వహించాల్సిన రెవిన్యూ ఉద్యోగులు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని ఆక్రమణదారులు అమ్మకాలు కొనసాగిస్తున్నారని తెలిసినప్పటికీ మాకు సంబంధం లేదు అనే రీతిన వ్యవహరిస్తున్నారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెంటసీమ బోనంగి సర్వేనెంబర్ 2/5 సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా జరిగిందని రెవెన్యూ అధికారులు గుర్తించారు అయినప్పటికీ చర్యలు మాత్రం శూన్యం. ఇప్పుడు ఆక్రమణ జరిగిన ప్రభుత్వ భూమితో పాటు మరికొంత ప్రైవేటు భూమిని1984 సంవత్సరంలో నాలుగెకరాల 60 సెంట్లు భూమిని పి బోనంగి గ్రామ ప్రజల నుండి కొనుగోలు చేసి పంచాయతీ నుండి అప్రూవల్ తీసుకొని లే అవుట్ వేసి గతంలో అమ్మకాలు చేశారు .అయితే ఇటీవల మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సర్వేలో సుమారు రెండు ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది అని తెలియడంతో అప్రమత్తమై రాత్రికి రాత్రి షెడ్ల నిర్మాణం చేపడుతున్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని ఇప్పటికే పదవులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు కూడా చేశారు వాటిని కూడా అధికారులు పట్టించుకోకపోవడంతో అదే గ్రామంలో ఉన్న మరికొంత ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమించి అమ్మకాలు చేయడానికి గ్రామంలో పలువురు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వముల ఆక్రమణలు తొలగించి భూమిని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాల కోసం ఉపయోగించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వాక్ థాన్




**భీమునిపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్.వి.ఎల్. ఎన్. ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా వాకథాన్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. విష్ణుమూర్తి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదక రహిత ప్రపంచాన్ని సాధించడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్స్, ఎన్సిసి కేర్ టేకర్, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 9 మందికి జరిమానా

**పలాస, జూన్ 26, మేజర్‌న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 9 మందికి గాను ఒక్కొక్కరికి పదివేల రూపాయలు పలాస కోర్టు న్యాయమూర్తి యూ మాధురి జరిమాన విధించారని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై పోలీసులు న్యాయమూర్తి కఠినంగా వ్యవహరిస్తున్నామని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా కేసులను నమోదు చేసి కోర్టుకు తరలించడం జరుగుతుందని న్యాయమూర్తి కూడా పెద్ద మొత్తంలో జరిమానా విధించి మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారని సూర్యనారాయణ తెలిపారు.దీనిని మందుబాబులు గుర్తించి మద్యం సేవించి వాహనాలు నడుప రాదని ఆయన హెచ్చరించారు.

## గ్రామపంచాయతీ నిధులతో సిసి రోడ్డు...



**నరసన్నపేట, జూన్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయంలోని ఆర్ బి కె హెల్త్ సెంటర్ ప్రాంగణంలో సిసి రోడ్డు పనులను సర్పంచ్ బూరల్లి శంకర్ ప్రారంభించారు. గ్రామపంచాయతీ నిధులు రెండు లక్షల 50 వేల రూపాయలు ఈ సి సి రోడ్డు నిర్మాణానికి కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, రఘుపాత్రుని శ్రీధర్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల లేని సమాజం నిర్మాణం కావాలి

### -సి ఐ సత్యనారాయణ...



**ఆమదాలవలస, జూన్ 27, మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాలు లేని సమాజం నిర్మాణం కావాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పొందుకి సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా గురువారం ఆమదాలవలస పట్టణంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల సమాజం భ్రష్టు పడుతుందని అన్నారు. తహసిల్దార్ ఎస్.రాంబాబు మాట్లాడుతూ గంజాయి, లాంటి మత్తు పదార్థాలు కు ప్రజలు దూరంగా ఉండాలని చెప్పారు. మత్తు పదార్థాలు కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని అటువంటి వారు ఎక్కడున్నా గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఏ సమాజం అయితే మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటుందో ఆ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రోణంకి వెంకటరావు, మండల విద్యాశాఖ అధికారులు గెడ్డేపు రాజేంద్రప్రసాద్, టింగరాజ్, పంచాయతీ విస్తరణ అధికారి గోపాలరావు తో పాటు నాయకులు మొదలవలస రమేష్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీత, జనసేన నాయకులు పైడి మురళి, జూనియర్ కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రాజెక్ట్ అధికారి జలుమూరు రవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ మీదుగా వన్ వై జంక్షన్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

### ఉచిత నట్టల నివారణ

## మందులు వినియోగించుకోవాలి

### - మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూన్ 26, మేజర్‌న్యూస్:** మేకలు, గొర్రెలు పెంచే యాదవులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమ, మత్స్యకార శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలో వంశధార కార్యాలయ అవరణలో రాష్ట్ర స్థాయి నట్టల నివారణ మందులు వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసి కార్యక్రమాన్ని లాంచనీయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమం ద్వారా అధాయం వస్తుందని, ప్రభుత్వ ప్రోత్సాహం కూడా ఉంటుందని ఆయన వివరించారు. అలాగే 80 శాతం మంది వ్యవసాయశాఖలో ఉద్యోగులు ఉండగా దాని ద్వారా ప్రభుత్వానికి రూ. 50వేలు ఆదాయం రాగా ఉద్యనవన పంటలు ద్వారా రూ. 1.70వేల కోట్లు ఆదాయం వస్తుందని ఆయన అన్నారు. పామాయిల్, కోకో వంటి పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్నారు. రూ. 103 కోట్లుతో ఇన్సురెన్సు విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో 7 అన్నక్యాంటీలు మంజూరు కాగా కోటబొమ్మాళిలో మరో అన్న కాంటీను మంజూరు అయిందని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా జూల్కె మొదటి వారంలో రైతుల ఖాతాలో మొదటి విడతగా రూ. 7వేలు రైతుల ఖాతాల్లో జమ చేయటం జరుగుతుందన్నారు. ఒంటరి మహిళల పింఛన్లుకు సంబందించిన జాబితాలను ప్రతి పంచాయతీకి పంపించటం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం పథకం ప్రారంభం కానుందని, అలాగే ఆటో రిక్షాలను నడుపుకొనే వారికి ఆర్థిక భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ. 1200కోట్లు మంజూరు అయ్యాయని, మిగిలిన మొత్తం తరువాత ప్రభుత్వం విడుదల చేయనుందన్నారు. నియోజకవర్గం పరిధిలో 54 రహదారులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి , సంబాల శ్రీను, దేవాది సింహాద్రి, పట్ట సింహాచలం, పూజారి శైలజ జిల్లా సంయుక్త సంచాలకులు కంచరాన రాజగోపాల్, టెక్కలి ఉపసంచాలకులు పోతనపల్లి చంద్రశేఖర రావు, గొర్రెలు మరియు మేకల సహకార సంఘ సహాయ సంచాలకులు బమ్మిడి యోగేశ్వరరావు, జిల్లా గొర్రెలు మరియు మేకల సహకార సంఘ అధ్యక్షులు కుజ్జు తాతయ్య, కోటబొమ్మాళి సహాయ సంచాలకులు లోకనాథం, పశు వైద్యులు కిరణ్ కుమార్, ప్రజ్ఞ చైతన్య, రాజ్ కిరణ్ , జనక చక్రవర్తి, పద్మావతి తదితరులు, మరియు మండల పశు సంవర్థక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి కక్ష కనిపిస్తుంది..!



**నరసన్నపేట, జూన్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం కోమర్తి గ్రామంలో ఉంగటి రాజారావు కు చెందిన రేకుల షెడ్డు అక్రమముగా కూల్చిన సంఘటనతో కూటమి నాయకుల కక్ష కనిపిస్తుందని నరసన్నపేట వైసిపి నాయకులు వ్యాఖ్యానించారు.గత 45 ఏళ్లుగా సర్పంచ్ ఉంగటి రాజు అనుభవం లో ఉన్న రేకుల షెడ్ ను అన్యాయంగా, అక్రమంగా కూటమి ప్రభుత్వ నాయకులు అధికారులు నేల కూల్చిన సంఘటనను తీవ్రంగా ఖండించిన నరసన్నపేట నాయకులు గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఉంగటి రాజును పరామర్శించారు. విజయవాడ ఉన్న జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ కు విషయం తెలియపరిచి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ అరంగి మురళి తో పాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి..







**కోటబొమ్మాళి, జూన్ 26, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని, అందుకు యువత భాగస్వామ్యం కావాలని మండల ప్రత్యేక అధికారి ఆర్. గడ్డెమ్మ, స్థానిక తహసీల్దార్ ఆర్. అప్పలరాజులు అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణ నిర్మూళన దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం నుంచి రైతు బజారు వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొని పలు నినాదాలు చేశారు. ఏ దేశానికైన యువతే శక్తి వంతమైనదని, సమాజం, మరియు దేశం అభివృద్ధిలో యువత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తహసీల్దార్ అన్నారు. విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాలు వినియోగించటం అంత్యంత ప్రమాదకరమని, అలాంటి చెడు అలవాట్లను మానుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అందువలన మనందరం కలిసి మన రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చటానికి దృఢమైన నిర్ణయం తీసుకుందామని, నాదేశాన్ని మాదవ ద్రవ్య దేశంగా మర్చటానికి నా శక్తిమేర కృషిచేస్తానని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో డిప్యూటి ఎంపీడీవో జె. అనందరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరంగి అప్పన్న, రెవెన్యూ, వెలుగు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన విద్యార్థులు



**ఆమదాలవలస, జూన్ 26, మేజర్‌న్యూస్:** ఆమదాల వలస పట్టణం ఐజే నాయుడు కాలనీకి చెందిన ఆరో తరగతి విద్యార్థిని కాయల కేతన ఈనెల 5వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విద్యార్థిని వైద్య సేవలు పొందేందుకు తండ్రి ద్విచక్ర వాహనంపై రాజాం వెళ్లే క్రమములో గుత్తావిల్లి సమీపంలో ట్రాక్టర్ ఢీకొని కేతన అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో తండ్రి కాళిదాసు తీవ్ర గాయాలతో ఆసుపత్రులో వైద్యం పొందుతున్నారు. తోటి విద్యార్థులు మానవతా దృక్పథంతో చందా రూపంలో రూపములో 53 వేల రూపాయలు సేకరించి, మృతి చెందిన విద్యార్థిని కేతన తల్లి రాజేశ్వరికి పాఠశాల వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. తోటి విద్యార్థిని కుటుంబానికి సహాయం చేయాలని చిన్నారులు ఉదార స్వభావాన్ని పట్టణ వాసులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు, డైరెక్టర్ ఎస్. సునీత, హెచ్ఎం కె. వెంకటేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## బడి బయట ఉన్న పిల్లలు పాఠశాలలో ఉండాలి



**చీపురుపల్లి జూన్ 26 మేజర్ న్యూస్:** బడి బయట ఉన్న బడిఈడు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో ఉండాలని జిల్లా సర్వశిక్షా అభియాన్ బృందం సభ్యులు స్పష్టం చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలలో భాగంగా డ్రాప్ అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించుటకు సర్వశిక్ష అభియాన్ జిల్లా బృందం గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలలోని ల్యాబ్ లను, మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. అదే విధంగా ఆరు, ఏడు తరగతుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం అధికారులు ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ జగన్మోహన్‌రావు, డైట్ లెక్చరర్ పి సత్య రావు, ఏ సి ఎం ఓ కే రామారావులు ఉన్నారు. బృందంతో ప్రయత్నించిన మండల విద్యాశాఖ అధికారి ఎం బూసి నాయుడు, పాఠశాల హెచ్ఎం యు ఉమామహేశ్వరి, సి ఆర్ ఎం టి ఎస్ కే రామకృష్ణ, ఎన్నిసి అధికారి మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎన్ పార్వతీశం, ఎం కృష్ణారావు పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా దన్నాన



**చీపురుపల్లి జూన్ 26 మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా చీపురుపల్లి కి చెందిన దన్నాన జనార్ధన్ కు అవకాశం దక్కింది. ఆ పార్టీ అధిష్ఠానం ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన దన్నాన జనార్ధన్ మర్యాదపూర్వకంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. పార్టీకి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాల్లో తన వంతు కృషి జరుపుతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జనార్ధన్ నియామకం పట్ల స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

## మెంటాడలో మాదకద్రవ్యాలు నియంత్రణపై ర్యాలీ




**మెంటాడ జూన్ 26 మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మెంటాడ మండలం ఆంధ్ర పోలీస్ స్టేషన్ పరిధిలో గల మెంటాడ గ్రామంలో గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి హై స్కూల్ వరకు భారీ ర్యాలీ ని సబ్ ఇన్స్పెక్టర్ సీతారాం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు యువత, రెవిన్యూ సంబంధిత అధికారులు , స్థానిక నాయకులు మరియు అంగన్వాడి సిబ్బంది మహిళా పోలీసులతో పాటు మెంటాడ గ్రామ ప్రజలు పాల్గొని అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీలో డ్రగ్స్ కి వ్యతిరేకంగా నినాదాలు చేసారు .గ్రామస్తులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ ఎస్సై సీతారాం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఎస్సై సీతారాం మరియు వారి సిబ్బంది, తహసిల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో భానుమూర్తి రెవెన్యూ సిబ్బంది ఉపాధ్యాయులు తో పాటు భారీగా యువత విద్యార్థులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**చీపురుపల్లి జూన్ 26 మేజర్ న్యూస్ :** పాడి రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు అన్నారు. పట్టణ పరిధిలోని ఆకులపేట గ్రామంలో గురువారం నిర్వహించిన శిబిరంలో ఆయన పాల్గొని 300 గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నుండి మండలంలో పశువైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 26 నుండి జూలై 10 వరకు గ్రామాల వారీగా శిబిరాలు నిర్వహించి గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామాల వారీగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, గద్దె అనురాగ్, అంబల్ల చిన్న, స్థానిక ప్రాంతీయ పశువైద్యశాల ఏడి డాక్టర్ సిహెచ్ సుబ్రమణ్యం, ఏ హెచ్ ఏ అనిల్, పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వరల్డ్ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించిన పోలీసులు



**లక్కవరపుకోట, జూన్ 26: మేజర్ న్యూస్:** వరల్డ్ యాంటీ డ్రగ్స్ డే సందర్భముగా రూరల్ సి ఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో గురువారం ఎల్ కోట పోలీస్ స్టేషన్ నుంచి శ్రావణి ఫంక్షన్ హాల్ వరకు బారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ మాధక ద్రవ్యా లకు బానిసలు కావద్దన్ని వీటికి అలవాటు పడితే ఆరోగ్యం క్షీణించి జీవితం నాశనం అవుతుంది అన్నారు గంజాయి ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవానకు పాల్పడితే కేసులు నమోదు అయ్యి జైలు జీవితం అనుభవించాలి అని యువత ఇటువంటి అక్రమ రవానాలకు ఆశాంగిక కార్యక్రమాల జోలికి పోయి జీవితం నాశనం చేసుకువద్దని హితవు పలికారు మాదక ద్రవ్యాలు లేని దేశం గా మార్చేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. డిప్యూటీ తహసీల్దార్ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగాలి



**నరసన్నపేట, జూన్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని దేశవానిపేట మోడల్ ప్రైమరీ పాఠశాలను గురువారం తనిఖీ నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలని ఆయన సూచించారు. మెరుగైన విద్యా బోధన అందించేందుకు, ఉపాధ్యాయులు నిరంతరము కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యాబోధన అందుతుందనే భావనను విద్యార్థుల తల్లిదండ్రులకు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని ఎంఈఓ సూచించారు. అనంతరము విద్యార్థితో ముచ్చటిస్తూ ఉపాధ్యాయుల బోధించిన అంశాలను అవగతం చేసుకుంటూ క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరుకావాలని ఎంఈఓ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసి నియోజకవర్గ సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి జూన్ 26: మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ శ్రీ బి.ఆర్.అంబేద్కర్ ని గురువారం కలెక్టర్ కార్యాలయంలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన), బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే శ్రీ తెంటు లక్ష్ము నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా గొర్లె సీతారాంపురం రోడ్డు మరియు జ్యూట్ మిల్లు – పాతబొబ్బిలి రోడ్ల అత్యవసర మరమ్మత్తులకు మంజూరు చేసిన 10 లక్షల రూపాయలు నిధులను విడుదల చేయాలని, అలాగే మరొక 5 లక్షలు అదనంగా మంజూరు చేయాలని కోరారు. బుడా పరిధిలో బొబ్బిలి పట్టణం అభివృద్ధికి సహకరించాలని గౌరవ బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు కోరారు. పారాది గ్రామంలో బీసీ హాస్టల్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.అలాగే సంబంధిత అధికారులను పిలిచి ఎమ్మెల్యే బేబినాయన ప్రతిపాదించిన అంశాలను తక్షణమే పరిశీలించాలని ఆదేశించారు.

## విస్తృత ఈ కామర్స్ సేవల కోసం ఫ్లిప్‌కార్ట్ నూతన విధానాలకు ప్రణాళిక

**విశాఖపట్నం, జూన్ 26: మేజర్ న్యూస్:** భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ విక్రేతలు మరియు కస్టమర్‌ల కోసం వృద్ధి ఆధారిత వేదికను పెంపొందించడం కొనసాగిస్తోందని ఫ్లిప్‌కార్ట్ మార్కెట్ ప్లేస్ విభాగ సీనియర్ డైరెక్టర్ కపిల్ తీరాని తెలిపారు. నూతన విధానాలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ సౌకర్యవంతమైన రీతిలో ఆన్‌బోర్డింగ్ మద్దతు, మెరుగైన ఉత్పత్తి ఆవిష్కరణ , సరళీకృత ధరల ప్రక్రియల నుండి, ఈ కార్యక్రమాలు ఆన్‌లైన్ వ్యాపారాన్ని మరింత అనుకూలమైన , పారదర్శక మరియు బహుమతిగా చేయడానికి రూపొందించబడ్డాయన్నారు. ముఖ్యంగా మొదటిసారి విక్రేతలకు న్యూ సెల్లర్ సక్సెస్ ప్రోగ్రామ్ ప్రారంభ విక్రేత విజయాన్ని నిర్ధారించడానికి సరళీకృత సాధనాలను అందిస్తుందన్నారు. ఇ కామర్స్‌కు అవకాశాలను విస్తరించడానికి భారతదేశవ్యాప్తంగా విక్రేతలకు మరింత సమానమైన వృద్ధిని అందించాలనే ఫ్లిప్‌కార్ట్ లక్ష్యం బలోపేతం చేస్తుందని చెప్పారు. ప్రతి సంవత్సరం కొత్త విక్రేతల విజయం పెరుగుతుండటం, భారతదేశం అంతటా వ్యాపారాలు మరియు కస్టమర్ల కోసం ఈ ప్రయత్నాల ప్రభావాన్ని ఇది మరింతగా ప్రతిబింబిస్తుందన్నారు. జనవరి 2025 నుండి, మొదటిసారిగా విక్రేతలుగా మారిన అమ్మకందారులకు ఉచిత ఆన్‌బోర్డింగ్ మద్దతును ఫ్లిప్‌కార్ట్ అందిస్తోందని, వారు కార్యకలాపాలను ప్రారంభించిన మొదటి 60 రోజుల్లో ప్లాట్‌ఫామ్ యొక్క పర్యావరణ వ్యవస్థ ద్వారా వారికి మార్గనిర్దేశం చేస్తోందన్నారు. మొదటిసారి వ్యవస్థాపకుల కోసం రూపొందించబడిన ఈ కార్యక్రమం లిస్టింగ్ మరియు కేటలాగింగ్ నుండి ఆర్డర్ ఫుల్ ఫిల్మెంట్ వరకు ఆన్‌బోర్డింగ్‌ను సులభతరం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఫ్లిప్‌కార్ట్‌లో ఆన్‌బోర్డింగ్ చేసిన మొదటి 60 రోజుల్లోనే వ్యాపార విజయాన్ని సాధించే కొత్త విక్రేతల సంఖ్యలో 2.3 రెట్లు పెరుగుదలకు దారితీసిందని, ఈ మార్పులు భారతదేశం అంతటా, ముఖ్యంగా టైర్ 2 మరియు టైర్ 3 నగరాల నుండి విక్రేతలకు ప్రారంభ ఊపును పెంచుతున్నాయని అన్నారు.

## రహదారికి అడ్డంగా కూలిన భారీ వృక్షం

### వృక్షాన్ని తొలగించి రాకపోకలను పునరుద్ధరించిన అధికారులు



**చింతపల్లి, జూన్ 26, మేజర్‌న్యూస్:** చింతపల్లి - నర్సీపట్నం ప్రధాన రహదారి లోని రాజుపాకలు - దిగువ పాకలు గ్రామాల మధ్య భారీ వృక్షం గురువారం నేల కూలిం ది. దీంతో ఆ మార్గంలో రాక పోకలకు కాస్త అంతరాయం ఏర్పడింది. అధికారులు సత్వర చర్యలు తీసుకోవడం లో భాగంగా వృక్షాన్ని తొల గించడంతో వాహనాల రాకపోకలు యాదావిధిగా కొనసాగాయి. గురువారం జరిగిన ఈ సంఘటన వివరా లు ఇలా ఉన్నాయి. గత రెండు రోజులుగా చింతపల్లి ఏజెన్సీ లో నైరుతి ఋతుపవనాల ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తుండ డంతో మట్టి కోతకు గురై వృక్షా లు కూలుతున్న పరిస్థితి నెల కొంది. ఇందులో భాగంగా దిగువ పాకలు - రాజుపాకలు గ్రామాల మధ్య గురువారం భారీ వృక్షం ప్రధాన రహదారికి అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.. ఈ సంఘటన పై స్పందించిన అధికారులు సత్వర చర్యలు తీసుకోవడం తో రహదారికి అడ్డంగా కూలిన వృక్షాన్ని గ్రామస్తుల సహాయం తో తొలగింపు చర్యలు చేపట్టా రు. దీంతో చింతపల్లి - నర్సీప ట్నం ప్రధాన రహదారి వైపు ప్రయాణించాల్సిన, వాహనా లు రాకపోకలు యధావిధిగా కొనసాగాయి.

## మాదకద్రవ్యాలు వద్దు.. ఆరోగ్యమే ముద్దు..

### మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### చింతపల్లి లో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న స్థానిక

### సి ఐ వినోద్ బాబు, ఎం పి పి అనూష దేవి



**చింతపల్లి, జూన్ 26, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ను మాదకద్రవ్యాలు, గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని స్థానిక సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు, ఎంపీపీ కోరాబు అనూష దేవి లు పిలుపు నిచ్చారు. అంత ర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ను పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించ తలపెట్టిన నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, స్థానిక ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, వైద్యులు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిఐఎం వినోద్ బాబు సూచన లతో ఎస్సై వెంకటేశ్వర రావు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడు తూ మాదక ద్రవ్యాలను అలవాటు చేసుకోవడంతో పాటు అక్రమ రవాణా వంటి కార్య కలాపాలకు యువత దూరంగా ఉండాలన్నారు. సమాజం ఆరోగ్యం ఉండాలం టే మాదకద్రవ్యాలకు సమాజం లో స్థానం ఉండకూడదన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యత గా తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మాదక ద్రవ్యాలు, గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా వీటిని వినియోగిస్తున్నట్టు గమనిస్తే పోలీసుశాఖకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయ న్నారు. ఈ ర్యాలీ లో డ్రగ్స్ వద్దు - ఆరోగ్యమే ముద్దు, విలువైన జీవితాన్ని డ్రగ్స్ కు బలి చేయవద్దు, అంటూ ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థినీ, విద్యార్థులు నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెం డెంట్ ఇందిరా ప్రియాంక, గైనకాలజిస్ట్ డాక్టర్ వాసవి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జే కూర్మారావు, ఎస్సై రాంబా బు, ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ రామలక్ష్మి, సూపర్వైజర్ గౌరీ, కూటమి నాయకులు రీమల ఆనంద్, కిముడు కృష్ణమూర్తి, పీసా కమిటీ మండల అధ్యక్షు డు దూరి రామకృష్ణ, గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహ పాఠశాల ప్రధానోపాధ్యాయు డు రామరాజు పడాల్, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థు లు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాలకు విశేష స్పందన



**అరకులోయ, జూన్ 26, మేజర్‌న్యూస్:** అరకులోయ,పాడేరులలో గురువారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాలకు విశేష స్పందన లభించింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బిఐ) ఆవిర్భవించి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా దృక్పథంతో రక్త సేకరణే లక్ష్యంగా పెట్టుకొని భారతీయ స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు ప్రత్యేకంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ మెగా రక్తదాన శిబిరాలను అరకు లోయలో స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం, పాడేరులో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.విశ్వేశ్వరనాయుడు ప్రారంభించారు.వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, పాత్రికేయులు,గిరిజనులు, వర్తకులు,కళాశాలల విద్యార్థులు ఈ శిబిరాలకు హాజరై రక్తదానం చేసి రికార్డు సృష్టించారు.అరకులోయ శిబిరంలో నుంచి 42 యూనిట్ల రక్తం,పాడేరు శిబిరం నుంచి 34 యూనిట్ల రక్తం సేకరించిన భారతీయ స్టేట్ బ్యాంక్ సిబ్బంది ఆ రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశారు.దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజలందరూ సహకరించి జిల్లాలో రక్తపు నిల్వలను పెంచేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అన్ని దానాలలో రక్తదానం మహాదానమని ఆయన పేర్కొన్నారు. రక్తదాతలకు ఎస్బిఐ ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిపిఎం డాక్టర్ కిరణ్ కుమార్,డి ఐ ఓ డాక్టర్ కమలకుమారి,ఏ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రతాప్, వైద్య అధికారులు రాఘవేంద్ర, రాము,అరకులోయ,పాడేరు భారతీయ స్టేట్ బ్యాంక్ నిర్వాహకులు వంతల.అరుణ్ కుమార్,శ్రీనివాస్,రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు, కార్యదర్శి గౌరీ శంకర్, కోశాధికారి సూర్యారావు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు బొర్రా. నాగరాజు,సంజీవరావు,రవి, సుబ్రహ్మణ్యం,ప్రసాద్ నాయుడు,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర,జెడ్పిటిసి శెట్టి. రోషిణి,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వై. విజయలక్ష్మి,ఎం.అనిత కుమారి,వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు రేగం.చాణిక్య, వర్తక సంఘం ప్రతినిధి బేతా.రాజారావు,జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు, వైసిపి సీనియర్ నాయకుడు కమ్మిడి.అశోక్,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, సీనియర్ పాత్రికేయుడు ప్రణీత్,సంఘం మండలశాఖ అధ్యక్షుడు కిండంగి.రామారావు,ఆదివాసి పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు చట్టు. మోహన్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు రేషన్ సరుకులు పంపిణీ.

### ఇంటి వద్దేసరుకులు అందజేసిన టిడిపి శ్రేణులు, డీలర్



**డుంబ్రిగుడ, జూన్ 26, మేజర్‌న్యూస్:** జిసిసి ద్వారా అందిస్తున్న రేషన్ సరుకులను వృద్ధులకు ఇంటి వద్ద అందించాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో మండలంలోని కొర్ర పంచాయతీ బుడుముల పుట్టు, దొండవలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ కొర్ర పంచాయితీ అధ్యక్షుడు బొంజు బాబు, డిపో డీలర్ ప్రభాకర్, గ్రామంలో వెళ్లి వృద్ధుల ఇంటి వద్దకే రేషన్ సరుకులు వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొంజి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనివిని ఎరగని రీతిలో వృద్ధుల కోసం ఆలోచించిన నిర్ణయం గొప్పదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కమల తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వద్దు చదువే ముద్దు





**డుంబ్రిగుడ, జూన్ 26, మేజర్‌న్యూస్:** మండలంలోని అరకు సంత బయలు జైపూర్ జంక్షన్ సమీపాన ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు గంజాయి వల్ల కలిగే అనర్ధాలపై గురువారం అరకు పాడేరు ప్రధాన రహదారిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి వల్ల కలిగే అనర్ధాలపై, పలు నినాదాలతో అవగాహన పరుస్తూ ర్యాలీ చేపట్టారు. గంజాయి వద్దు చదువే ముద్దు అంటూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని పలు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సన్యాసమ్మ, రాము, సంతోష్ కుమారి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి:ఎమ్మెల్యే



(మహిళా సర్పంచులతో ఎమ్మెల్యే)

**అరకులోయ, జూన్ 26, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం అన్నారు.మహిళా సాధికారతతో స్వపరిపాలన సాధ్యం అనే అంశంపై గిరిజన మహిళ సర్పంచులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఏపీ ప్రభుత్వ పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ పూర్వపు సమావేశ మందిరంలో మూడు మండలాలకు చెందిన మహిళా సర్పంచులకు మూడు రోజులపాటు శిక్షణ ఇస్తున్నారు.ఈ శిక్షణా తరగతులను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించి మహిళా సర్పంచులను ఉద్దేశించి మాట్లాడారు. పురుషుల కన్నా స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలలో ప్రథమ పౌరుడుగా పిలువబడే సర్పంచులు కీలకపాత్ర పోషించి గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. వరుసగా మూడు రోజులపాటు ఇక్కడ నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులను గిరిజన మహిళా సర్పంచులు సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం కోరారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి శెట్టి.రోషిణి, స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు, ఈవోపీఆర్డి సత్యనారాయణ, మాస్టర్ ట్రైనర్స్,అరకులోయ, అనంతగిరి,డుంబ్రిగుడ మండలాల గిరిజన మహిళ సర్పంచులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితి అనేది కాంగ్రెస్ అధికార దాహంతో అన్యాయం చేసిన యుగం: అమిత్ షా




విశాఖపట్నం, జూన్ 25, 1975, భారతదేశ రాజ్యాంగ చరిత్రలో ఒక తేదీ మాత్రమే కాదు, అధికార దాహంలో ప్రజాస్వామ్యం యొక్క ఆత్మ నలిగిపోయిన చీకటి రోజు. ఇది కేవలం 'అత్యవసర పరిస్థితి' కాదని, అధికార దాహంతో ఉన్న కాంగ్రెస్ తన సింహాసనాన్ని కాపాడుకోవడానికి చేసిన చివరి, తీరని ప్రయత్నం అని, జాతీయ భద్రత అనే తప్పుడు సాకుతో దేశంపై బలవంతంగా రుద్దబడిన అన్యాయ కాలం అని కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి మరియు సీనియర్ బిజెపి నాయకుడు అమిత్ షా నిస్సందేహంగా స్పష్టం చేశారు. ఈ చీకటి అధ్యాయం భావ ప్రకటనా స్వేచ్ఛను గొంతు నొక్కడమే కాదుబీ అది న్యాయవ్యవస్థను చెవిటివాడిని చేసి, పత్రికలను మసకబారింది. 21 నెలల పాటు, ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక నిశ్శబ్దం మొత్తం దేశంపై వ్యాపించి, భారత పౌరులను వారి స్వంత భూమిలో ఖైదీలుగా మార్చింది. భారత ప్రభుత్వం ఈ రోజును 'సంవిధాన్ హత్య దివాస్' (రాజ్యాంగ హత్య దినం)గా పాటించాలని నిర్ణయించుకున్నప్పుడు, అది ప్రజాస్వామ్య విలువల రక్షణలో జాతీయ మేల్కొలుపు. దేశం మొత్తం భయం, అణచివేత గుప్పిట్లో ఉన్నప్పుడు, అత్యవసర పరిస్థితి యొక్క అణచివేత చీకటి మధ్య, నేడు భారత ప్రధానమంత్రి అయిన ఒక యువ ప్రచారక్, భూగర్భంలో నివసిస్తున్నప్పుడు ప్రజాస్వామ్య జ్యోతిని పైకి ఎత్తాడు. మారువేషాల్లో, కొన్నిసార్లు సన్యాసిగా, కొన్నిసార్లు వార్తాపత్రిక విక్రేతగా, అతను ప్రజా మేల్కొలుపు స్ఫూర్తిని రగిలించాడు. నేడు, ఆ నాయకుడే 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసం, ఆకాంక్షలు మరియు ఆశల స్వరూపుడు. ఇది కేవలం చారిత్రక వ్యంగ్యం కాదు - ఇది కవితా న్యాయం. 'నేనే సర్వోన్నతుడిని' అనే మనస్తత్వంతో బాధపడుతున్న యుగం నుండి 'అన్నింటికంటే ఉన్నతమైన దేశం' అనే పిలుపు ప్రజల మనస్సాక్షిగా మారిన కొత్త యుగానికి మార్పు. ప్రధాని మోదీ ప్రజాభిప్రాయాన్ని సూచిస్తే, ఆయన అత్యంత విశ్వసనీయ వ్యూహకర్త, ప్రజాస్వామ్యానికి దృఢమైన రక్షకుడు మరియు ఆధునిక భారతదేశ చాణక్య అమిత్ షా, ప్రజాస్వామ్యాన్ని కేవలం ఒక వ్యవస్థగా కాకుండా, భారతీయ జీవన విధానంలో అంతర్భాగంగా చూసే ఆ స్ఫూర్తికి అప్రమత్తమైన సంరక్షకుడు. 'సంవిధాన్ హత్య దివస్' అనే జాతీయ కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగం కేవలం ప్రసంగం కాదు, అది ప్రజాస్వామ్యానికి పునర్నిర్వచనం. జూన్ 24, 1975 రాత్రి భారత చరిత్రలో అత్యంత చీకటి రాత్రి అని, ఆ రాత్రి ప్రజాస్వామ్యం 21 నెలల పాటు మసకబారిపోయిందని ఆయన దేశానికి గుర్తు చేశారు. వంటగది మంత్రివర్గం ఆదేశం మేరకు, పార్లమెంటు లేదా క్యాబినెట్ ఆమోదం లేకుండా, ఒకే సంతకం రాజ్యాంగాన్ని మసకబారింది. రాజ్యాంగ సభను రూపొందించడానికి 2 సంవత్సరాలు, 11 నెలలు మరియు 18 రోజులు పట్టిన అదే రాజ్యాంగం, ఒక డిక్రీతో కుంటుపడింది. 1.10 లక్షలకు పైగా రాజకీయ మరియు సామాజిక కార్యకర్తలను జైలులో పెట్టారు, 1 కోటి మందికి పైగా పౌరులను బలవంతంగా క్రిమిరహితం చేశారు మరియు 253 మంది జర్నలిస్టులను అరెస్టు చేశారు. సెన్సార్‌షిప్ పత్రికలను ఎంతగా దెబ్బతీసిందంటే, వార్తాపత్రికల సంపాదకీయ పేజీలు ఖాళీగా ముద్రించడం ప్రారంభమైంది. సంబంధిత ప్రశ్న ఏమిటంటే, దేశం నిజంగా ప్రమాదంలో ఉందా? లేదా సింహాసనం జారిపోతుందా? నేడు, చరిత్రే దీనికి సమాధానం ఇస్తుంది. ఈ సంక్షోభం ఎప్పుడూ దేశం గురించి కాదు, ఇది ఒక కుటుంబ శక్తి మనుగడ గురించి. కొన్ని పార్టీలు ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షించడం గురించి పదే పదే మాట్లాడుతుండగా, 1975లో దానిని హత్య చేసిన చేతులు ఒకటేనని గుర్తుంచుకోవాలి. పార్లమెంట్, న్యాయవ్యవస్థ, పత్రికలు అన్నీ లొంగదీసుకోవడానికి ప్రయత్నించబడ్డాయి. ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని సమర్థిస్తున్న పార్టీలు అప్పట్లో పాలనతో నిలబడి దాని నుండి ప్రయోజనం పొందాయి. కాంగ్రెస్ రాజకీయ క్షీణత ఆ యుగంలో ప్రారంభమైందనేది కూడా చారిత్రక సత్యం, ఈ క్షీణత ఇప్పుడు దానిని అసంబద్ధత అంచుకు తీసుకువచ్చింది. అత్యవసర పరిస్థితి కేవలం చరిత్ర పుస్తకాలలో ఒక అధ్యాయం కాదు, ప్రజాస్వామ్యానికి ఎల్లప్పుడూ అప్రమత్తమైన సంరక్షకులు అవసరమని ఇది ఒక హెచ్చరిక. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో, భారతదేశం 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందాలని ప్రతిజ్ఞ చేసింది. గతంలో జరిగిన తప్పులను మనం గుర్తుంచుకోవడమే కాకుండా వాటి నుండి నేర్చుకున్నప్పుడే ఆ ప్రతిజ్ఞ నెరవేరుతుంది. నేడు, భారతదేశం 'నేను' కాదు, 'మనం' అనే స్ఫూర్తితో నాయకత్వం వహించే యుగంలోకి అడుగుపెట్టింది. మరియు ఈ పరివర్తన కేవలం రాజకీయం కాదు, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని సాంస్కృతిక మరియు జాతీయ స్పృహ యొక్క పునరుజ్జీవనం.

## ఫోన్ పే, హెచ్ డి ఎఫ్ సి భాగస్వామ్యంతో సరికొత్త క్రెడిట్ కార్డ్

**విశాఖపట్నం, జూన్ 26: మేజర్‌న్యూస్:** ఫోన్‌పే, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్ సంయుక్తంగా ఈరోజు 'ఫోన్‌పే హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్'ను ఆవిష్కరించాయని ప్రకటించాయి, ఈ సరికొత్త మైలురాయితో ఫోన్‌పే కో-బ్రాండెడ్ కార్డ్ విభాగంలోకి అడుగుపెట్టింది. హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ భాగస్వామ్యంతో తీసుకొచ్చిన ఈ కొత్త రకం కో బ్రాండెడ్ రూపే క్రెడిట్ కార్డ్‌లను భారతీయ యూజర్ల ఆర్థిక అవసరాలను తీర్చే విధంగా రూపొందించారు, ముఖ్యంగా ఫోన్‌పే ప్లాట్‌ఫామ్‌లో యూ పీ ఐ పేమెంట్లు చేసే యూజర్లకు ప్రయోజనాలు అందించేలా తీర్చిదిద్దారు. హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ఫోన్‌పే మధ్య కుదిరిన ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం వల్ల, ఆయా సంస్థల బ్యాంకింగ్, ఫిన్‌టెక్ సామర్థ్యాలను ఉపయోగించి, క్రెడిట్ కార్డ్‌లను అందుబాటులోకి తీసుకురావడానికి, అలానే వాటిని యూజర్ ఫ్రెండ్లీగా మార్చడానికి వీలవుతుంది. 'అల్టిమో', 'యునో' వేరియంట్లలో వచ్చిన ఈ కార్డ్‌లు రీఛార్జ్, బిల్లు పేమెంట్లు, ప్రయాణం, ఆన్‌లైన్ షాపింగ్, కిరాణా సామగ్రి, క్యాబ్‌లు వంటి ప్రముఖ కేటగిరీల్లో చేసే పేమెంట్లపై రివార్డ్‌లను అందిస్తాయి. అంతేగాక, ఈ కార్డ్‌లను యూ పీ ఐ కి సజావుగా అనుసంధానించవచ్చు. దీంతో యూజర్లు తమ రోజువారీ ఖర్చులకు క్రెడిట్ కార్డ్‌తో పేమెంట్లు చేయవచ్చు, అలానే యూ పీ ఐ లను ఎనేబుల్ చేసిన విశాలమైన మర్చంట్ నెట్‌వర్క్‌లో ఈ క్రెడిట్ కార్డ్‌లతో పేమెంట్లు చేస్తూ, వాటిపై వచ్చే రివార్డులను ఆస్వాదించవచ్చు అని ఫోన్‌పేలో కన్స్యూమర్ పేమెంట్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సోనికా చంద్ర తెలిపారు.

## జీ తెలుగు అందిస్తున్న సూపర్ హిట్ సినిమా 'తండేల్'

### ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు!




**విశాఖపట్నం, జూన్ 26: మేజర్‌న్యూస్:** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్లో ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీ 'తండేల్' ని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చక్కని ప్రేమకథ 'తండేల్' ఈ ఆదివారం (జూన్ 29) సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో మాత్రమే! చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన 'తండేల్' సినిమా ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్పై రూపొందింది. ఈ సినిమా 2018లో శ్రీకాకుళం చేపల వేటగాళ్ల జీవితాల్లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. మనసుని హత్తుకునే ప్రేమకథతోపాటు యాక్షన్, దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా కథ రాజు (నాగ చైతన్య) అనే చేపల వేటగాడు, అతని బాల్య స్నేహితురాలు సత్య (సాయి పల్లవి) జీవితాలతో ముడిపడి ఉంటుంది. ఒక భయంకర తుఫాను కారణంగా రాజు వెళ్లిన బోటు విదేశీ జలాల్లోకి చేరడంతో అతను పాకిస్థాన్ అధికారుల చేతిలో బందీ అవుతాడు. పాకిస్థాన్ నుంచి రాజు ఎలా తిరిగి వచ్చాడు? రాజుని విడిపించడానికి సత్య ఏం చేసింది? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే 'తండేల్' సినిమా చూడాల్సిందే! ఈ సినిమాలో నాగ చైతన్య తన కెరీర్‌లోనే అత్యుత్తమ నటనను ప్రదర్శించగా, సాయి పల్లవి నటన ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ప్రధానపాత్రల్లో నటించగా, పృథ్వీరాజ్, కల్పలత, కరుణాకరన్ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ ఆదివారం ప్రసారమయ్యే 'తండేల్' సినిమాని కుటుంబసమేతంగా మీ జీ తెలుగు వేదికగా తప్పకుండా చూడండి! అంతేకాదు, జీ తెలుగు తన ప్రేక్షకులకు అదిరిపోయే బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పిస్తోంది. తండేల్ మూవీ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సందర్భంగా రేడియో సిటీతో కలిసి 'జీ తెలుగు-రేడియో సిటీ తండేల్ కాంటెస్ట్'ని రన్ చేయబోతోంది. శ్రోతలు ఈ కాంటెస్టో పాల్గొనాలంటే సాయంత్రం జూన్ 24 నుండి 28 వరకు సాయంత్రం 7 నుంచి 8 గంటల సమయంలో రేడియో సిటీలో తండేల్ సినిమా గురించి ఆర్జే అడిగే ప్రశ్నలకు 9586060601 వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపించాలి. ఈ కాంటెస్టో గెలుపొందిన విజేతలను జూన్ 29న సాయంత్రం 6 గంటల నుంచి తండేల్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ పోటీలో పాల్గొనండి, అదిరిపోయే బహుమతులు గెలుచుకోండి!

## డ్రగ్ అబ్యూజ్ పైన అవగాహనా కార్యక్రమం




**భీమునిపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలలో ఇంటర్నేషనల్ డే ఎగైనెస్ట్ డ్రగ్ అబ్యూజ్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ మీద అవేర్నెస్ ప్రోగ్రాం ఆన్ మిషన్ డ్రగ్ ఫ్రీ క్యాంపస్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఎంబిబిఎస్ ఫిజీషియన్ అండ్ కార్డియాలజిస్ట్, రెడ్ క్రాస్ సొసైటీ మరియు భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ దుర్గాప్రసాద్ విచ్చేసి ఈ ఆంటీ డ్రగ్ మీద విద్యార్థులకు అవగాహన కలుగజేయడానికి, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు వినియోగం వల్ల కలిగే విధ్వంసకర ప్రభావాల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో గురువారం మాదకద్రవ్యాలు వినియోగానికి వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకోవడానికి మేము సమావేశమయ్యాము. మాదకద్రవ్యాలు మానేయడం వల్ల సమాజములో ఎంతో మంది ప్రాణాలను కాపాడుకోవచ్చు. మన యువత భవిష్యత్తును మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు నుండి కాపాడేందుకు విద్యార్థులకు అవగాహన కలుగజేశారు. ఈ కార్యక్రమం అవంతి ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ, ఎన్ ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్, గొండు చిన్నయ్య, కనకమహాలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## దివిస్ ఉద్యోగిని రామతులసి మిస్సింగ్



**భీమునిపట్నం, జూన్ 26, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా, భీమునిపట్నం మండలం, సంగివలసలో నివసించే కరుతూరి రామతులసి (37) అనుమానాస్పద పరిస్థితుల్లో మిస్సింగ్ కావడం చుట్టుపక్కల తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఆమె భర్త కరుతూరి సురేష్ కుమార్, ప్రస్తుతం దివిస్ కంపెనీలో జూనియర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రామతులసి అదే కంపెనీలో సీనియర్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు కె. శరత్ (17) కె.సూర్యాచారన్ (13) ఉన్నారు.

తేదీ 26-06-2025 తెల్లవారుజామున 3:10 గంటల సమయంలో సురేష్ మెలుకువ వచ్చి చూసినప్పుడు రామతులసి ఇంట్లో లేకపోవడం గమనించారు. చుట్టుపక్కల వెతికినా ఆమె ఆచూకీ కనిపించకపోవడంతో ఆందోళన చెందారు. ఆ తర్వాత మొబైల్ స్విచ్ ఆన్ చేయగా, "నేను ఇంటి నుంచి బయటకు వెళ్తున్నాను. నన్ను వెతకవద్దు. కొన్ని సమస్యల వల్ల వెళు న్నాను" అనే సందేశం కనిపించింది.

దీంతో తక్షణమే భీమిలి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సురేష్ కుమార్ ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ బాధ్యతను ఎస్ఐ ఎన్. శ్రీనివాసరావుకి అప్పగించారు.